26-2Pg1exHMNWJQE 1 GNT_26-2Pg1exHMNWJQE.qxd 26/Feb/26 12:17 AM Page 1


సాహితీ
గత వారంలో ముఖ్య ఘట్టాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-2-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 26 పేజీలు: 12 వెల: 6.50


శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

25 మంది డిఎస్పీలను వెనక్కి రప్పించిన రాష్ట్ర ప్రభుత్వం

2లో



బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కరచాలనం చేస్తున్న ప్రధాని మోడీ, నెతన్యాహు

## ఉగ్రవాదంపై పోరులో

# ఇజ్రాయెల్‌కు బాసట

### హమాస్ దాడి అత్యంత హేయం

ముంబయి దాడులు కూడా అటువంటివే

ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోడీ

గాజా శాంతి చర్చలకు మద్దతు- మోడీ గొప్ప స్నేహితుడు: నెతన్యాహు

**జెరూసలెం, ఫిబ్రవరి 25:** ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రెండేళ్లక్రితం జరిగిన హమాస్‌దాడి అత్యంత అమానవీయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో కీలకప్రసంగం చేసిన మోడీ ఇజ్రాయెల్, భారత్‌లమధ్య ప్రాచీనకాలం నాటి సంబంధాలు పెనవేసుకుని ఉన్నాయని అన్నారు. హమాస్‌దాడిలో ప్రాణాలు పోయిన పౌరులందరికీ భారత్ తరపున ప్రగాఢ సంతాపసానుభూతి తెలియజేసేందుకు మాటలు చాలవని ఇలాంటి అమా నవీయమైన ఉగ్రదాడి అక్టోబరులో జరిగిందని, మీ బాధలు మాకు తెలుసునని,ఆ >>2

# 'వెలుగొండ'తో సాగుకు జిలుగు

పెద్దదోర్నాల వద్ద ఫీడర్ కెనాల్ ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు

లక్షలాది ఎకరాలకు సాగునీరు లక్ష్యం

రూ.456 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం

రైతుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్న సిఎం



బుధవారం వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేర్కొన్నారు. పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. శంకుస్థాపన కార్యక్రమంలో రైతులతో ముఖ్యమంత్రి ఇంట్రాక్షన్ అయ్యారు. అధికారులు సైతం వెలుగొండ ప్రాజెక్టు పట్ల శ్రద్ధ వహించి పనులు చేస్తున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పలు పర్యాయాలు వెలిగొండ ప్రాజెక్టు సందర్శించి అధికారులను, కాంట్రాక్టు సంస్థలను అప్రమత్తం చేశారు. వెలుగొండ పనులుకూడా వేగవంతంగా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ పి. రాజబాబు వెలుగొండప్రాజెక్టు పురోగతిని ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు.

**ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన అధికారులు, ప్రజా ప్రతినిధులు:** వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ ఎస్.హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ దంపతులు తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెలికాప్టర్లో 1.32గంటలకు ఫీడర్ కెనాల్ వద్దకు చేరు కోగానే రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, >>2



బుధవారం మార్కాపురంలో బహిరంగసభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

# రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తే తాట తీస్తా

సూపర్ సిక్స్ సూపర్ హిట్: సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాను. ఈ ఏడాది జూలైలోనే వెలిగొండ జలాలతో పశ్చిమ ప్రాంత ప్రజల జాతకాలు మారుస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలో బుధవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. పశ్చిమ ప్రాంత కరువు కాటకాలను సమూలంగా పారద్రోలాలని సంకల్పంతో 1996 మార్చి 5వ తేదీన వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేయడం ద్వారానే తమ ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తి పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా వ్యవస్థలన్నీ నాశనమైపోయాయన్నారు. ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి పూర్తి కాని ప్రాజెక్టును జాతికి అంకితం చేసి పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టును జూలైలోపు పూర్తి చేసి కృష్ణజలాలతో పశ్చిమ ప్రాంత ప్రజల జాతకాలు మారుస్తామన్నారు. పెండింగ్ పనులకు, నిర్వాసితుల కాలనీ నిర్మాణానికి మరో రెండువేల కోట్ల రూపాయలు అవసరమన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రాజెక్టు కుశంకుస్థాపన చేసిన తానే పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తానన్నారు. మార్కాపురం జిల్లాలో జల జీవన మిషన్ ద్వారా రూ.1300 కోట్ల ఖర్చు పెట్టి నల్లమల సాగర్ ద్వారాఇంటింటికి తాగునీరు అందించే >>2

## పోక్సో కేసు: నిందితునికి

# నాలుగేళ్ల జైలు

**శింగనమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అనంతపురంజిల్లా శింగనమల మండలం చిన్న మట్ల గొంది గ్రామానికి చెందిన ముత్యాల సంపత్ (29) ఓ మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం 4 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.4,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. అదేవిధంగా బాధితురాలికి రూ.50,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**కేసు వివరాలు :** 2020 జూన్ 01 తేదీ ఉదయం సుమారు 8గంటల సమయంలో ముత్యాల సంపత్ అనే యువకుడు ఓ 15 సంవత్సరాల మైనర్ బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా నీళ్ల అడగడం పేరుతో ఇంట్లోకి ప్రవేశించాడు. బాలిక నీళ్ల తీసుకురావడానికి లోపలికి వెళ్లిన సమయంలో నిందితుడు తలుపులు మూసి, గడియ పెట్టి ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక అరవడానికి ప్రయత్నించగా, నోరు మూసి చంపుతానని బెదిరించాడు.అనంతరం బాలిక అతని నుండి తప్పించుకుని బయటకు వచ్చి జరిగిన విషయాన్ని తన పిన్నమ్మకు తెలిపింది. వారి తల్లి దండ్రులు కూలి పనుల నుండి ఇంటికి చేరుకున్న తర్వాత అదే రోజు శింగనమల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. >>2

## లండన్‌లో పెద్దాపురం

# విద్యార్థి మృతి



బిల్డింగ్‌లో చెలరేగిన మంటల్లో చిక్కుకొన్న యువకుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ఎంబీఏ విద్యాభ్యాసం చేసేందుకు లండన్ కి వెళ్ళిన ఆంధ్ర విద్యార్థి మంటల్లో చిక్కుకొని మృతి చెందిన విషాదసంఘటన బుధవారం చోటు చేసుకుంది. పెద్దాపురం కొండయ్య పేటకు చెందిన ఎంబీఏ చదువుతున్న అభిషేక్ (26) ఆకస్మిక మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మూడు సంవత్సరాల క్రితం ఉన్నత విద్య అభ్యసించేందుకు అభిషేక్ లండన్ వెళ్ళాడు. తాను నివాసం ఉంటున్న బిల్డింగ్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు అలుముకోవడంతో ఆ మంటల్లో చిక్కుకుని మృతి చెందాడు. అతనితోపాటు అదే అపార్ట్‌మెంట్లో నివాసముంటున్న వేరొక యువకుడు మంటల నుంచి ప్రాణాలతో >>2

## గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులను

# 'నాన్ ఫోకల్' పోస్టుల్లోకి మార్పు

ఉత్తర్వులు తక్షణం అమలు చేయాలని హైకోర్టు ఆదేశం

కోర్టుకు హాజరైన సిఎస్ విజయానంద్



**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం హాజరయ్యారు. గ్రూప్ 1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్టులలోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హైకోర్టుకు హాజరయ్యారు. నేడు చీఫ్ సెక్రటరీను కోర్టు ముందు హాజరు కావాలని ధర్మాసనం నిన్న ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయలేదని భావిస్తున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తాము ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టుల గురించి వివరణ కోరుతూ పిటిషన్ ఫైల్ చేశామని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు చెప్పారు. చట్టంలో ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టులు అనే వివరణ లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. డిక్షనరీ నిర్వచనం ప్రకారం చేయాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలు అమలు చేస్తారా? లేదా? చెప్పాలని చీఫ్ సెక్రటరీను హైకోర్టు ప్రశ్నించింది. ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పాలని హైకోర్టు స్పష్టం చేసింది. రీజనబుల్ టైమ్ లో అమలు చేస్తామని సీఎస్ విజయానంద్ సమాధానమిచ్చారు. ప్రభుత్వం 15 రోజులు సమయం అడిగింది. రెండు రోజులు సమయం కూడా ఇవ్వలేమని ధర్మాసనం చెప్పింది. రేపటిలోగా అమలు చేసి కోర్టుకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. రేపటిలోగా అమలు చేస్తే కోర్టుకు రావాల్సిన అవసరం లేదని ధర్మాసనం చెప్పింది. అమలు చేయకపోతే కోర్టుకు రావాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఏపీపీఎస్సీ లో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 27/2018నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు అక్రమాలపై దర్యాప్తునకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ చీఫ్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. మరో సభ్యుడిగా ఎస్పీ కె.చక్రవర్తి నియమితులయ్యారు. దర్యాప్తునకు సంబంధించి సిట్‌కు అన్ని అధికారాలు అప్పగించారు. సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి అధికారం ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం సూచనలు చేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్1జవాబుపత్రాల మూల్యాంకనంలో >>2

## హెరిటేజ్‌కు, విఎస్ఆర్ ఏవియేషన్‌కు

# సంబంధం లేదు



అజిత్ పవార్ ఎక్కిన విమానంతో మాకు సంబంధం ఏముంటుంది?: మంత్రి లోకేష్

**విజయవాడ.ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** హెరిటేజ్‌కు వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎటువంటి సంబంధం లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. బాబాయిని చంపేసి తమ చేతిలో కత్తి పెట్టినట్లే వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలు కూడా అలాంటివేనని అన్నారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో చిట్ చాట్ చేసిన మంత్రి లోకేశ్ వైఎస్సార్సీపీ ఆరోపణలపై మాట్లాడారు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ అని గుర్తుచేశారు. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో వీఎస్ఆర్ ఏవియేషన్, హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద ఫైనాన్స్ తీసుకుందని లోకేశ్ వెల్లడించారు. ఆ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని, అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని, అది యాక్సిడెంట్‌కు గురి అవుతుందని కలగన్నామా అని లోకేశ్ ప్రశ్నించారు. తాము ఏమన్నా జ్యోతిష్యులమా అని నిలదీశారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తాను ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం చెబుతామని లోకేశ్ తేల్చిచెప్పారు. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు తమకు అందిస్తానని మీడియాతో అన్నారు. చిల్లర దొంగలను పట్టుకొని గజ దొంగలను వదిలేస్తున్నారని బొత్సచేసిన వ్యాఖ్యలపై జగన్ గజదొంగ అని బొత్స చెబుతున్నారా >>2

## రాష్ట్రంలో గ్రూప్-1

# అధికారుల బదలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హైకోర్టు ఆదేశాలతో రాష్ట్రంలో 26 మంది గ్రూప్ 1 అధికారులను జీఏడీకి అటాచ్ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెసింది. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 26 మంది అధికారులను జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ)కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామంతో వివిధ జిల్లాల్లో పరిపాలనలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఆదేశాలతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముగ్గురు ఆర్డీవోలు బదిలీ అయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు హెడ్ క్వార్టర్స్ కు బదిలీపై వెళ్లానున్నారు. >>2

## పిఎసిఎస్ ఉద్యోగుల

# జీతాలు 20%పెంపు

**విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులకు 20% మేర జీతాల పెంపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రాట్యుటీ రూ.2లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచనుంది. ప్రతి ఉద్యోగికి రూ.5 లక్షల కవరేజీతో కూడిన సమగ్ర గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు పీఏసీఎస్ సంఘాల నేతలు ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో పీఏసీఎస్ సంఘాల నేతలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయశాఖ ఎక్స్ అఫీషియా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఆర్‌సీఎస్ అహ్మద్‌బాబు, >>2

## రూ.504 కోట్ల భారీ పెట్టుబడితో

# ఆధునిక గోడౌన్ల నిర్మాణం

గ్రామీణ వ్యవసాయానికి నూతన శకం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.504 కోట్ల భారీ పెట్టుబడితో ఆధునిక గోడౌన్లు నిర్మిస్తున్నట్లు అసెంబ్లీలో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఎఐఎఫ్) కింద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్)ను బహుళార్థ సాధక సౌకర్య కేంద్రాలు (ఎంపిఎఫ్సీ) లుగా అభివృద్ధి చేసే కార్యక్రమంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమగ్రంగా సమాధానం ఇచ్చారు. జూన్ 2020లో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, రైతు భరోసా కేంద్రం (ఆర్‌ఎస్కే) స్థాయిలో నిల్వ. ఆరబెట్టే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. విశాఖపట్నం జిల్లా మినహా రాష్ట్రవ్యాప్తంగా గోడౌన్లు, డ్రైయింగ్ యార్డుల నిర్మాణం జరుగుతోందని, మొత్తం రూ.504.42 కోట్ల వ్యయంతో ఈ పథకం అమలవుతోందని పేర్కొన్నారు. నాబార్డ్ ద్వారా రీఫైనాన్స్ సదుపాయం కల్పించబడుతుందని, పిఎసిఎస్ లకు 4 శాతం వడ్డీపై 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని, 90 శాతం రుణం. 10 శాతం మార్జిన్ మనీ విధానంలో ప్రాజెక్టులు అమలవుతున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్జిన్ మనీ కింద రూ.50.4 కోట్లు మంజూరు చేసి అందులో రూ.20 కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని, 33 సంవత్సరాల పాటు ఏడాదికి రూ.1 నామమాత్రపు అద్దెకు ప్రభుత్వ భూమి లీజుకు ఇస్తున్నట్లు, రిజిస్ట్రేషన్ ఫీజు మరియు స్టాంపు డ్యూటీ మినహాయింపు కల్పించినట్లు చెప్పారు. ఈపథకం కింద రుణాలకు ప్రభుత్వ హామీ ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 1005 ఎంపిఎఫ్సీ గోడౌన్ల పనులు ప్రారంభమై, 717 గోడౌన్లు ,అనుబంధ డ్రైయింగ్ యార్డులు పూర్తయ్యాయని, 572 గిడ్డంగుల్లో 1111 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి తేమ మీటర్లు, తూనిక బ్యాలెన్స్‌లు, డెస్క్‌టాప్‌లు సరఫరా చేసినట్లు తెలిపారు. 232 పిఎసిఎస్ లలోని 462 అసేయింగ్ కేంద్రాలకు అవసరమైన ల్యాబ్ పరికరాలు అందించామని చెప్పారు.

26-2Pg2exHNWMJQE 2_26-2Pg2exHNWMJQE.qxd 26/Feb/26 12:20 AM Page 1





బుధవారం వెలుగొండ ప్రాజెక్టు వద్ద రైతులు అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సువరం గండి వీరారెడ్డితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# 'వెలుగొండ'తో సాగుకు జిలుగు

>> కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొం డపాలెం, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిలు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, జల వనరుల శాఖ ఉన్నతాధికారులు తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కల శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అక్కడ నుండి ఫీడర్ కెనాల్‌లోకి నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వెలుగొండ ప్రాజెక్టులో జరుగుతున్న టన్నెల్ పనులు, ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనుల గురించి వివరించారు. ఫీడర్ కెనాల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడుచుకుంటూ కెనాల్ రిటైలింగ్ వాల్ పనులను పరిశీలించారు. రోజుకు ఎంత దూరం కాలువ వాల్ పనులు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనుల నాణ్యత గురించి ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫీడర్ కాలువలో రైతులతో పాటు నడుచుకుంటూ రైతులు అమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(పెద్దోడు), సురవరంగండి వీరారెడ్డిలతో మాట్లాడారు. బొమ్మలాపురం గండిచెరువు కింద 4500 ఎకరాల ఆయకట్టు ఉందని, గతంలో 1500 అడుగులు బోరు వేసిన నీరు ఉండేది కాదని, ఇప్పుడు 150 అడుగులకే నీరు పడుతున్నాయని, మిరప, అరటి, బొప్పాయి పంటలు పండిస్తున్నామని వివరించారు. వెలుగొండ ప్రాజెక్టు నమూనాను పరిశీలించారు. గిద్దలూరు, పోరుమామిళ్లకు వెళ్లే నీటి వివరాలను ఎస్పీ అబుతాలిం ముఖ్యమంత్రికి వివరించారు. కంభం, బేస్తవారిపేట, గిద్దలూరు, కొమరోలు మీదుగా కడప జిల్లాలోకి కృష్ణ జలాలు వెళ్తాయని అధికారులు తెలిపారు. నల్లమలలోని గుండ్ల బ్రహ్మేశ్వరం ప్రాజెక్టు గురించి కూడా సీఎం అధికారులతో చర్చించారు.



వెలుగొండప్రాజెక్టు వద్ద పనులు జరుగుతున్న దృశ్యం

# రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తే తాట తీస్తా

>> బాధ్యత తీసుకుంటామన్నారు. ఫ్లోరైడ్ పీడత ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.మార్కాపురం జిల్లా ఇచ్చాం.వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తాం, మార్కాపురం జిల్లాను.. ఉద్యాన హబ్ గా తీర్చిదిద్ద కామన్నారు మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్య కూడా ఉందనీ. గత పాలకులు వివాదాలతో భూ కబ్జాలకు పాల్పడ్డారని, అటువంటి సంఘటనలో పునరావతం కాకుండా రి సర్వే చేపట్టామన్నారు. రైతుల రికార్డులను తారుమారు చేస్తే సంబంధిత అధికారులను తాటతీస్తామన్నారు. వివాదం లేకుండా ల్యాండ్ రికార్డుల ప్రక్షాళన చేస్తున్నామని ఇప్పుడు సర్వే చేయించి రాజముద్రతో పాస్ పుస్తకాలు రికార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు అత్యంత భద్రంగా తయారు చేస్తున్నామన్నారు సర్వే రాళ్లపై కూడా గత పాలకులు ఫోటోలు వేసుకున్నారు. తప్పుడు రికార్డులు చేస్తే ఎవరిని ఉపేక్షి ంచం రూ.50 కోట్లతో మార్కాపురం జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు ప్రజల జీవన ప్రమాణాలు పెంచటంతో పాటు మెరుగైన పాలన కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు.రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయనీ. యువత మన దగ్గరే ఉద్యోగాలు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం రాష్ట్ర చరిత్ర మార్చాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని, వరద జలాలు సముద్రంలోకి వృధాగా పోకుండా భూగర్భజలాలు పెంచుతున్నానన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాలను సేకరించి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా చర్యలు చర్యలు తీసుకుంటున్నామని,చెత్త నుంచి సంపద సృష్టిస్తూ అన్నీ సద్వినియోగం చేసుకునే పరిస్థితి రావాలన్నారు... 10 లక్షల పేద కుటుంబాలను ఆదుకునేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామికి రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యితో నైవేద్యం పెట్టారు.. కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేసి విక్రయించారు. .. ఏ సంబందం లేని హెరిటేజ్ పై ఇప్పుడు నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, దామచర్ల జనార్దన్ రావు, బి .ఎన్ విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ గూడూరు ఎరీక్షన్ బాబు, పలువురు జిల్లా అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



బుధవారం మార్కాపురంలో జరిగిన బహిరంగసభకు హాజరైన ప్రజానీకం

# 'నాన్ ఫోకల్' పోస్టుల్లోకి మార్పు

>> అక్రమాలపై కొద్దిరోజులు కిందట ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయ స్థానం పేర్కొంది. ఈ దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్‌కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది. **వారిని ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ :** ఎంపికై ఉద్యోగాలుచేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహా రంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్1 జవాబు పత్రాల మూల్యాం కనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది. అయితే గ్రూప్ 1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్టలలోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు హైకోర్టుకు హాజరయ్యారు.

# హెరిటేజ్‌కు, వైఎస్ఆర్ ఏవియేషన్‌కు సంబంధం లేదు

>> అని, జగన్‌ను పట్టుకోమని బొత్స చెబుతున్నారంటూ లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. సిట్ విచారణలో తేలింది అంతా అదే కదా అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. తమ మీద 6కు పైగా ఫైబర్ నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్, లిక్కర్, ఇసుక, అసైన్ మెంట్ భూములపై కేసులు పెట్టారని దుయ్యబట్టారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని, మంత్రులకు అయితే గవర్నర్, ఎమ్మెల్యేలు అయితే స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని లోకేశ్ తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని నిలదీశారు. ఒక్క ఆధారమైన చూపారా వాళ్లు పెట్టినవన్నీ తప్పుడు కేసులని మంత్రి మండిపడ్డారు. ఎమ్మెల్యేలకు ఒక యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు పెడతామని మంత్రి లోకేశ్ చెప్పారు. 2 రోజులు పాటు వారు అంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలన్న లోకేశ్ ఈ ఒరియేంటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చం ద్రబాబు అని తాము అంతా విద్యార్థులమని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేలు,ఎంపీలతో జరిగే మీటింగ్‌లు రాజకీయాలకు అతీతమని తెలిపారు. ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే జరుగుతుందని,రాజకీయ ప్రస్తావనలేదని మంత్రిచెప్పారు.

# పిఎసిఎస్ ఉద్యోగుల జీతాలు 20%పెంపు

>> ఆప్కాబ్ ఎండీ రామకృష్ణ తదితరులు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఉద్యోగుల డిమాండ్లపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పెంచిన ప్రయోజనాల అమలును ఉన్నతస్థాయి కమిటీ త్వరలో ప్రకటిస్తుందని వివరించారు. పీఏసీఎస్ ఉద్యోగుల ఇతర డిమాండ్లను కూడా కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని చెప్పారు. పీఏసీఎస్ కంప్యూటరీకరణ, ఈఆర్‌పీలో రియల్‌టైమ్ లావాదేవీలు, డైనమిక్ ఈవోడీ ప్రక్రియలు, హెచ్‌ఆర్‌ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లింపు తదితర కీలక బాధ్యతల్ని ఉద్యోగులు నిబద్ధతతో నిర్వహిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఉద్యోగులు విజయవాడలో మంత్రి అచ్చెన్నాయుడును కలిసి సత్కరించారు.

# ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు బాసట

>> బాధల్లో భాగం పంచుకుంటామని ప్రధానిమోడీ అన్నారు. అమాయక పౌరులను హత్యచేయడాన్ని ఈ వ్యవస్థ కూడా సమర్థించబోదని ఉగ్రవాదాన్ని ఏ సంస్థ ఏదేశంకూడా సమర్థించబోదని స్పష్టంచేసారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఇజ్రాయెల్‌వైపే నిలుస్తుందని, సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. గాజా శాంతి కార్యాచరణ రెండుదేశాలమధ్య సామరస్య వాతావరణానికి బాటలు వేస్తుందని, ఈప్రాంతంలోని అన్నివర్గాలకు శాంతి నెలకొనాలన్న ఆకాంక్షను నెరవేరుస్తుందన్నారు. అయితే అదేమీ అంత సులువైన మార్గం కాదని, సవాళ్లతోకూడుకుని ఉన్నదని, అయితేభారత్ ఇజ్రాయెల్‌వైపే నిలుస్తుందని, శాంతి సుస్థిరతకోసం చర్చలకు ప్రాధాన్యం ఇస్తుందని మోడీ అన్నారు. తాను 1950 సెప్టెంబరు 17వ తేదీన జన్మించానని, అదేరోజు భారత్ ఇజ్రాయెల్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించిందని హర్షం వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్‌పై హమాస్‌చేసిన దాడులు ముంబయిలో 26/11లో జరిగిన దాడులకు పోలిక ఉన్నదని మోడీ గుర్తుచేసారు. ఆనాడు భారత్‌లో 175 మంది చనిపోగా ఇజ్రాయెల్‌లో 1200 మందికిపైగా చనిపోయారని ఆందోళన వ్యక్తంచేసారు. రెండుదేశాలమధ్య నెలకొన్న రక్తసంబంధాలు త్యాగాలకు ప్రతీకలని ప్రధాని అన్నారు. హిందూలోయ, జోర్డాన్‌లోయలమధ్య ఉన్న ప్రాచీన నాగరికతలకు చిహ్నంగా ఈ రెండుదేశాలు కొనసాగాయన్నారు. ఇజ్రాయెల్‌లో ఉన్న ఐరన్‌డోమ్ తరహాలోనే భారత్‌లో అన్ని వాతావరణాల్లోను శతృక్షిపణులు, దాడులును తట్టుకునేందుకువీలుగా సుదర్శన చక్రనిర్మాణం సాగుతోందని, ఇందుకు ఇజ్రాయెల్ పరిజ్ఞానాన్ని కూడా తోడుగా తీసుకుంటున్నట్లు తెలిపారు. మధ్యప్రాచ్యం, భారత్, తూర్పు యూరోప్ ఆర్థిక కారిడార్‌ను గుర్తుచేస్తూ చైనా బెల్ట్‌రోడ్ కార్యాచరణకు ధీటుగా ముందుకు వెళుతున్నదని గుర్తుచేసారు. కొత్త ప్రపంచ మార్గాలను నిర్మిస్తున్నామని, ఇంధన పైపులైన్లు, డిజిటల్‌మౌలికవనరులు మిత్రదేశాలమధ్య కొనసాగించడమే భారత్ లక్ష్యమని అన్నారు. అంతకుముందు ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోడీని ఇజ్రాయెల్‌పార్లమెంట్ నెస్సెట్‌కు తోడ్కొని వెళ్లారు. ఇజ్రాయెల్‌కు గొప్పస్నేహితుడు భారతప్రధాని మోడీ అని అభివర్ణించారు. ఇజ్రాయెల్ ఇండియన్ కూటమిలో గొప్ప ఛాంపియన్ అని అన్నారు. ప్రపంచవేదికపై గొప్పనేతగా మోడీ ప్రకాశించారని కొనియాడారు. భారత్ ఇజ్రాయెల్ సంబంధాలను గుర్తుచేసిన నెతన్యాహు ప్రధానిమోడీ తనకు స్నేహితుడికంటే ఎక్కువని ఒక సోదరుడి వంటి వారని పేర్కొన్నారు. అక్టోబరు ఏడోతేదీ జరిగిన దాడులపరంగా ఇజ్రాయెల్‌కు మద్దతుపలికిన భారత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోడీ ఇపుడు రికార్డు నెలకొల్పారు. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, దివంగత ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలైయిలు ప్రసంగించారు.



బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# రాష్ట్రంలో గ్రూప్-1 అధికారుల బదలీ

>> సంబంధిత అధికారులను తక్షణమే విధుల నుంచి రిలీవ్ చేసి, జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ బదిలీల నేపథ్యంలో జిల్లాకు చెందిన అమలాపురం ఆర్‌డిఓ కొత్త మాధవి, రామచంద్రపురం ఆర్ డి ఓ దేవరకొండ అఖిల, కొత్తపేట ఆర్‌డిఓ పి శ్రీకర్ బదిలీ కానుండడంతో పరిపాలనలో తాత్కాలిక ఏర్పాట్లు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# విద్యార్థి మృతి

>> తప్పించుకుని బయటపడ్డాడు ప్రమాదం నుంచి తప్పించుకున్న యువకుడి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.ఈ విషాద ఘటనలో అభిషేక్‌కు ఊపిరాడక మృతి చెందాడని తెలియడంతో కొండయ్య పేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. అభిషేక్ తండ్రి భాస్కరరావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఎంబీఏ పట్టా చేత పట్టుకుని తిరిగి స్వదేశానికి వస్తాడని ఆశించిన కుటుంబ సభ్యులు మంటల్లో చిక్కుకుని అభిషేక్ మృతి చెందాడని తెలియడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## పోక్సో కేసు: నిందితునికి నాలుగేళ్ల జైలు

>> ఫిర్యాదు మేరకు సింగనమల పిఎస్‌లో సిఆర్ నెంబర్ 137/2020, యు/ఎస్ 354(ఎ), 506 ఐపిసి, సెక్షన్ 7 ఆర్/డబ్ల్యు 8 ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్‌హెచ్‌ఓ రాంభూపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ మస్తాన్ గౌరవ ఫోక్సో ప్రత్యేక సెషన్స్ న్యాయస్థానం, అనంతపురంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు.

**కోర్టు తీర్పు:** అనంతపురం జిల్లా ఫోక్సో కోర్టు న్యాయమూర్తి చిన్నబాబు ఈ కేసులో మొత్తం 7 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో 25.02.2026న నిందితుడికి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.4,000 జరిమానా విధించారు. అదనంగా బాధితురాలికి రూ.50,000 పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ కేసును స్పెషల్ పి.పి ఎస్. లక్ష్మినారాయణ ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

**పోలీసు అధికారుల కృషి:** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సిఐ ఎస్.విజయ భాస్కర్ గౌడ్, శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాసులు, కానిస్టేబుల్ బి.రామ మోహన్, శింగనమల ప్రాసెస్ పిసి సి.గంగాధర్ సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరచి, నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేశారు. వీరిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## వారం - వర్జ్యం

26-02-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
దశమి రా.12.34
మృగశిర మ.12.11
వర్జ్యం : రా.8.07-9.37
దు.ఉ.10.24-11.11, 2) మ.3.07-3.54
శుభసమయం : ఉ.6.00-7.00,సా.7.00-8.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పువహించుట చాలా అవసరము. వ్యాపారములకు ప్రోత్సాహము.

**వృషభం:** విదేశీవస్తువుల ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్త వహించండి. పనుల యందు శ్రద్ధాసక్తులు.

**మిథునం:** వినోదమును, సౌకర్యమును కలిగించే వస్తువులను, పూజలకు, దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

**కర్కాటకం:** ఎంతోకాలముగా వాయిదా పడుతున్న విషయములు పరిష్కారమవుతాయి. ప్రకటనలు లాభిస్తాయి.

**సింహం:** మీ ఆలోచనలు కార్యరూపాన్ని సంతరించుకుంటాయి. ఆర్థికపరమైన అంశాలు కొంతమేర అశాజనకంగా ఉంటాయి.

**కన్య :** వృత్తిలో కొన్ని అనుకోని మార్పులు వస్తాయి. మీకు న్యాయం చేయవలసిన వాళ్ళే సంపూర్ణంగా న్యాయం చేయరు.

**తుల:** కోర్టు సంబంధిత భూ వివాదాలు, స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు ఒక పరిష్కారదశకు చేరుకుంటాయి.

**వృశ్చికం:** చిన్నచిన్న సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కళాత్మక వస్తువులకు అధిక వ్యయం చేసి కొనుగోలుచేస్తారు.

**ధనుస్సు:** వ్యాపారములో చేసే మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. స్థిరాస్తు లను కొనుగోలు చేసే ఆలోచన ఫలిస్తాయి.

**మకరం:** వచ్చిన ధనమును పొదుపు చేయుటకు ప్రయత్నిస్తారు. ఖర్చులను తగ్గించు విషయములో పూర్తిగా వైఫల్యము పొందుతారు.

**కుంభం:** కరస్పాండెన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, మందుల వ్యాపారము అనుకూల దిశలో పయనిస్తాయి.

**మీనం:** ఆరోగ్యమును గురించి వైద్యుని సంప్రదించ వలసి వస్తుంది. మీ నైపుణ్యమునకు తగిన ప్రతిఫలమును పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పునర్వికకు మంత్రి లోకేశ్ అండ చిన్నారికి భారీ సాయం

**విజయవాడ, ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఎంఏ టైప్1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్వికకి ఆంధ్రప్రదేశ్ విద్య. ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రూ.6 కోట్ల సమష్టి సాయం ప్రకటించారు. గత కొన్ని రోజులుగా చిన్నారి పునర్విక ఆరోగ్యం కోసం సోషల్ మీడియాలో లక్షలాది మంది ఒక మానవతా సైన్యంగా ఏర్పడి నిధులు సమకూరుస్తున్నారు. పోస్టుల ద్వారా పునర్విక కుటుంబానికి నైతిక మద్దతు తెలుపుతున్నారు. శీలీతి టైప్1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక ఎంతో ధైర్యంగా ఈ వ్యాధితో పోరాడుతోంది. చిన్నారిని రక్షించుకునేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఇంజక్షన్. చిన్నారి పట్ల స్పందించిన ప్రతి హృదయం రూ.10 కోట్ల విరాళాలు సేకరించింది. ఇంకా కావాల్సి న రూ.6 కోట్లు మంత్రి నారా లోకేశ్ సమకూరుస్తామని ప్రకటించారు. పునర్విక పాప ఆరోగ్యం కోసం విరాళాలు ఇచ్చిన వారు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన వారు, ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పునర్విక తల్లిదండ్రులకు తనవంతు సహాయం రూ.6కోట్లు అందజేసి, చిన్నారి పరిపూర్ణఆరోగ్యవంతురాలుఅయ్యేందుకు జరిగే చికిత్సకు సహకరించే చర్యలుతీసుకోవాలని తన సిబ్బందికి మంత్రి లోకేశ్‌ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజారోగ్యంలో అలసత్వం వద్దు

## నిర్లక్ష్య అధికారులపై కఠిన చర్యలు

## శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

విజయవాడ, ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి: ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిరక్ష ్యం వహించొద్దని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో అలసత్వంతో వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.బుధవారం సీఎం చంద్రబాబు తన మజిలీ కార్యాలయం నుంచి శ్రీకాకుళం జిల్లాలో డయేరియాపై వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఒకరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న మరొకరికి డయాలసిస్ అందిస్తున్నామన్నారు. వీరిద్దరి వైద్య చికిత్స పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డయేరియా వ్యాధి నివారణకు ప్రజారోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గానే సమీక్షలో పాల్గొని కీలక సమాచారంతెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులను నిరంతరం క్లీనింగ్ చేస్తున్నామని, నిరంతరం పర్యవేక్షణ, సర్వే చేయడం, వ్యక్తిగత శుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రి నారాయణ వర్చువల్ సమావేశంలోనే సీఎం చంద్రబాబుకు వివరించారు. డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు పరామర్శించామని సీఎం చంద్రబాబుకు వివరించారు. డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రీకాకుళం డయేరియా ఘటనని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఆ నగర మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు వేసింది.

విధుల్లో నిరక్ష ్యంగా వ్యవహరించి డయేరియా ప్రబలడానికి కమిషనర్ కారణమయ్యారని చర్యలు తీసుకుంది. ఉన్నతాధికారుల నివేదిక తర్వాత కమిషనర్ కూర్మారావును సస్పెండ్ చేస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గడిచిన 3 రోజుల్లో 76 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం నగరంలోని దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట పరిసర ప్రాంతాల్లో డయేరియా విజృంభిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం 76 మంది ఆసుపత్రుల పాలయ్యారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరిది అనుమానాస్పద మృతిగా అధికారులు చెప్తున్నారు.

# 25 మంది డిఎస్పీలను వెనక్కి రప్పించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న 26 మంది డిఎస్పీలను ప్రభుత్వం వెనక్కు రప్పించింది.వీరందరు రాజధానిలోని పోలీసు హెడ్ క్వార్టర్‌లో రిపోర్టు చేయాలంటూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.వీరంతా 2018లో గ్రూప్-1 సర్వీసు ద్వారా నేరుగా డీఎస్పీ(సివిల్)లు నియమితులయ్యారు.అయితే హైకోర్టు గ్రూప్-1 సర్వీసులపై విచారణలో ఉన్న ఒక కేసులో భాగంగా వీరందరిని అంతగా ప్రాధాన్యత లేని పోస్టుల్లో నియమించాలని ఆదేశించింది.ఈ ఆదేశాలు అమలు చేయలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను బుధవారం న్యాయస్థానానికి పిలిపించింది. గురువారం లోగా తమ ఆదేశాలను పాటించకుంటే మరో కోర్టు రావాలని ఆజ్ఞాపించింది.దాంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్.భాను ప్రకాశ్ రెడ్డి(విజయవాడ),గీతారెడ్డి(గూడురు), శ్రీకాంత్ ఎలిశెట్టి( రాజమండ్రి), వల్లెం విష్ణు స్వరూప్(పరవాడ), పైడికాల్వ సాయి ఈశ్వర యశ్వంత్, పెసరు సింధు ప్రియ, దేవినేని పవన్‌కుమార్(విజయవాడ), బలగా హేమంత్‌కుమార్(ధర్మవరం) గుండ్రే భవ్యారెడ్డి(బొబ్బిలి), బిట్రా రఘువీర్(రామచంద్రాపురం), సయ్యద్ మోహ్మద్ అజీర్(నగరి), గుండదేసి భానోదయ (గుంటూరు), కె,అరవింద్(గుంటూరు), జీఎస్ సాయిప్రశాంత్( రామచంద్రాపురం), బిఎల్ఎన్ జగదీశ్,తాళ్లూరి విద్యాశ్రీ(అవనిగడ్డ), జీ,శ్రీవేద(నర్సాపురం),పి.భావన(పీసీఎస్), రాజా చప్పిడి( మచిలీపట్టణం),ఎస్ఎస్ అహ్మద్), కాశీబుగ్గ, కొలికిపూడి ప్రమోద (ఆళ్ళగడ్డ),వీసా ధీరజ్ వినీల్(గుడివాడ),ఎ.బి.ఎస్ పృధ్వీతేజ, మర్రిపాటి హేమలత(ఆదోని),సాకే మహేంద్ర (మదనపల్లి)లను పోలీసు ప్రధాన కార్యాలయానికి వచ్చి రిపోర్టు చేయాలని ఆదేశించారు.

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-జాన్సన్

# అన్నదాతకు 'అకాల' కష్టాలు

కాలంకాని కాలంలో పొద్దుపొడిచినా, వాన కురిసినా, చీకటి విప్పారినా విచిత్రమే. అంతే కాదు వరుణదేవుని కరుణాకటాక్షాలకోసంఎదురు చూసి నిరుత్సాహపడే రైతుకు పంట పనమీదనో, పండు చెట్టుకో వేలాడుతున్నప్పుడు వరుణుడు కాస్సేపు బీభత్సం సృష్టించినా మిగిలేది దు:ఖమే. ఆ దుఃఖప్రాప్తికి కారణం వాతావరణ మార్పులే. నిన్న,మొన్న తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విరివిగా కురిసాయి. పంట పరిపక్వ దశలోనూ, దిగుబడులు వచ్చే సమయంలో చిన్నపాటి చినుకయినా పంట ఊపిరి తీస్తుంది. అదే జరిగింది. పగటి పూట ఎండలున్నా రాత్రిపూట తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. కొన్ని చోట్ల ఈదురు గాలులు వీచాయి. ఈదురు గాలికి చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడి బాగా విద్యుత్ అంతరాయమయ్యింది. తెలంగాణలోని కాళేశ్వరం, పూస్కపల్లి, మజీద్ పల్లిలో అక్కడక్కడ చేలో ఆరబోసిన మిరపపంట తడిసిపోయింది. మజీద్ పల్లిలో చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేల కొరిగింది. వాతావరణ మార్పులకు మామిడిపూత రాలిపోతోంది. ఇప్పుడే మామిడి సీజన్. ఈ సీజన్‌లో వాతావరణంలో తేడా వచ్చి పూత రాలిపోతే మామిడి రైతును ఆ దేవుడు కూడా రక్షించలేడు. చెన్నూరు మండలంలోని కన్నెపల్లి గ్రామానికి రహదారిలో ఎల్లబోయిన్ మల్లేష్‌కి ఐదెకరాల మామిడితోట ఉంది. మంచి దిగుబడి, సస్య రక్షణ కోసం ఎంతో ఖర్చుచేశాడు. తీరా వాతావరణంలోని మార్పులు మామిడి పూత మీదపడింది. దాంతో ఇంట్లో పురుగుమందు తాగగా ఆదివారం మృతి చెందాడు. మరెందరో మామిడి రైతులు అకాల వర్షానికి భీతిచెంది ఆందోళనగా ఉన్నారు. ఖానాపూర్ మండలంలో భారీ ఎత్తు మామిడి పూత రాలిపోయింది. నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు కళ్లాల్లో ఆరబోసిన పసుపుకొమ్ములు తడిసాయి. మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తీసుకొచ్చిన పసుపు పంట తడిసింది. కాగా రైతులు టార్పిలిన్‌లు కప్పాలని ప్రయత్నించే లోపు బాగా తడిసి, నీరు నిల్వ ఉండిపోయింది. జిల్లాలో 24వేల ఎకరాల్లో పసుపు సాగు జరిగింది. మొత్తమంతా వాన దేవుడిపరమే. ఆంధ్రప్రదేశ్‌లో వరి పంటకు చాలా నష్టమైంది. ఉత్తర, దక్షిణ కోస్తాల్లో పంటలు నేలనంటాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా బలపడి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. దీని ప్రభావంతో ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోని వికారాబాద్, తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వానలు కురిసాయి. గాలివాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అకాలవర్షాలు రైతులే కాదుచిరు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. జొన్న, పత్తి మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. వరి,నువ్వు, శనగ, పెసర,మిర్చి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఈసారి వాతావరణ మార్పు ఏ ప్రాంతాన్నో కాకుండా దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ అకాల వర్షాలు చుట్టుముట్టాయి. దక్షిణ కర్ణాటక నుంచి మరత్వాడ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. పశ్చిమ బెంగాల్ గ్యాంగ్‌టక్ ప్రాంతం నుంచి తూర్పు కోస్తాంధ్ర తీరం వరకు ఒడిశా మీదుగా మరో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. చినుకులు ఉండేది రెండే రోజులైనా వాన బీభత్సం పంటలను వర్షార్పణం చేసింది. వర్షం వస్తున్నప్పుడు వచ్చే శబ్దాలేమిటో తెరిపిచ్చాక కానీ తెలియదు. పంట నష్టమూ అంతే. అకాల వర్ష పర్యవసానం ఎన్నో వృక్షాలను నేలకూల్చింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు పనికిరాకుండా పోయాయి. ప్రస్తుతం మామిడి రైతు పరిస్థితి దుర్భరంగా మారింది. చలి తీవ్రత వలన పూత ఆలస్యమైంది. తీరా పూత మొదలయ్యాకపండయ్యే సమయంలో ఎలాంటి అకాల వర్షాలు వచ్చినా రైతునెత్తి మీద పిడుగుపడినట్లే. నవంబర్‌లో రావాల్సిన పూత జనవరిలో వచ్చింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడంతో పూత మెరుగ్గాఉంది. ఇక తాజా వాతావరణ మార్పులతో చీడపీడలు ఆశించి బూజు పట్టి పిందెలు రాలిపోతున్నాయి. తెలంగాణ జిల్లాల్లో మొన్న రాత్రి మంచి వర్షం కురిసింది. మామిడి దిగుబడులు బాగా తగ్గిపోతాయని రైతాంగంలో ఆందోళన బయలు దేరింది. ఇదిలా ఉంటే ఆయా ప్రాంతాలలో వ్యవసాయ అధికారులు తక్షణమే రైతుకు ఊరటకలిగించే సహాయ సహకారాలు అందించాల్సిన తరుణం ఆసన్నమైంది. తక్షణమే పంట నష్టాలను అంచనా వేసి ఆర్థిక సహాయం అందచేయడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. దీనస్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకుంటే తప్ప మరో పంటపై దృష్టి పెట్టలేడు. చేతికొచ్చిన పంట నేల కొరిగి తడిసిపోయిన కారణంగా మళ్లీ వాటిని ఒబ్బిడి చేసుకునేందుకు తాత్కాలిక సహాయం అందించే నిర్ణయం తీసుకోవాలి. మంగళవారం హైదరాబాద్ నగరంలో కూడా అకాలవర్షం ముంచెత్తింది. నగరమంతా ట్రాఫిక్ జామ్, దాటుకుని ఇల్లు చేరడానికి నగరవాసులకు చాలా కష్టమైంది. కొన్ని ఆరుతడి పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు ఆనందపడ్తున్నారు. తెలంగాణలోని జంటనగరాలు ఆరెంజ్ అలర్ట్ నీడన ఉన్నాయి. మరో రెండురోజులు వర్షాల తప్పవన్నసంకేతమిది.ప్రస్తుత పరిస్థితి నుంచి గట్టెక్కుదామన్నా మళ్లీ వాన రాకడ సమాచారంతో రైతు మళ్లీ వర్షమొస్తే ఎలారా భగవంతుడా! అని ఆకాశం కేసి చూస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతునిక ప్రభుత్వమే ఆదుకోవాలి.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



హెచ్.లాంగ్‌ఫెలో

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### కల్తీ పాల వైపరీత్యం

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృత్యువాత పడడం, ఇంకోనలుగురు బాలలు తీవ్ర అస్వస్థతలో ఉండడం,మరి కొంతమంది అనారోగ్యం బారిన పడే అవకాశం ఉండడం తీవ్ర బాధాకరం. ఒక వ్యక్తి ఇంటింటికీ తిరిగి పోసినపాలలో జరిగిన కల్తీ,100కు పైగా ఖాతాదారులైన కుటుంబాలకు అనారోగ్య హేతువుగా మారినట్లు తెలుస్తోంది. రసాయనాలు కలిపిన పాలు తీసుకున్న వారిలో వారిమూత్రపిండాలు పాడైనట్టు నిర్ధారణజరిగింది. ఇలాంటి కల్తీ ద్వారా జరిగిన మరణాలు కేవలం మామూలు మరణాలు కాదు మానవ హత్యలు. వీటికి అడ్డుకట్ట పడాలంటే దొరికిన నేరస్తుణ్ణి శిక్షించడం ఒక్కటే చాలదు. వ్యవస్థాగత సంస్కరణలు అవసరం.

- డా. డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### ప్రభుత్వ సూచనలు పాటించాలి

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న శాంతి చర్చలు ఫలించక రాబోయే ముప్పు దృష్ట్యా ప్రవేశ భారతీయులను వారి సొంత నివాసాలకు వెంటనే రావాలని భారతీయ ఎంబేసీ సరైనసూచలను,సలహాలను ఇవ్వడందేశ పౌరుల పట్ల బాధ్యత సూచకమే. వారిలో చదువుకోసం వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అందరికీ బాధాకరం. ఇది వారి భావి జీవిత సమస్య. యాత్రికులు,పర్యాటకులకు ధనం, సమయం వృథా. ఏదో కుటుంబ మెరుగు కోసం వెళ్ళే వారికి కుటుంబ పోషణ సమస్య. దేశాల మధ్య ఉమ్మడి సహకార, సంఘీభావం, శాంతిఎంతో అనివార్యం.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### బృహత్తర అవకాశం

ఈయూ ఒప్పందంభారత ఔళిరంగానికి బృహత్తర అవకాశం కానుందా అంటే అవుననే సమాధానం వస్తుంది. 2000లో 6.6 శాతమున్న ఉత్పత్తులు ఇప్పుడు 2023 నాటికి 4.4 శాతానికి తగ్గినాయి. ఇప్పుడు బాంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత భారత్, బాంగ్లాదేశ్ మధ్య కుదిరిన ఒప్పందం స్వేచ్ఛయుత వాణిజ్యఒప్పందం అయితే బాంగ్లాదేశ్‌లో ఉన్న మత చందసవాదా పరిస్థితులు కూడా బంగ్లా ఉత్పత్తిదారు హోదా ను కోల్పోవడానికి కారణమైంది. ఆ అవకాశాన్నిభారత్ అంది పుచ్చుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

### వైద్య సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రత్యేకంగా నగదు రహిత ఆరోగ్య భీమాపథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయం. దీనివలన దాదాపు 8లక్షల మందికి లబ్ధి జరుగుతుందని తెలుస్తున్నది. ఇదేరీతిలో సింగరేణి డిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించాలని గత సంవత్సరాలుగా కోరుతూనే ఉన్నాం. ప్రస్తుతం 40,000 రూపాయల చెల్లింపుతో జీవితాంతం భార్యాభర్తలు ఇరువురికి కలిపి8 లక్షల బీమాసౌకర్యం కల్పిస్తున్నారు.అయితే కొన్నిదీర్ఘకాల వ్యాధులకు ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. సింగరేణి దవాఖానాలలో ఉచితంగా అవుట్‌పేషంట్ వైద్యసౌకర్యాలు అందిస్తున్నారు.దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులతో కొత్తగా పుట్టుకవస్తున్న రోగాలకు ఈ ఎనిమిది లక్షలు సరిపోవడం లేదు ఫలితంగా సరియైన వైద్యం కోసం తల్లడిల్లిపోతున్నారు.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### పర్యాటక రంగం ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటక రంగం కేవలం వినోద సాధనం మాత్రమే కాదు, అది ఆర్థిక వ్యవస్థకుఊపిరిపోసే శక్తివంతమైనయంత్రం. భారతదేశం పర్వతాలు,అరణ్యాలు,తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్నికలిగిఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. కేవలం హోటళ్లు నిర్మించడమే కాకుండా, మెరుగైనరవాణా,పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించినప్పుడే అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగలం. ముఖ్యంగా పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో స్థిరమైన టూరిజం నమూనాలను అనుసరించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హెల్త్ పాలసీ వర్తింపజేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు,రిటైర్డ్ఉద్యోగులకు త్వరలో ప్రవేశపెడుతున్న హెల్త్ పాలసీని పెన్షన్ లేని ఎన్‌పీఎస్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలి.ఈ మధ్యకాలంలో పాత పెన్షన్ విధానాన్నిరద్దుచేసి ఎన్.పి.ఎస్.విధానంలో ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ సమయంలో ఇస్తున్నారు. వీరికిపెన్షన్ రావడంలేదు. కాబట్టి రిటైర్డ్ ఉద్యోగులు అందరికీ,ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నవారికి,పాతపెన్షన్ విధానంలో వారికి, హెల్త్ పాలసీని వర్తింపజేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలల సృజనాత్మకతకు గొడుగు పడదాం

*సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం. కుటుంబం జాగ్రత్తమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు. ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే శక్తివంతమైంది. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా.*

మేకిరి దామోదర్

ప్రశ్నలే పురోగతికి పునాది,ప్రతి మనిషిలోనూ పుట్టుకతోనే ఒక ఆలోచనాపరుడు దాగి ఉంటాడు. ఒక చిన్నారి మొదటిసారి ఎందుకు?" అని అడిగే క్షణం నుంచే ఆలోచన ప్రారంభమవుతుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే తపన, చూసినదాన్ని విచారించాలనే స్వభావం, తెలియని దాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి ఇవే మానవ మేధస్సుకు పునాది. చిన్న పిల్లలను గమనిస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒక చీమ నడుస్తుంటే దాన్ని ఎందుకు చూస్తుందో, ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుందో, పక్షులు ఎగరగలుగుతాయో వారి ప్రశ్నలకు అంతం ఉండదు. ఈ ప్రశ్నల వెనుక ఉన్నది అల్లరి కాదు, అది సృజనాత్మక మేధస్సు. కానీ సమాజం, కుటుంబం, వ్యవస్థ ఈమూడింటిలో ఎక్కడో ఒకచోట ఆ ప్రశ్నల ప్రవాహం అడ్డుకుంటూ పోతుంది. ఇంత ప్రశ్నలు అడగకు, నిశ్శబ్దంగా ఉండు, ఇది అలాగే ఉంటుంది. అనే సమాధానాలు చిన్నారి ఆలోచన తలుపులు మూసేస్తాయి. ప్రశ్నించడం ఆగిన చోట ఆలోచన ఆగిపోతుంది. ఆలోచన ఆగిన చోట సృజన క్షీణిస్తుంది. ఇప్పుడేమో మరో సవాలు మన ముందుంది డిజిటల్ ప్రపంచం. ఇది జ్ఞానానికి ద్వారం కూడా. అదే సమయంలో మేధస్సును మాయలో ముంచే శక్తి కూడా దానిదే. అందుకే ఈ ప్రశ్న తప్పనిసరిగా అడగాలి. డిజిటల్ యుగంలో మన పిల్లల ఆలోచనా స్వాతంత్ర్యాన్ని ఎలా కాపాడాలి?. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని మన చేతిలోపెట్టింది. సమాచారం క్షణాల్లో అందుబాటులోకి వస్తోంది. విద్య, వినోదం, సంభాషణ అన్నీ ఒకే పరికరంలో అందుబాటులోకి రావడం వల్ల ఈ సౌలభ్యం మానవ జీవితాన్ని సులభతరం చేసింది. అయితే అదే సాంకేతికత చిన్నారుల సహజ ఆలోచనా ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతోందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. నేటి పిల్లలకు ఆడుకునే మైదానం కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ ఆకర్షణీయంగా మారుతోంది. కథల పుస్తకం కంటే వీడియో ఎక్కువ ఆసక్తికరంగా కనిపిస్తోంది. శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నది ఏమిటంటే ఐదేళ్లలోపు పిల్లలకు ప్రత్యక్ష సంభాషణ, కథలు, పాటలు, అనుభవాత్మక ఆటలు అత్యవసరం. ఇవి మెదడులోని నాడీకణాల అనుసంధానాలను బలపరుస్తాయి. భాషా నైపుణ్యం, జ్ఞాపకశక్తి, భావ వ్యక్తీ సంబంధాల ద్వారానే మెరుగుపడతాయి. కానీ అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో కొన్ని సమస్యలు పెరుగుతున్నాయని అనేక అంతర్జాతీయ పరిశోధనలు సూచిస్తున్నాయి. ఏకాగ్రత లోపం ఆందోళన, చిరాకు నిద్రలేమి సామాజిక వేరుపాటు తక్షణ ఫలితాలపై ఆధారపడే అలవాటు డిజిటల్ కంటెంట్ ఎక్కువగా వేగవంతంగా, రంగుల మయంగా, తక్షణ స్పందనలతో రూపొందించబడుతుంది. దీనివల్ల పిల్లల మెదడు నిరంతరం ఉత్తేజిత స్థితిలో ఉంటుంది. నెమ్మదిగా ఆలోచించడం, లోతుగా చదవడం, విశ్లేషించడం వంటి నైపుణ్యాలు



తగ్గే ప్రమాదం ఉంది. ప్రపంచ దేశాలు ఈ అంశాన్ని గంభీరంగా పరిగణిస్తున్నాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలపై పరిమితులు ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ డిజిటల్ సేవల చట్టం ద్వారా పిల్లల రక్షణకు కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఆస్ట్రేలియా వయోపరిమితి అమలులో కఠిన విధానాలు తీసుకొస్తోంది. దక్షిణ కొరియా ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. చైనా మైనర్లకు గేమింగ్ సమయాన్ని పరిమితం చేసింది. ఈ చర్యలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి. సాంకేతికతను నిరాకరించడం కాదు, దాన్ని నియంత్రించడం అవసరం. పిల్లల డిజిటల్ అలవాట్ల నియంత్రణ రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు చెప్పిన మాటల కంటే చూసిన ప్రవర్తనను ఎక్కువగా అనుసరిస్తారు. పెద్దలు ఎప్పుడూ ఫోన్‌లో మునిగితే, పిల్లలు కూడా అదే మార్గాన్ని అనుసరించడం సహజం. కాబట్టి కుటుంబం నుంచే నియంత్రణ ప్రారంభం కావాలి. ఇంట్లో స్క్రీన్ టైమ్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. భోజనం, నిద్ర సమయంలో పరికరాలను దూరంగా ఉంచాలి. కుటుంబ సభ్యులంతా కలిసి సంభాషణకు, పుస్తక పఠనకు, బహిరంగ ఆటలకు సమయం కేటాయించాలి. పిల్లలతో సోషల్ మీడియా గురించి తెరవెనుక చర్చించాలి. ఆన్‌లైన్‌లో ఎదురయ్యే ఇబ్బందులను వారు స్వేచ్ఛగా పంచుకునే వాతావరణం కల్పించాలి. భయం కాకుండా అవగాహన కలిగించాలి. నియంత్రణ కాకుండా దిశానిర్దేశం చేయాలి. పాఠశాలలు కూడా బాధ్యత వహించాలి. డిజిటల్ సాక్షరతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. ఆన్‌లైన్ భద్రత, సమాచార విశ్లేషణ, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలను బోధించాలి. ప్రభుత్వాల స్థాయిలో కూడా కఠిన చర్యలు అవసరం. వయస్సు, ధృవీకరణ విధానాలను కచ్చితంగా అమలు చేయాలి. హానికర కంటెంట్‌పై కఠిన నియంత్రణలు ఉండాలి. డిజిటల్ వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కృత్రిమ మేధస్సు (ఎఐ) విద్యలో ఒక సాధనంగా ఉపయోగపడాలి. కానీ అది స్వతంత్ర ఆలోచనకు ప్రత్యామ్నాయంగా మారకూడదు. విద్యార్థి ఆలోచించాలి, సాంకేతికత సహాయం చేయాలి. సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం.కుటుంబం జాగ్రత్తమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు.ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే శక్తివంతమైంది. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా. •

# వృద్ధతరం భారం కాదు.. హారమే!

మద్రాపు వసుంధరా దేవి

భారతదేశం అంటేనే నవయవ్వనానికి చిరునామా. ప్రపంచమంతా ముసలితనంతో వణికిపోతుంటే, మన దేశం మాత్రం తన 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' (యువ శక్తి)తో దూసుకుపోతుందని మనం ఇప్పటివరకు గర్వంగా చెప్పుకున్నాం. కానీ, తెర వెనుక దృశ్యం వేగంగా మారిపోతోంది. వెండి వెలుగుల వెనుక ముంచుకొస్తున్న చీకటిలా.. భారత్‌లో వృద్ధుల జనాభా పెరగడం, జననాల రేటు తగ్గడం అనేది రానున్న రెండు దశాబ్దాల్లో దేశం ఎదుర్కోబోయే అతిపెద్ద సామాజిక, ఆర్థిక సవాలు కానుంది. గడిచిన దశాబ్ద కాలంలో దేశంలో సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) గణనీయంగా పడిపోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్5) లెక్కల ప్రకారం, భారత సగటు సంతానోత్పత్తి రేటు ఇప్పుడు 2.0కు చేరుకుంది. అంటే, జనాభా స్థిరంగా ఉండటానికి అవసరమైన 2.1 శాతం కంటే ఇది తక్కువ. దీని అర్థం ఏమిటంటే, భవిష్యత్తులో మన దేశంలో పిల్లల సంఖ్య తగ్గి, వయసు పైబడిన వారి సంఖ్య అమాంతం పెరగబోతోంది. గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, 2021 నాటికి దేశ జనాభాలో 60 ఏళ్లు పైబడిన వారు సుమారు 10.1 శాతంగా ఉండగా, 2036 నాటికి ఇది 15 శాతానికి, 2050 నాటికి ఏకంగా 20 శాతానికి చేరుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యుఎన్ఎఫ్‌పిఎ) నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మెరుగైన వైద్య సదుపాయాలు, పెరిగిన ఆయుర్దాయం ఒక రకంగా శుభపరిణామమే అయినా, దానికి తగ్గట్టుగా మన సామాజిక వ్యవస్థలు సిద్ధంగా లేకపోవడమే అసలైన ఆందోళన. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల నీడలో వృద్ధాప్యం హాయిగా, భరోసాగా గడిచేది. కానీ నేడు సమాజం పూర్తిగా 'అణు కుటుంబాల' (న్యూక్లియర్ ఫ్యామిలీస్) మయమైపోయింది. ఉపాధి కోసం, ఉన్నత చదువుల కోసం యువత పట్టణాలు, విదేశాలకు తరలిపోతుండటంతో పల్లెల్లోనూ, నగరాల్లోనూ వృద్ధులు ఒంటరివారవుతున్నారు. ఈ క్రమంలోనే 'ఎమ్టీ నెస్ట్ సిండ్రోమ్' అనే మానసిక రుగ్మత నేడు భారతీయ ఇళ్లలోకి నిశ్శబ్దంగా ప్రవేశిస్తోంది. పిల్లలు దూరమయ్యాక ఖాళీ అయిన ఇళ్లలో, ఒంటరితనంతో కుమిలిపోతున్న వృద్ధుల సంఖ్య పెరగడం భవిష్యత్తులో తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభానికి దారితీయవచ్చు. ఈ విపత్కర పరిస్థితుల్లోనే 'సిల్వర్ ఎకానమీ' అనే సరికొత్త ఆర్థిక కోణంపై చర్చ మొదలవ్వాలి. వృద్ధులను కేవలం



సామాజిక భారంగా చూడకుండా, వారి అవసరాలను ఒక ఆర్థిక చోదక శక్తిగా మలచుకోవడమే ఈ వ్యవస్థ ఉద్దేశ్యం. తల నెరిసిన వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల వారి కోసం ప్రత్యేకమైన ఉత్పత్తులు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది. జపాన్, జర్మనీ వంటి దేశాలు ఇప్పటికే వృద్ధాప్యానికి అనువైన గృహ నిర్మాణాలు, ప్రత్యేక ఆరోగ్య పరికరాలు, వృద్ధులకు సరిపడే పౌష్టికాహారం,వినోద సాధనాల ద్వారా భారీ ఎత్తున 'సిల్వర్ మార్కెట్'ను సృష్టించాయి. భారత్ కూడా వృద్ధులను కేవలం పెన్షన్ల మీద ఆధారపడే వర్గంగా కాకుండా, ఉత్పాదక రంగంలో భాగస్వాములుగా మార్చాలి. శారీరక శక్తి ఉన్నంత వరకు వారి అనుభవాన్ని వాడుకోవడానికి ప్రభుత్వాలు 'రీస్కిల్లింగ్' కార్యక్రమాలను చేపట్టాలి. ఆర్థిక కోణంలో చూస్తే యువత శాతం తగ్గడం వల్ల దేశ ఉత్పాదకత దెబ్బతినే ప్రమాదం ఉంది. పన్నులు కట్టే శ్రామిక శక్తి తగ్గి, ప్రభుత్వం నుండి సాయం ఆశించే వృద్ధుల సంఖ్య పెరిగితే ఖజానాపై మోయలేని భారం పడుతుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు కంటే తక్కువగా ఉండటం వల్ల, ఉత్తరాది కంటే ముందే దక్షిణాది రాష్ట్రాలు వృద్ధాప్యం వైపు అడుగులు వేస్తున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన వంటి రాజకీయ అంశాల్లోనూ అసమానతలు తలెత్తవచ్చు. వైద్య రంగంపై ఒత్తిడి కూడా ఊహాతీతం కానుంది. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వృద్ధుల కోసం ప్రత్యేకమైన 'జెరియాట్రిక్ కేర్' (వృద్ధాప్య వైద్యం) వ్యవస్థలు మన దగ్గర ఇప్పటికీ శైశవ దశలోనే ఉన్నాయి. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్రమైన జాతీయ వృద్ధాప్య విధానాన్ని (నేషనల్ పాలసీ ఫర్ ఓల్డర్ పీపుల్స్) పటిష్ఠం చేయాలి. కేవలం పెన్షన్ నిధులు పెంచడం పరిష్కారం కాదు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ అత్యాధునిక వృద్ధాశ్రమాలు, డేకేర్ సెంటర్లు, హోమ్‌కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. సామాజికంగా చూస్తే, వృద్ధులను భారంగా కాకుండా ఒక 'జ్ఞాన నిధి'గా చూసే సంస్కృతిని పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో పెంపొందించాలి. యువత కొరతను అధిగమించేందుకు పరిశ్రమల్లో ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి. జనాభా లాభం (డెమోగ్రఫీ డివిడెండ్) అనేది ఎల్లకాలం ఉండదు. అది 'జనాభా భారం' (డెమోగ్రఫీ బర్)గా మారకముందే మేల్కొనడం మనందరి బాధ్యత. మనసున్న సమాజంగా మనం వృద్ధాప్యానికి భరోసానిచ్చినప్పుడే, అభివృద్ధి చెందిన భారత్ కల సాకారమవుతుంది. •

# 'పద్మవ్యూహం'లోకి కవిత అడుగులు!



పురుషోత్తం నారగౌని

రాజకీయాలు ఎప్పుడూ పూల పాన్పు కావు, అది నిరంతరం సాగే ఒక చదరంగం.ఒకప్పుడు అధికార దర్పంతో, ప్రజాభిమానంతో వెలుగొందిన నాయకులు సైతంఅనూహ్యమైన కష్టకాలంలో పడటం, ఆటుపోట్లను ఎదుర్కోవడం ప్రజాస్వామ్య చరిత్రలో కోకొల్లలు. సరిగ్గా ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత ఎదుర్కొంటున్న పరిస్థితి కూడా అచ్చం ఇలాంటిదే. ఇది కవిత రాజకీయ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం అని నిర్మొహమాటంగా చెప్పవచ్చు. అయితే, ఒక నాయకురాలి రాజకీయ ప్రస్థానాన్ని కేవలం ఒక పరాజయం లేదా ఒక సంక్షోభం ఆధారంగా మాత్రమే బేరీజు వేయడం అసంపూర్ణ విశ్లేషణే అవుతుంది. ఆమె ప్రస్తుత పరిస్థితిని, భవిష్యత్ వ్యూహాలను అర్థం చేసుకోవాలంటే ఆమె రాజకీయ ఉదంతాన్ని, క్షేత్రస్థాయిలో ఆమెకున్న అనుభవాన్ని కూడా నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. కవిత కేవలం ఒక ముఖ్యమంత్రి కుమార్తెగా రాజకీయాల్లోకి పారాచూట్ ద్వారా దిగిన నాయకురాలు కాదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో, సాంస్కృతిక అస్తిత్వాన్ని ఒక రాజకీయ ఆయుధంగా మలచడంలో ఆమె చూపిన చొరవను ఎవరూ కాదనలేరు.'తెలంగాణ జాగృతి' అనే సంస్థను స్థాపించి, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడమే కాకుండా, మహిళలను, యువతను ఉద్యమంవైపు నడిపించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆ క్షేత్రస్థాయి నెట్‌వర్క్ సంస్థాగత నిర్మాణమే ఆమెను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలిగా, ఆ తర్వాత శాసనమండలి సభ్యురాలిగా చట్టసభల్లోకి అడుగుపెట్టేలా చేసింది. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఆమె పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ అత్యంత క్రియాశీలకమైన, బలమైన నాయకురాలిగా చెరగని ముద్ర వేశారు. కానీ,కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. గెలుపు ఒక మాయ అయితే, ఓటమి ఒక గుణపాఠం. ఒకప్పుడు ఆమె కనుసన్నల్లో నడిచిన అధికార యంత్రాంగం, ఆమె చుట్టూ ఉన్న రాజకీయ వాతావరణం నేడు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని బీఆర్ఎస్ నాయకత్వం వేసిన అడుగులు అనూహ్యంగా బెడిసికొట్టాయి. ఆ జాతీయ వ్యూహాల వైఫల్య ప్రభావం నేరుగా కవిత రాజకీయ భవిష్యత్తుపై తీవ్రంగాపడింది. ముఖ్యంగా ఢిల్లీమద్యం కుంభకోణం ఆరోపణలు, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ విచారణలు,ఎవరూ ఊహించని విధంగా తీహార్ జైలు జీవితం గడపాల్సి రావడం ఆమె ఇమేజ్‌ను, ప్రతిష్ఠను మూలమట్టంగా కుదిపేశాయి. ప్రజాజీవితంలో ఉన్న ఒక నాయకురాలికి ఆర్థికపరమైన ఆరోపణలు రావడంఅనేది అతి పెద్ద అవరోధం. తన నాయకత్వ లక్షణాలను మరింతగా నిరూపించుకోవాల్సిన తరుణంలో, ఇలాంటి న్యాయపరమైన చిక్కుల్లో కూరుకుపోవడం ఆమె కెరీర్‌కు ఊహించని బ్రేక్‌వేసింది. దీనికి తోడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంఆమె సంక్షోభాన్ని రెట్టింపు చేసింది. అధికారంలో ఉన్నప్పుడు వెన్నంటి నడిచిన వారు, పదవులు అనుభవించిన వారు సంక్షోభ సమయంలో దూరంజరగడం లేదా మౌనం వహించడం రాజకీయాల్లో సహజమే. ఆ కఠినవాస్తవాన్ని ఇప్పుడు ఆమె స్వయంగా అనుభవిస్తున్నారు. ప్రస్తుత తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం తన సంక్షేమ పథకాలతో ప్రజల్లో బలం పెంచుకునే ప్రయత్నం చేస్తుం డగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇక్కడ ప్రధాన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ రెండు జాతీయ పార్టీలమధ్య, బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. ఇలాంటి సంక్లిష్టమైన తరుణంలో, కవిత తన వ్యక్తిగత రాజకీయ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కత్తిమీద సాము లాంటిదే. ఆమెముందున్న దారి పూలపాన్పు కాదు, పక్కా పద్మవ్యూహం.ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె ప్రాధాన్యత అంతా క్రియాశీలక రాజకీయాల కంటే ముందు, తన చుట్టూ బిగుసుకున్న న్యాయపరమైన ఉచ్చునుంచి సురక్షితంగా బయటపడటం పైనే ఉండకతప్పదు. కోర్టుకేసుల నుంచి క్లీన్‌చిట్ సాధించకుండా, మళ్లీ పాత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి పూర్వవైభవం సాధించడం అనేదిఆచరణాత్మకంగాఅసాధ్యం. తెలంగాణ ఉద్యమ సమయంలో సాధించిన సానుభూతి ఇప్పుడు ఆమెకు శాశ్వతరక్షణ కవచంగా నిలిచే అవకాశం లేదు.ఎందుకంటే, నేటి ఓటర్లుగతాన్ని పక్కనపెట్టి, ప్రస్తుత వాస్తవాల ఆధారంగా, జవాబుదారీతనం ఆధారంగా నాయకులను అంచనా వేస్తున్నారు. అయితే, ఇంతటి సంక్షోభం ఆమె రాజకీయ జీవితానికి ముగింపు అని భావిస్తే అది విశ్లేషకుల పొరపాటే అవుతుంది. నిజానికి, ఒక నాయకుడి అసలైనసామర్థ్యం అధికారంలో ఉన్నప్పుడు కాదు, అధికారానికి దూరమైనప్పుడు, ఇలాంటి కష్టకాలంలోనే బయటపడుతుంది.కవిత ముందు ఇప్పుడు ఒక స్పష్టమైన లక్ష్యంఉంది. గత వైభవం మీద ఆధారపడకుండా, వాస్తవాలను అంగీకరించి, కొత్త రాజకీయ వ్యూహాలతో ఆమె అడుగులు వేయాల్సి ఉంటుంది. న్యాయపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూనే, చెదిరిపోయిన పార్టీ కేడర్‌ను తిరిగి కూడగట్టుకుని, ప్రతిపక్షంలో ఒక బలమైన గొంతుకగా తనను తాను పునరావిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. ఆమె తనలోని పాత ఉద్యమకారిణిని మళ్లీ మేల్కొల్పి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తే, భవిష్యత్తులో మరింత పరిణతి చెందిన, రాటుదేలిన నాయకురాలిగా మారే అవకాశం మెండుగా ఉంది. రాజకీయాల్లో ఎవరూ శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు, అలాగే శాశ్వత పరాజయాలు కూడా ఉండవు. ఇది ఆమెకు కేవలం అగ్నిపరీక్ష మాత్రమే కాదు, భవిష్యత్ రాజకీయ ప్రస్థానానికి సరికొత్త పునాది వేసుకునే ఒక గొప్ప అవకాశం. ఈపద్మవ్యూహాన్ని ఆమె ఎలా ఛేదిస్తారు,ఎలాంటి పోరాట పటిమను ప్రదర్శిస్తారు అనే దానిపైనే తెలంగాణ రాజకీయాల్లో ఆమె భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. •



కల్వకుంట్ల కవిత

(రచయిత:సీనియర్ జర్నలిస్ట్)

# 3గ్గురు వ్యక్తులు అరెస్టు

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ఆన్లైన్ లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని అతన్ని అరెస్టు చేశారు.ఈ ఘటన తాడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.టాస్క్ఫోర్స్ సమాచారం మేరకు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందని తెలియటంతో ఎస్పి సిఐకి తెలియపర్చి టాస్క్ఫోర్స్ సిఐ ఆదేశాల మేరకు తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెనుమాక రోడ్డు నందు ఎస్ వెంకటేశ్వరరావు అనే వ్యక్తిని పోలీసు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అతని సెల్ఫోన్ చెక్ చెయ్యగా ఆన్లైన్ ద్వారా 12మంది వ్యక్తులుతో క్రికెట్ బెట్టింగ్ అడుతున్నట్లు తెలిసింది. వెంకటేశ్వరరావు పైన మరో ఇరువురు వ్యక్తులు మంగళగిరి బెటాలియన్ రోడ్డుకు చెందిన తిరుమల రెసిడెన్సీ నందు నివసిస్తున్న టి.దిలీప్,ఏ.శ్రీకాంత్ అనే వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన వ్యక్తి నుండి రెండు సెల్ఫోన్లు,10,200 నగదు,బెట్టింగ్ కు సంబంధించి ఫోన్ పే లో 49,000 రూపాయిలు స్క్రీన్ షాట్ ను స్వాధీనపరుచుకున్నారు.తదుపరి విచారణ కొరకు ముగ్గురు వ్యక్తులను తాడేపల్లి పోలీసు స్టేషన్ కు తరలించారు.

గుంటూరు వార్త

# గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన కలెక్టర్



**గుంటూరు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి :** బుధవారం గుంటూరు జిల్లాకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ చిన కొండ్రుపాడులోని కాటూరి మెడికల్ కళాశాల గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొనేందుకు వచ్చారు. వైద్య కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర గవర్నర్ ను జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# విజన్ యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు

## -ప్రిన్సిపల్ సెక్రెటరీ పియూష్ కుమార్

గుంటూరు ఫిబ్రవరి 25 ప్రభాత వార్త ప్రతినిధి : విజన్ యాక్షన్ ప్లాన్ 2047 పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ అన్నారు. విజన్ యాక్షన్ ప్లాన్ 2047 జీరో పావర్టీ పి4 కార్యక్రమ అమలుపై జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం అమలుకు అవసరమైన వ్యవస్థలను పటిష్టంగా వినియోగించుకోవాలని



ఆయన చెప్పారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ సిబ్బందికి విధుల పట్ల స్పష్టంగా తెలియజేయాలన్నారు. మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు కార్యక్రమం అమలును



పర్యవేక్షించాలని అన్నారు. నియోజకవర్గ వ్యవస్థాపక ద సభ్యులకు పీ4 పోర్టల్‌లో పోస్ట్అడాప్షన్ వర్క్‌ఫ్లో పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో విజన్ యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు జిల్లాస్థాయి యాక్షన్ ప్లాన్ యూనిట్ల సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలు అంశాలలో చేర్పులు, మార్పులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** : ఇంటర్మీడియట్ పరీక్షలను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. ఎన్.టి.ఆర్ స్టేడియం దగ్గరలో గల ఎస్.ఆర్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని, అయ్యప్ప స్వామి ఆలయం దగ్గరలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును గమనించారు. పరీక్ష కేంద్రాల్లో వసతులు తనిఖీ చేశారు. నారాయణ పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన కమాండ్



కంట్రోల్ రూంలోని సీసీ కెమెరాల పూటేజులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు ఇంటర్మీడియట్ బోర్డు గుంటూరు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి , జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ జి.సునీత ఉన్నారు. బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం పరీక్షకు జనరల్ కోర్సులకు సంబంధించి 34,909 మంది హాజరు కావాల్సి ఉండగా 34131 మంది హాజరయ్యారు. 778 మంది గైరు హాజరు అయ్యారు .ఒకేషనల్ కోర్సులు సంబంధించి 1316 మంది హాజరు కావాల్సి ఉండగా 1175 మంది హాజరయ్యారు . 141 మంది గైరు హాజరుఅయ్యారు.

# స్వచ్ఛ మంగళగిరి 2.0కు శ్రీకారం

## పరిశుభ్రతలో రాష్ట్రానికి మంగళగిరి ఆదర్శంగా నిలవాలి : నారా లోకేష్

**మంగళగిరి, ఫిబ్రవరి 25, ప్రప్రభాతవార్త :** మంగళగిరిని పరిశుభ్రతలో రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "స్వచ్ఛ మంగళగిరి 2.0" కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం శ్రీకారం చుట్టారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గ్రామ స్థాయిలో ప్రత్యేక శుభ్రత డ్రైవ్‌లు నిర్వహించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై కఠిన చర్యలు తీసుకోవడం, పాఠశాలలు-కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వంటి చర్యలు విస్తృతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.



కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "స్వచ్ఛ మంగళగిరి" తొలి దశ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. రెండో దశలో మరింత ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా కార్యక్రమాన్ని అమలు చేసి మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిని పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా మార్చడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నగరంలో చెత్త సేకరణ, వర్గీకరణ, పారుదల వ్యవస్థలను పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు.వార్డు, పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" విజన్ సాధనలో మంగళగిరి ముందంజలో నిలవాలని, ప్రజల భాగస్వామ్యం లేకుండా పరిశుభ్రత సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువత చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా, సూపరింటెండెంట్ ఇంజినీర్ లీలా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరణకు నోచుకోని వెల్లటూరు ఆర్టీసీ బస్‌స్టేషన్

## -నెరవేరని భట్టిప్రోలు బస్‌స్టేషన్ ఏర్పాటు
## -ఐదేళ్ళుగా కోళ్ళపాలెం-పెనుమూడి మధ్య రహదారి అధ్వాన్నం

రేపల్లె-ప్రభాతవార్త

**రేపల్లె** ఆర్టీసీ డిపో పరిధిలోని వెల్లటూరు బస్ స్టేషన్ సమస్యలకు ఆలవాలంగా మారింది.ప్రయాణీకులకు అసౌకర్యంగా మారింది.కృష్ణానదీ పరివాహక లంక గ్రామాలకు కూడలి ప్రాంతమైన వెల్లటూరులోని బస్ స్టేషన్‌కు రేపల్లె,తెనాలి డిపోలకు చెందిన బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.రేపల్లె-విజయవాడ కరకట్ట ఎక్స్‌ప్రెస్ సర్వీసులు మాత్రం వేమూరు,తెనాలి మార్గంలో కాకుండా దోనేపూడి,కొల్లూరు,కృష్ణా కరకట్ట మీదుగా వెళ్తున్నాయి.దగ్గర మార్గమైనందున ప్రయాణీకులు ఇటు వెళ్ళే బస్సులపై ఆధారపడుతున్నారు.పెసర్లంక,పెదలంక, జువ్వలపాలెం,చింతమోటు, వెల్లటూరు,పోతార్లంక గ్రామాలకు చెందిన ప్రయాణీకులు



వెల్లటూరుకు చేరుకుని ఎక్స్‌ప్రెస్ సర్వీసులను వినియోగించు కుంటున్నారు.విజయవాడ కరకట్ట ఎక్స్‌ప్రెస్‌లను రేపల్లె నుంచి పెనుమూడి, ఓలేరు,పెదపులివర్రు మీదుగా వెల్లటూరుకు చేరి కరకట్ట మార్గంలో వెళ్ళే విధంగా ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు.కరకట్ట సర్వీసులలో కొన్నిటిని పేటేరు,పల్లెకోన,భట్టి ప్రోలు మీదుగా వెల్లటూరుకు చేరి కరకట్ట మార్గంలో వెళ్ళే విధంగా ప్రయాణీకులు కోరుతున్నప్పటికీ అధికారులు స్పందించడంలేదు.ఆర్డినరీ సర్వీసులు మాత్రమే భట్టిప్రోలు రూటు ప్రయాణీకులకు పరిమిత మయ్యాయి.దీంతో మండల కేంద్రమైన భట్టిప్రోలు,అద్దేపల్లి ప్రజలకు విజయవాడ ఎక్స్‌ప్రెస్ సర్వీసుల సౌకర్యం లభించడంలేదు.ఇటు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ప్రారంభిస్తే ఐలవరం,కనగాల, సూరేపల్లి,వేమవరం తదితర ప్రాంతాలకు చెందిన ప్రయాణీకులు భట్టి ప్రోలుకు చేరుకుని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.ప్రయాణీకుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడిపితే ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుంది.

వేమూరు,రేపల్లె నియోజకవర్గాలు బాపట్ల జిల్లా పరిధిలో ఉన్నందున జిల్లా కేంద్రమైన బాపట్లకు లంక గ్రామాల నుంచి నేరుగా బస్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.రేపల్లె నుంచి పేటేరు,పల్లెకోన మీదుగా బాపట్లకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ప్రవేశపెట్టాలని ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు.భట్టి ప్రోలు మండలంలోని వెల్లటూరులో బస్ స్టేషన్ ఉన్నప్పటికీ ప్రయాణీకులకు



మెరుగైన సౌకర్యాలు లేవు. ఈ బస్ స్టేషన్‌కు దక్షిణం,తూర్పు వైపున మెరక ప్రదేశంలో రహదారుల నిర్మాణం జరిగినందున బస్ స్టేషన్ ప్రాంగణం లోతట్టుగా మారింది.వర్షం కురిసిందటే జలమయంలో చిక్కుకుపోతుంది. సాధారణ రోజులలో సైతం ప్రయాణీకులు బస్ స్టేషన్‌లోకి ప్రవేశించాలంటే ఎత్తులో నుంచి లోతట్టులోకి నడవాలి.బస్సులు దిగి బయటకు వెళ్ళాలంటే లోతట్టులో నుంచి ఎత్తులోకి నడవాలి.ఏనాడో నిర్మించిన వెల్లటూరు బస్ స్టేషన్ ఆధునీకరణకు ప్రజాప్రతినిధులు దృష్టి కేంద్రీకరించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.బస్‌స్టేషన్ ప్రాంగణం లోతట్టు ప్రదేశాన్ని దక్షిణం,తూర్పు రహదారులకు సమాంతరంగా మెరక చేయాల్సి ఉంది.ప్రయాణీకులకు మరుగుదొడ్లు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రైవేటు వాహనాలను నిలుపుతున్నారు.ప్రాంగణం అపరిశుభ్రంగానే ఉంటోంది.భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు బస్‌స్టేషన్‌లో ప్రయాణీకులు బస్సుల కోసం వేచి ఉండేందుకు సదుపాయాలు ఉన్నప్పటికీ మండల కేంద్రమైన భట్టి ప్రోలులో ప్రయాణీకులు వేచి ఉండేందుకు ఎటువంటి వసతి లేదు.వర్షం,ఎండల తీవ్రత సమయంలో ప్రయాణీకులకు పాట్లు తప్పడంలేదు.వ్యాపారుల దుకాణాల నీడలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.భట్టి ప్రోలులో సిసి

రహదారులు,మంచినీటి వ్యవస్థ,వైద్యశాలల అభివృద్ధికి నిధుల కేటాయింపు,రూ.60 లక్షల వ్యయంతో అన్న క్యాంటిన్ భవన నిర్మాణం పూర్తి చేసుకోవడానికి మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు,బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్‌ల సహకారంతో కూటమి ప్రభుత్వమే కారణమని అధికార పార్టీకి చెందిన నాయకులు స్పష్టం చేస్తున్నారు.

భట్టి ప్రోలు కూడలి నుంచి చావలి,పెరవలి మీదుగా తెనాలి,బాపట్ల-భట్టిప్రోలు-వెల్లటూరు,భట్టి ప్రోలు-రేపల్లె రహదారులు ఉన్నాయి.ఈ మార్గాలలో భట్టి ప్రోలు మీదుగా మచిలీపట్నం,రేపల్లె,తెనాలి,చీరాల డిపోలకు చెందిన బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.ఎంతో చరిత్ర కలిగిన భట్టి ప్రోలు బౌద్ధస్థూపం,చేనేత పారిశ్రామిక వేత్తలు,కార్మికులు,రాజకీయ ఉద్దండులు,విద్యావేత్తలు ఉన్న భట్టి ప్రోలులో బస్ స్టేషన్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రయాణీకులు గుర్తుచేస్తున్నారు.

**అధ్వాన్నస్థితిలో కోళ్ళపాలెం-పెనుమూడి రోడ్..**

రేపల్లె-విజయవాడ కరకట్ట ఎక్స్ ప్రెస్‌లు,తెనాలి మీదుగా విజయవాడ వెళ్ళే ఆర్డినరీ బస్సులు తిరిగే పెనుమూడి-వెల్లటూరు రహదారిని పరిశీలిస్తే కోళ్ళపాలెం-పెనుమూడి మధ్య 7 కి.మీ దూరం రహదారి అధ్వాన ్నంగా ప్రమాదకరంగా మారింది.అడుగుకో అతుకు గజానికో గతుకులా మారింది.తారు రహదారిపై పెచ్చులూడి గోతులు ఏర్పడుతున్నాయి.వాహనాలను నడిపే ఆర్టీసీ,ఆటో డ్రైవర్లకు సర్కస్‌ఫీట్లు తప్పడంలేదు.ప్రయాణీకులు కుదుపులకు గురవుతున్నారు.గతంలో తారు రహదారిపై మరలా తారు రహదారి ఏర్పాటు చేశారు.కొన్నిచోట్ల పెచ్చులు లేచిపోయి పాత తారు రహదారి కనిపిస్తోంది.నాలుగైదు సంవత్సరాలుగా రహదారి అధ్వాన్నస్థితి కారణంగా వాహనాలు రిపేర్లకు గురవుతున్నాయి. ప్రభుత్వం బిల్లుల చెల్లింపులలో శ్రద్ధ చూపని కారణంగా రహదారి అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

# నరసింహుని రాజాధిరాజా వాహనం సేవ



**మంగళగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం రాత్రి స్వామివారు రాజాధిరాజా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. 14 లోకములకు అధిపతి లోకనాథుడని ఆయన సార్వభౌమత్వాన్ని అంగీకరించి శిరస్సు వంచి వినమ్రత దాసోహం సమర్పించిన వారి అందరిని కరుణించేటటువంటి భక్త సంరక్షకుడు స్వామి అన్నారు. దీనజన బంధువు భక్తజన సంరక్షణ కంకణ బద్ధుడై రాజాధిరాజ వాహనారూఢుడై దర్శనం ఇస్తారన్నారు. ఉత్సవాన్ని దర్శించిన వారందరూ సుఖసంతోషాలతో వెలుగొందుతారన్నారు. గ్రామోత్సవం దేవస్థానం వద్ద నుంచి ప్రారంభమై మెయిన్ బజార్, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్ మీదుగా మిద్దె సెంటర్ వరకు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్ళు, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి పెదపాలెంకు చెందిన పెమ్మసాని శైలేంద్ర కైంకర్య పరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్, ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

# అన్యాయం జరిగిందంటూ కొండమరాజుపాలెం రైతుల ఆవేదన

తుళ్ళూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : రాజధాని నిర్మాణానికి జామ,నిమ్మతోటలు కలిగిన జరీబు భూములను రాజధాని నిర్మాణానికి ఇచ్చాం.జరీబు భూముల నిర్ధారణకు ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకున్న అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకొని అధికారులు మా భూములను జరీబు భూములుగా నిర్ణయించారు.ఇందుకనుగుణంగా మూడేళ్ళపాటు జరీబు భూములకు ఇచ్చే కౌలు ఎకరాకు రూ.50వేలు చొప్పున చెల్లించారు.మూడేళ్ళ తర్వాత మీవి జరీబు భూములుకాదని,మెట్టభూముల కిచ్చే ప్యాకేజీని తీసుకోమని అధికారులు చెప్పడంతో ఆయోమయానికి గురయ్యాం...అధికారుల చుట్టూ ఎన్నో ఏళ్ళుగా తిరుగుతున్నా పట్టించుకున్న నాథుడే లేడని..రాజధాని అమరావతి పరిధిలోని తుళ్ళూరు మండలం కొండమరాజుపాలెం రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.త్రీమెన్ కమిటీ సూచనతో జరీబు భూముల వివాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి అధికారుల బృందం సైతం తమ భూములను మెట్టభూములుగా పేర్కొనడం అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు.కె.లావణ్య, టి.ధనలక్ష్మీ, కె.నాగభూషణం తదితరులు రాజధాని ప్రాంతం రాయపూడిలోని సీఆర్డిఏ కాంపిటెంట్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తంచేశారు.రాష్ట్రస్థాయి అధికారుల బృందం నిర్ధారించిన జరీబు భూముల జాబితాను ఇవ్వాలని పట్టుబట్టారు.అధికారులు జాబితా రాలేదని,వచ్చాక అందజేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సోమవారం గుంటూరులో ఉన్నతాధికారులను కలిశామని,సీఆర్డిఏ కార్యాలయంలో సంప్రదించమని చెప్పారని అన్నారు.మా పొలాలు కృష్ణానదికి దగ్గరగా ఉన్నాయని,నీటి లభ్యత పుష్కలంగా ఉందని,పొలాల్లో బోర్లు,విద్యుత్ బిల్లులు ఉన్నాయని,ల్యాండ్ పూలింగ్ సందర్భంలో అన్నీ అంశాలను నిర్ధారించుకున్నాకే జరీబు భూములుగా నిర్ణయించిన అధికారులు ఇప్పుడు హఠాత్తుగా మెట్టభూములని ఎలా అంటున్నారని వాపోయారు.తమ వద్ద భూములకు సంబంధించి పత్రాలను చూపారు.అధికారుల నిర్వణయం వల్ల కౌలు పరిహారంతోపాటు ఎకరాకు 200చ.గ.స్థలం పోగొట్టుకోవాల్సి వస్తుందని బాధను వెలిబుచ్చారు.ఈ విషయమై రైతులు సీఆర్డిఏ డిప్యూటీ కలెక్టర్ భాగ్యరేఖను అడగ్గా...జరీబు భూముల వివాదంపై ప్రభుత్వం వివిధ శాఖలతో కూడిన రాష్ట్రస్థాయి అధికారుల బృందంను నియమించిందని,బృందం జరీబు భూముల నిర్ధారణకు ఏయే అంశాలను ప్రామాణికంగా తీసుకుందో తమకు తెలీదన్నారు.జరీబు భూముల వివాదంలో రాయపూడి, కొండమరాజుపాలెం,అబ్బరాజు పాలెం,బోరుపాలెంకు చెందిన మొత్తం 88మంది రైతులుండగా రాష్ట్రస్థాయి అధికారులు బృందం రీ సర్వే చేసి 71మంది రైతుల భూములను తిరిగి జరీబు భూములుగా నిర్ధారించిందని చెప్పారు.మిగిలిన 17మంది రైతుల భూములను మెట్ట భూములుగానే పేర్కొనడం జరిగిందన్నారు.రైతులు స్పందిస్తూ తమను ఇబ్బందులకు గురి చేయవద్దని జరీబు భూముల నిర్ణారణ అంశాన్ని పున:పరిశీలన చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింప జేయాలి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా బుధవారం నిర్వహించిన ప్రశ్నోత్తరాల సమయంలో వారి అర్హతకు తక్కువైన, తక్కువ వేతనం పొందుతున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ

ప్రభుత్వ ఉద్యోగం పట్ల ప్రజల్లో ఉన్న మమకారం నేటిది కాదని, తక్కువ జీతమైనా, అర్హతకు తగకయినా, ప్రభుత్వ ఉద్యోగం అయితే చాలు అనే భావన ఎక్కువగా ఉందని, ఇందుకు ప్రధాన కారణం ప్రభుత్వ ఉద్యోగం కల్పించే భద్రత అని చెప్పారు.అయితే, తక్కువ జీతంతో ప్రభుత్వంలోనే పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నలుగురు పిల్లలతో తనను కలిసిన ఓ మహిళ పరిస్థితిని ఉదాహరణగా ప్రస్తావించారు. ఆ కుటుంబంలో ఒక బాలుడు బ్రెయిన్ సమస్యతో బెడ్ రిడన్‌గా మంచానికి పరిమితమయి ఉండగా, అతనికి పెన్షన్ అందడం లేదని తెలిపారు. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి పోలీస్ శాఖలో అవుట్సోర్సింగ్ విభాగంలో స్వీపర్‌గా పనిచేస్తూ నెలకు కేవలం రూ. 12,000 మాత్రమే జీతం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా "సిక్స్ స్టెప్ వెరిఫికేషన్"లో నమోదు కావడం వల్ల, వారికి తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు అందడం లేదని వివరించారు. అలాగే బెడ్ రిడన్ బాలుడికి పెన్షన్ కూడా రాకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.గుంటూరు



పశ్చిమ నియోజకవర్గంలోనే సుమారు 2000 మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఖ్య లక్షకు చేరువలో ఉందని తెలిపారు. గవర్నమెంట్ ట్రెజరీ ద్వారా జీతభత్యాలు పొందుతున్నారనే ఒకే కారణంతో వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందకపోవడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. అవుట్సోర్సింగ్ కేటగిరీ3 వంటి తక్కువ జీతాలు పొందుతున్న ఉద్యోగులకు తల్లికి వందనం, ఇళ్ల పథకాలు టిట్కో ఇళ్లు, పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని మంత్రి గారిని కోరుతున్నట్లు తెలిపారు.తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషిస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు.

# తండాల్లో రోడ్లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణాలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ పథకం కింద మంజూరైన రహదారులు, పైపులైన్ల నిర్మించేందుకు అనుమతులు ఇవ్వాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అటవీ శాఖ అనుమతులపై కలెక్టర్ కృతిక శుక్లా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ, జిల్లాలోని 6 మండలాలకు చెందిన 22 తండాల్లో నీటి పైపులైన్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 65 కి.మీ పొడవుతో పైపు లైన్ నిర్మిస్తే 22 తండాలకు తండాలకు తాగునీటి కొరత ఉండదన్నారు. అదే విధంగా పీఎం జన్ మన్ వంటి పథకాల ద్వారా



గిరిజన ప్రాంతాల్లో మంజూరైన రహదారుల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా అటవీ శాఖ అధికారిని కృష్ణప్రియ, పంచాయతీ రాజ్ ఈ.ఈ. కే.ముత్యయ, గుంటూరు పంచాయతీ రాజ్ ఈ.ఈ ఎం.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తోపాటు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, డీపీపీఏ యూనిట్ సభ్యులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, సీపీపీఏ యూనిట్ సభ్యులు మరియు అన్ని నియోజకవర్గాల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జీరో పావర్టీ పి4 అమలు మరియు వివి విధానాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక మాట్లాడుతూ, గత ఏడాది నుంచి బడ్జెట్ నిలిపి వేసిన సూచిక గురించి మరియు పల్నాడు జిల్లాకు అమలు కాని వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారు. ఆదేవిధంగా కొన్ని సూచిక లక్ష్యాలు ప్రస్తుత పరిస్థితుల్లో ఆశించిన పురోగతిని సాధించడం కష్టమని తెలియజేసి ఆటువంటి లక్ష్యాలకు సవరణలు చేసుకునే విధంగా పునర్వ్యవస్థీకరించేందుకు అనుమతి ఇవ్వాలని కోరగా, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో పరిశ్రమల రంగానికి సంబంధించిన జిల్లా జి.ఎస్.డి.పి పురోగతిని -6 గా ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర స్థాయిలో ఉపయోగించిన ఉత్పత్తి వివరాలు సక్రమంగా లేవని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. వాస్తవ మైనింగ్ ఉత్పత్తి వివరాలను సమర్పించి, జి.ఎస్.డి.పి లెక్కింపులో సవరణలు చేయాలని కోరారు. ఈ అంశాలన్నింటి పై సంబంధిత హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్స్ కు సరైన ఆధారాలు, వివరణలతో కూడిన సమగ్ర నివేదికను పంపాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు సూచనలు చేశారు.

# రాజీవ్ గృహకల్ప ఇళ్లకు మరమ్మతులు చేపట్టండి

## -అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త నరసరావుపేట పట్టణంలోని రాజీవ్ గృహకల్ప గృహ సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టి అక్కడ నివసిస్తున్న పేదలకు అండగా నిలవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ, ఈ గృహ సముదాయంలో దాదాపు 600 కుటుంబాలు నివసిస్తున్నాయని, వారంతా నిరుపేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని తెలిపారు.



2004లో నిర్మించిన ఈ ఇళ్లు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, నివాసితులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ నీటి సరఫరా, విద్యుత్ వంటి కనీస వసతులు కూడా కరువయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆ సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు... మంత్రి కొలుసు పార్థసారథి హామీ .... ఎమ్మెల్యే అరవింద బాబు అడిగిన ప్రశ్నకు గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సానుకూలంగా స్పందించారు. బ్యాంక్ ఫైనాన్స్ మరియు లబ్ధిదారుల వాటాతో నిర్మించిన ఇళ్లకు మరమ్మతులు చేసే అంశంపై ప్రస్తుతం ప్రభుత్వ పరంగా నిర్దిష్టమైన విధానం లేదని పేర్కొన్నప్పటికీ, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను ప్రత్యేకంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఈ ఇళ్లకు మరమ్మతులు చేయడం లేదా పునర్నిర్మాణం చేపట్టడంపై ఎమ్మెల్యే అరవింద బాబు మరియు లబ్ధిదారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి

# ఆర్టీసీ బస్సు ఢీకొని లైన్‌మెన్ మృతి

నకరికల్లు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విద్యుత్ శాఖలో గుండ్లపల్లి లైన్‌మెన్‌గా పనిచేస్తున్న జూపల్లి రాజారత్నం (40) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నకరికల్లుకు చెందిన రాజారత్నం గుండ్లపల్లి గ్రామంలో లైన్‌మెన్‌గా విధులు



నిర్వహిస్తున్నారు. బుధవారం ఆయన నరసరావుపేట నుండి తిరిగి నకరికల్లు వస్తుండగా, పిడుగురాళ్ల నుండి నరసరావుపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆయన ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది.ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో రాజారత్నం ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షి ంచారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉంటూ ఇలా అకాల మరణం చెందడంతో రాజారత్నం కుటుంబంలో మరియు విద్యుత్ శాఖలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ఒక్క ఫోన్‌కాల్ తో మీ సమస్య పరిష్కరిస్తా: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండలంలో ప్రజల వద్దకు ప్రవీణ్ 48వ రోజు 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమం బలుసు పాడు గ్రామంలో బుధవారం సచివాలయం నిర్వహించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామంలో వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి




నివాళులర్పించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి, వివరించారు. గ్రామంలో ఉన్న సమస్యలను వినతుల రూపంలో ప్రజల వద్ద నుంచి స్వీకరించి అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు సూచించారు. నాకోసం ఎమ్మెల్యే కార్యాలయాల చుట్టూ తిరగొద్దు నేను మీ గ్రామాలకే వస్తా మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తా అని అన్నారు. ఒక ఫోన్ కాల్ చేసి నేను ఎక్కడున్నానో తెలుసుకుని మీ సమస్యను వివరించి ఫోన్ ద్వారానే అధికారులతో మాట్లాడి మీ సమస్యల పరిష్కరిస్తా



అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ తాళ్లూరు సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి రత్న కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లేపల్లి వెంకటేశ్వరరాజు గంట పాపయ్య దుప్పటి అప్పారావు బలుసుపాడు గ్రామ సర్పంచ్ నల్ల మేకల సాంబశివరావు మద్దినేని కోటేశ్వరరావు ఇరుకులపాటి అబ్బయ్య మద్దినేని చిన్నారావు పమిడి గంగయ్య, కృష్ణకుమారి, గ్రామ టిడిపి నాయకులు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



# 'జనసేన' సభ్యత్వం రెట్టింపు చేయడమే ధ్యేయం

## కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ

రొంపిచర్ల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :: జనసేన సభ్యత్వాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పి నానాజీ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.




కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి సయ్యద్ జిలాని అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు,మూడు లక్షలతో ప్రారంభమైన జనసేన సభ్యత్వం 12 లక్షలకు చేరిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ సభ్యత్వం రెట్టింపు కావడమే ప్రస్తుత లక్ష్యంగా ముందుకుసాగుతున్నామన్నారు. కేంద్రం నుండి భారీగా నిధులు తీసుకువచ్చి 30 వేల కోట్లతో రాష్ట్రంలో రోడ్లను డిప్యూటీ సీఎం అభివృద్ధి చేశారని తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కూడా ఉచితంగా కూళాయిని ఇస్తున్నామన్నారు. ప్రతి ఊరిలోనూ కనీసం 1000 మందితో పార్టీ సభ్యత్వం ఉండాలన్నారు. కూటమి పార్టీలలో కొన్ని నియోజకవర్గాలకు సంబంధించి సమస్యలు ఉన్నాయని వాటిని సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. అభివృద్ధికి సంబంధించి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక విజన్ ఉందన్నారు. వైఎస్ఆర్సిపి తిరిగి అధికారంలోకి వస్తే చేసిన అభివృద్ధి వెనక్కి పోతుందన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ అద్రుఫ్, సాంబశివరావు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించిన ఆర్టీసీ డిఎం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : నరసరావుపేట ఏపీఎస్ఆర్టిసి డిపో పరిధిలోని హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ లో బుధవారం 23 వ బ్యాచ్ శిక్షణా కార్యక్రమాన్ని డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి అజిత కుమారి ముఖ్యఅతిథిగా హాజరై, శిక్షణ పొందుతున్న డ్రైవర్లకు డ్రైవింగ్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడరాదని,




మద్యం సేవించరాదని, చక్కటి ఆహార నియమాలు పాటిస్తే తప్పకుండా మంచి డ్రైవర్లుగా మనగలరని తెలియజేశారు. మరికొద్ది రోజుల్లో 24 వ బ్యాచ్ ప్రారంభిస్తామని ఇందుకు సంబంధించిన అడ్మిషన్స్ జరుగుతున్నాయన్నారు. హెవీ లైసెన్స్ కొరకు శిక్షణ కోసం 9959225428. 7382896150 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ యస్ఐ మోహన రెడ్డి మరియు డ్రైవింగ్ స్కూల్ ట్రైనర్ ఎస్.కె.ఎం. సుభాని పాల్గొన్నారు.

# రోడ్డుపై విరిగిపడిన తాటిచెట్టు

నరసరావుపేట క్రైమ్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ::నరసరావుపేట నుండి యలమంద గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై బుధవారం భారీ తాటిచెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత కొంతకాలంగా బలహీనంగా ఉన్న ఈ చెట్టు, అకస్మాత్తుగా రోడ్డుపై పడే సమయంలో వాహనాలేవీ



అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. స్థానికులు మరియు ప్రయాణికులు స్వచ్ఛందంగా చెట్టును తొలగించారు.

# పెదకంచర్లలో శ్రీ పోలేరమ్మ,పోతురాజుస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం

## కుటుంబసమేతంగా పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ 'మక్కెన'

వినుకొండ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త: మండలంలోని పెదకంచర్ల గ్రామంలో శ్రీ పోలేరమ్మ అమ్మవారు,పోతురాజు స్వామి ఆలయ శిఖర ప్రతిష్టా మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టా మహోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి,పోతురాజుస్వామికి ప్రత్యేక



పూజా కార్యక్రమాలు చేశారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మక్కెన మల్లికార్జునరావు కుటుంబసమేతంగా అమ్మవారి,స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు మక్కెనకు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు,శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. మక్కెన



మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు గ్రామస్తులపై మెండుగా ఉండాలని కోరుకున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు దుష్టశక్తుల అడ్డంకులు తొలగిపోయి త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'అక్షర' పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు ఘనవీడ్కోలు

కారంపూడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: స్థానిక అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం రాత్రి పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నున్న జయకృష్ణ, ప్రిన్సిపల్ రామకృష్ణలు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత




లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. చక్కగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తమ అనుభవాలను పంచుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆటపాటలతో ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.51,116 విరాళం అందజేత

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : స్థానిక పులుపులవారి వీధిలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీ ్మ నరసింహ స్వామి వారి దేవాలయ రాతి నిర్మాణానికి దాతలు విరాళం అందించారు.



నరసరావు పేటలోని శ్రీ భువనేశ్వరి జువెలరీస్ యజమానులు వనమా భాస్కరరావు సుజాత దంపతులు వారి కుమార్తె షణ్ముఖ ప్రియ బుధవారం రూ. 51,116 లను దేవస్థాన కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. దాతలు,భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం వేగంగా జరుగుతుందని కమిటీ సభ్యులు వనమా శివ తెలిపారు. దాతలకు స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందజేశారు.

# అసెంబ్లీ సమావేశాలను వీక్షించిన నరసరావుపేట విద్యార్థులు

నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : : నరసరావుపేట పట్టణానికి చెందిన ఓక్ లాండ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర శాసనసభలో సందడి చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షి ంచారు. సభ నిర్వహణ తీరు, ప్రజాప్రతినిధుల చర్చలు, నిర్ణయాల



ప్రక్రియను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా గమనించారు. శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా చూడటం తమకు ఎంతో ప్రేరణనిచ్చిందని విద్యార్థులు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓక్ ల్యాండ్ స్కూల్ చైర్మన్ హనుమంతరావు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడి, వారి భవిష్యత్తు లక్ష్యాలపై ప్రోత్సాహం అందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే నాయకులుగా ఎదగాలని ఎమ్మెల్యే చదలవాడ విద్యార్థులకు సూచించారు.

# ప్రాంగణం ఎంపికల్లో 23 మంది 'తిరుమల' విద్యార్థుల ఎంపిక

రొంపిచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : జొన్నలగడ్డ గ్రామంలోని తిరుమల ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన 23 మంది విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.



నారాయణ బుధవారం ప్రకటనలో తెలిపారు. చెన్నైకు చెందిన ప్రముఖ హేక్సావేర్ బీపీఎస్ ఐటీ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఆర్ ప్రతినిధి వివేక్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో వివిధ బ్రాంచిల నుంచి 23మంది ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ. 3 లక్షల వేతనం అందించబడుతుందని వివేక్ చెప్పారు. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ కరెస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నారాయణ, టీపీవో ఎం. సాంబ శివరావు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌తో 'వాగ్దేవి' ఒప్పందం

నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ::ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారితో వాగ్దేవి కళాశాల యాజమాన్యం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా వాగ్దేవి డిగ్రీ కళాశాల తమ విద్యార్థులకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్ఫోసిస్ ఫౌండేషన్, బెంగుళూరు వారిచే యూత్ స్కిల్ ప్రోగ్రామ్ ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పనకు కృషి చేసే విధంగా మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎం ఓ యు) చేసుకొన్నారు. ఈ ఒప్పందం ద్వారా వాగ్దేవి డిగ్రీ కాలేజీలో చదివే డిగ్రీ విద్యార్థులకు టాప్ ప్రొఫెషనల్ ద్వారా ఎ డబ్ల్యూ ఎస్. ఫుల్ స్టార్ సేల్స్ ఫోర్స్ డిజిటల్



మార్కెటింగ్, అటిట్యూడ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ లో ఆఫ్ లైన్, ఆన్ లైన్ ద్వారా శిక్షణ కల్పిస్తారని ప్రిన్సిపల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ ఎతనుస్ ప్రతినిధులుమనయ్ సుష్మా, ఆయుష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ఒప్పంద పత్రాల మీద సంతకాలు చేసుకొన్నారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ/కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచితంగా ట్రెండింగ్ కోర్సులలో శిక్షణ ఇచ్చి, వివిధ మల్టీ నేషనల్ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించేందుకు సహకరిస్తారని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి కాలేజీ మా వాగ్దేవి డిగ్రీ కాలేజీ అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కాట్ల రామకోటేశ్వర రావు, డైరెక్టర్ ఓగూరి నాగేశ్వరరావు. మద్దాల కోటేశ్వరరావు, సుధా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణ కిషోర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం అధికారి ఆర్ . రేణుక పాల్గొన్నారు

# నూజెండ్ల మండల భాజపా అధ్యక్షునిగా అద్దంకి సుధాకర్

నూజెండ్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ నూజెండ్ల మండల అధ్యక్షులుగా అద్దంకి



సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు పల్నాడు జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏలూరి శశికుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి

# 'జనసేన' సభ్యత్వ నమోదు

మాచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం మహోద్యమంలా సాగాలని ఆ పార్టీ నేత వకీల్‌సాబ్ బత్తుల బాబురావు ఆకాంక్షించారు. బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నూతన సభ్యత్వాల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ



కార్యక్రమాన్ని రూపొందించినట్లు బాబురావు తెలిపారు. సభ్యత్వ నమోదు అనేది కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కదిలి, ఇంటింటికి వెళ్లి జనసేనాని లక్ష్యాలను వివరించాలన్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలతోపాటు పవన్‌కల్యాణ్ అభిమానులు, మెగా అభిమానులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పల్నాడు జిల్లా వార్త



## కన్నప్రేమ కన్నీటి వేదనకు.. ఎమ్మెల్యే పుల్లారావు అభయం

### -కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న యువకుడికి అండగా ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి'

### -రూ. 30 లక్షల ఆపరేషన్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని హామీ

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: కన్నకొడుకు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని, కిడ్నీలు ఫెయిల్ అయ్యి మృత్యువుతో పోరాడుతున్నాడని ఆ తల్లి పడుతున్న ఆవేదన కలచివేసింది. సుమారు రూ. 30 లక్షల ఖరీదైన వైద్యం చేయించే స్తోమత లేక, "నా బిడ్డను కాపాడండి" అంటూ చేతులెత్తి మొక్కుతున్న రమాదేవి అనే తల్లి కన్నీటి గాథ చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావును కదిలించింది..ప్రభుత్వమే పూర్తి ఖర్చు భరిస్తుంది



ఆపరేషన్ నిమిత్తం అయ్యే రూ. 30 లక్షల ఖర్చుపై ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు సానుకూలంగా స్పందించారు. ముందుగా రూ.15 లక్షల వరకు సాయం చేస్తామని హామీ ఇస్తూనే, మిగతా మొత్తాన్ని కూడా ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం తక్షణమే ఖిలెటర్ ఆఫ్ క్రెడిట్ఖి (ఎల్ఓసి) తీసుకువస్తే, ఆ మొత్తం ఖర్చును ప్రభుత్వం ద్వారా అందజేసి యువకుడికి మెరుగైన వైద్యం అందేలా చూస్తానని స్పష్టం చేశారు.మా బిడ్డకు పునర్జన్మ ఇస్తున్న దైవం ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు చిలకలూరిపేటకు ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా దొరకడం మా అదృష్టం. ఆయన సాయాన్ని మేము జీవితాంతం మర్చిపోలేము." రమాదేవి, బాధిత యువకుడి తల్లిఎమ్మెల్యే చూపిన మానవత్వంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపదలో ఉన్న ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆయన తీసుకున్న చొరవ అభినందనీయమని స్థానికులు కొనియాడుతున్నారు.

## రోడ్ల నిర్మాణంపై గత పాలకుల నిర్లక్ష్యం: 43 వేల మంది ప్రాణాలు బలిగొంది

### శాసనసభలో ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: గత పాలకులు గుంతలమయంగా మార్చిన రాష్ట్ర రోడ్లను కూటమిప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే గుంతలరహితంగా తీర్చిదిద్దిందని, తాజా బడ్జెట్ లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.9,900 కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు బుధవారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్ బీ రోడ్ల దుస్థితి – ప్రజల కష్టాలు అనే అంశంపై ప్రత్తిపాటి మాట్లాడారు. గత ప్రభుత్వపాలనలో ఐదేళ్లలో 1,15,000 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, 43వేల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, ఇంత ప్రాణనష్టం జరిగినా నాటి పాలకులు రహదారుల నిర్మాణానికి కేవలం రూ.10 కోట్లే కేటాయించి చేతులు దులుపుకున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6,534



కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మాణానికి ఏఐఐబీతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా జగన్ రద్దు చేశారని చెప్పారు. అమరావతి – అనంతపురం ఎక్స్ ప్రెస్ వే, అమరావతి రింగ్ రోడ్ నిర్మాణం సహా రాష్ట్రంలో దెబ్బతిన్న 30 వేల కిలోమీటర్ల రహదారుల దుస్థితికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్లకు మహర్దశ.. కూటమిప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలోని రోడ్లకు మహర్దశ వచ్చిందని, చంద్రబాబు నాయకత్వంలో రోడ్లు బాగా నిర్మిస్తారని ప్రజల్లో నానుడి ఉందని, ఈ పరిస్థితుల్లో నిధుల కొరత ఉన్నా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రంలో రూ.70వేల కోట్లకు పైగా హైవేపనులు జరుగుతున్నాయన్నారు. బడ్జెట్ లో కేటాయింపులు చూస్తే రాష్ట్రంలో ఎక్కడా గుంతలనేవి లేకుండా రోడ్లు ప్రజలకు అందుబాటులోకి వస్తాయనే నమ్మకం ఏర్పడుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రధాన మార్గాలైన రోడ్ల నిర్మాణంపై కూటమిప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు.అధిక లోడు వాహనాలు తిరిగే రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక డీపీఆర్ లు భారీ బరువులు ఉన్న వాహనాలు తిరిగే మార్గాల్లోనే ఎక్కువగా రోడ్లు దెబ్బతింటున్నాయని, అధిక లోడు వల్ల కొత్త రోడ్లు వెంటనే పాడైపోతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. అందువల్ల అటువంటి వాహనాలు తిరిగే రోడ్లు రెట్టింపు నాణ్యతతో, అధిక లోడును తట్టుకునేలా నిర్మించాలని ప్రత్తిపాటి సూచించారు. ఆ విధమైన రోడ్ల నిర్మాణ వ్యాల్యుయేషన్ ను కూడా పెంచాలన్నారు. ఆ విధమైన రోడ్లను ప్రత్యేక కేటగిరీగా విభజించి, వాటి నిర్మాణానికి ప్రత్యేక డీపీ ఆర్ లు తయారుచేస్తే బాగుంటుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ సమస్యపై రహదారులు భవనాల శాఖ మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్ హెచ్ 167ఏ టెండర్లు పిలిచారు.. పనులు ప్రారంభం కాలేదు చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు ప్రధాన రోడ్లను విస్తరించాల్సి ఉందని, పెరిగిన ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజల ప్రాణాల భద్రతకు ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, తనపై ఉందన్నారు. చిలకలూరిపేట – నరసరావుపేట రోడ్డు విస్తరణ చేపట్టాలని, ఎత్తుకూడా పెంచాలని సూచించారు. ఎన్.హెచ్ 167 ఏ నిర్మాణానికి టెండర్లు పిలిచి ఇంకా పనులు ప్రారంభించలేదని, భూసేకరణకు సంబంధించిన పరిహారం ఇంకా అందలేదని, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరారు. చౌదవరం – కొండవీడు రోడ్డుకు ముఖ్యమంత్రి కూడా సుముఖత వ్యక్తంచేశారు 2019 ఫిబ్రవరిలో నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు చౌదవరం (ఎన్ హెచ్16) నుంచి ప్రఖ్యాత పర్యాటక కేంద్రం కొండవీడు కోటకు 5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డును అనుసంధానించే ఈ రోడ్డు నిర్మాణం యొక్క ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వం వెంటనే దీన్ని పూర్తిచేయాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయన కూడా సుముఖత వ్యక్తం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. అలానే నియోజకవర్గంలోని సింగిల్ లైన్ రోడ్లను డబుల్ లైన్లుగా మార్చాలన్నారు. చిలకలూరిపేట – కోటప్పకొండ (వయా నరసరావుపేట) మార్గంలో అధిక ట్రాఫిక్ ఉంటోందని, ముఖ్యంగా శివరాత్రి తిరునాళ్ల సందర్భంలో ఊహించని విధంగా ప్రజల తాకిడి ఉంటుందని, ఈ నేపథ్యంలో ఈ రోడ్డు విస్తరణపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలన్నారు. ఒగేరు నుంచి గణపవరం బ్రిడ్జి వరకు వాగుపై రెండువైపులా నిర్మించాల్సిన డ్రెయిన్ల నిర్మాణం కూడా పెండింగ్ లో ఉందని ప్రత్తిపాటి సభద్వారా ప్రభుత్వానికి తెలియచేశారు. చిలకలూరిపేట – వేలూరు మధ్య వరద తాకిడితో అధిక ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తిచేయాలన్నారు. ఎన్ హెచ్ 16 బైపాస్.. మొత్తం పూర్తయితేనే సమస్యలు తీరతాయి.. 201419లో కేటాయించబడిన ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి బైపాస్ నిర్మాణం పూర్తైందికానీ.. అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్లు, అండర్ పాసులు పూర్తి చేయాల్సి ఉందని ప్రత్తిపాటి తెలిపారు. భారత్ మాల పరియోజన కింద హైబ్రీడ్ యాన్యుటీ మోడ్ లో చేపట్టిన ఎన్.హెచ్ 16 బైపాస్ యొక్క నిర్మాణాన్ని సంపూర్ణం చేయాలని, అప్పుడే ప్రజల సమస్యలు తీరతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బైపాస్ నిర్మాణంలోని లోపాల వల్ల పట్టణంలోని కొన్ని ప్రాంతాలు నీటమునుగుతున్నాయన్నారు. అన్నింటికంటే ముందు జాతీయ రహదారి విస్తరణకు భూములిచ్చిన రైతులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని ప్రత్తిపాటి సభద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనమైన మూడు గ్రామాల గురించి శాసనమండలిలో చర్చించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనమైన మూడు గ్రామాల గురించి శాసనమండలిలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ చర్చించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు చిలకలూరిపేట కొన్ని గ్రామాలను మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకువచ్చారు. అవి మూడు గ్రామాలు పసుమర్రు,మానుకొండవారిపాలెం,గణపవరం. ఈ గ్రామాలను మున్సిపాలిటీలో కలిపిన తర్వాత కొంతమంది మున్సిపాలిటీలో కలపడానికి వీల్లేదని కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్లిన తర్వాత



ఎన్నికలు జరిగినాయి.ఎన్నికలు మాత్రం మున్సిపాలిటీ వాళ్లు ఆ గ్రామాలను కలుపుకొని ఎన్నికలు జరిపారు. అక్కడినుండి కౌన్సిలర్లు కొంతమంది ఎన్నికయ్యారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ ఏ ఆర్థిక నిధులు ఆ గ్రామాలకు ఇవ్వలేదు. కారణం ఏమిటంటే అవి పంచాయతీలు గానే ఉన్నాయి ఇంకా పూర్తిగా మున్సిపాలిటీలో కలవలేదు హైకోర్టులో రిట్ పెండింగ్ ఉందని మున్సిపాలిటీ వారు అంటారు. పంచాయతీ వారేమో మేము ఎన్నికలు జరపలేదు మున్సిపాలిటీ వారు ఎన్నికల జరపమన్నారు కౌన్సిలర్లు గా కూడా ఎన్నికయ్యారు. కాబట్టి మున్సిపల్ పరిపాలన జరుగుతుంది కాబట్టి మేము పంచాయతీ నిధులు ఇవ్వమని వారు చెప్తున్నారు. పంచాయతీలకు వచ్చే ఆర్థిక నిధులు వాటికి రావు,అలాగే మున్సిపాలిటీ కి వచ్చే ఆర్థిక నిధులు కూడా ఆ గ్రామాలకు పోవు. ఈ రకంగా ఏ రకంగా అభివృద్ధి జరగకుండా గడిచిన ఐదు సంవత్సరాలు ఏ రకమైన నిధులు రాక అభివృద్ధి జరగక ఆ గ్రామాల కు చాలా నష్టం జరిగింది. ప్రభుత్వం వారు ఇకనైనా ఇక్కడ ఎలా అయితే స్పెషల్ మెన్షన్ వేస్తామో అలాగే అక్కడ ఆ కోర్టులో కూడా స్పెషల్ మెన్షన్ వేసి ఆ కేసులు విచారణకు తీసుకువచ్చి వాటిని త్వరగా పరిష్కరించి అవి మున్సిపల్ పరిధిలో ఉంటాయా లేక గ్రామ పంచాయతీల పరిధిలోకి పంపిస్తారా అనేది పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ఆ గ్రామాలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి జరిగేలాగా సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నకు విజ్ఞాపన చేశారు..

## ఒయాసిస్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు అవగాహన

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఒయాసిస్ వెల్ఫర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కందిమళ్ల శారదాంబ జడ్పీ హైస్కూల్ మురికిపూడి నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈవెనింగ్



టైం లో వారికి ది ఫుడ్ అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్. కె జయమ్మ, అధ్యక్షురాలు ఒయాసిస్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న పిల్లలు బాగా కష్టపడి చదివి 10 జిపి తెచ్చుకోవాలని విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకూడదు అని వారికి క్రమశిక్షణ అవసరమని వారు బాగా చదివి ఫస్ట్ ర్యాంకులో పాస్ అవ్వాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ కరణం. విజయలక్ష్మి, సుబ్బారావు రూ. 5000. కందిమళ్ల నారాయణమూర్తి,రూ.5000. బిందు మాధవి రూ.2000.కందిమళ్ల హరిబాబు విరాళం అందించారు.హెచ్ఎం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో స్పెషల్ గ్రేడ్‌గా చిలకలూరిపేట మునిసిపాలిటీ: కమిషనర్ శ్రీహరి బాబు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: చిలకలూరిపేట మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తీసుకున్న ప్రత్యేక చొరవ వల్లే కేవలం నాలుగు రోజుల్లోనే ఈ ప్రక్రియ



పూర్తయిందని పట్టణ అభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొంటూ మాజీ మంత్రి శాసనసభ్యులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెరగనున్న ఉద్యోగ అవకాశాలు మెరుగైన సేవలుమున్సిపాలిటీ హోదా పెరగడం వల్ల పట్టణానికి చేకూరే ప్రయోజనాలను కమిషనర్ తెలిపారు స్పెషల్ గ్రేడ్ హోదాతో పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులుమంజూరవుతాయి.మున్సిపాలిటీలో సిబ్బంది సంఖ్య పెరగనుంది, తద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.అదనపు సిబ్బంది అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు మున్సిపల్ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయని ఆయన వెల్లడించారు.అభివృద్ధి పథంలో పట్టణంఈ మార్పుతో చిలకలూరిపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, పారిశుధ్యం, డ్రైనేజీ మరియు తాగునీటి సరఫరా వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు కనిపిస్తాయని కమిషనర్ పి శ్రీహరి బాబు తెలిపారు.

## జిల్లా కోర్టుల అంశంపై 'మండలి'లో ప్రసంగించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: శాసన మండలిలో ఎమ్మెల్సీ మర్రిరాజశేఖర్ జిల్లా కోర్టుల వ్యవస్థపై ప్రాముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించారు.ప్రస్తుతం రాష్ట్రంలో 28 జిల్లాలు ఏర్పాటు చేయబడినప్పటికీ, కొన్ని జిల్లాల్లో ప్రిన్సిపల్ జిల్లా కోర్టులు ఇంకా పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనే కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



ఉదాహరణకు, పల్నాడు జిల్లా పరిధిలోని నరసరావుపేట లో జిల్లా కోర్టు పనిచేస్తున్నప్పటికీ, ప్రిన్సిపల్ కోర్టు మాత్రం ఉమ్మడి జిల్లా కేంద్రమైన గుంటూరు లో కొనసాగుతోందని వివరించారు.ఈ కారణంగా పల్నాడు జిల్లాకు చెందిన న్యాయవాదులు మరియు ప్రజలు మొదట గుంటూరుకు వెళ్లి కేసులు ఫైల్ చేసి, అక్కడి నుంచి ఫైళ్లను నరసరావుపేటకు ట్రాన్స్ ఫర్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. దీని వల్ల సమయం, ఖర్చు మరియు శ్రమ పరంగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు, ఆయా జిల్లాల్లో పనిచేస్తున్న జిల్లా కోర్టులను ప్రిన్సిపల్ జిల్లా కోర్టులుగా ప్రకటించేందుకు హైకోర్టుకు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని మండలి చైర్మన్‌ను కోరారు.

## పేట అభివృద్ధి ప్రదాత 'ప్రత్తిపాటి'

### -అభివృద్ధి కాముకుడైన ఆ నాయకుడి వెంటే నా జీవితాంతం నడుస్తా: మునిసిపల్ చైర్మన్ రఫాని

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణాన్ని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేసిన కృషి వెలకట్టలేనిదని మున్సిపల్ చైర్మన్ రఫాని కొనియాడారు. పట్టణ అభివృద్ధిపై ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే నేడు చిలకలూరిపేట ముఖచిత్రం మారుతోందని పేర్కొన్నారు.మున్సిపాలిటీతో కొత్త కళ..మెరుగైన



వసతులుఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మీడియా సమావేశంలో మాట్లాడుతూ, స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా వల్ల పట్టణంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలు చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో పట్టణాన్ని మరింత సుందరంగా తీ ర్చి ది ద్దు తా మ ని చెప్పారు.అభివృద్ధి పనుల జోరు: పట్టణంలో జరుగుతున్న పలు కీలక ప్రాజెక్టుల గురించి చైర్మన్ రఫానిటిట్కో షాపింగ్ కాంప్లెక్స్ సుమారు 3 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌కు తన హయాంలోనే శంకుస్థాపన జరగడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ఆటోనగర్, విళిగి సెంటర్లలో అత్యాధునిక షాపుల నిర్మాణం, అలాగే నూతన చేపల మార్కెట్ నిర్మాణం పట్టణ అభివృద్ధికి నిదర్శనాలని సుగాలి కాలనీలో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వం చిలకలూరిపేటకు ఒక వరం. అభివృద్ధి కాముకుడైన ఆ నాయకుడి వెంటే నా జీవితాంతం నడుస్తాను చైర్మన్ రఫానిపట్టణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలోచిలకలూరిపేటను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ మేళా

చిలకలూరిపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తోంది. దీనిలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజి రావు, మోడరన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ సి.హెచ్ మహేష్ పేర్కొన్నారు. బుధవారం మోడరన్ డిగ్రీ కళాశాల, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ నిర్వహించారు. . ఈ జాబ్ డ్రైవ్ కు 3 కంపెనీలు హాజరు కాగా 316 మంది హాజరుఅయ్యారు అందులో 75 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారని తెలియజేసారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిధి, మోడరన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ సి.హెచ్ మహేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ జాబ్ మేళా ను చిలకలూరిపేటలో నిర్వహించడం చాలా సంతోషకరం అని తెలియజేశారు మరియు నియామక పత్రలు అందుకున్న యువతకు అభినందలు తెలుపుతూ వారిని మరెన్ని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియచెసారు. ఈ కార్యక్రమమునకు మోడరన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుభాని . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది జిల్లా ప్లేస్మెంట్ అధికారి యం. రవీంద్ర నాయక్, చిలకలూరిపేట స్కిల్ హబ్ కోఆర్డినేటర్ అనుష , అతోట. రమ్యా , కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు మరియు కళాశాల సిబ్బంది కృష్ణ తెజవతి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేతపై వైకాపా నేతల దాష్టీకం: గొడ్డళ్లు, రాడ్లతో దాడి

గురజాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : టీడీపీ సీనియర్ నేతపై వైసీపీ నేతలు దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని పులిపాడు వద్ద బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని తేలుకుట్ల గ్రామానికి చెందిన టీడీపీ మండల మాజీ ఉపాధ్యక్షుడు, బీసీ నేత బత్తుల ఏడుకొండలు బుధవారం సాయంత్రం పట్టణంలోని మిర్చి యాడ్‌లో పనులు ముగించుకొని తిరిగి ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామమైన తేలుకుట్ల బయలుదేరాడు. పులిపాడు గ్రామం దాటిన తరువాత బీసీ నగర్ వద్ద వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు కాపు కాచి ద్విచక్ర వాహనాన్ని నిలిపి గొడ్డళ్లు, రాడ్లతో దాడి చేశారు.



సమీప పొలాల్లోని రైతులు కేకలు వేస్తూ రావడంతో వైసీపీ నేతలు అక్కడి నుంచి పరారయ్యారు. వైసీపీ నేతల దాడిలో ఏడుకొండలు రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికులు 108 వాహనంలో గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు రిఫర్ చేశారు. ఏడుకొండలు ఫిర్యాదు మేరకు గురజాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రజాస్వామ్యంలో దాడులు సరైంది కాదు: నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ కాంతారావు



ప్రజాస్వామ్యంలో దాడులు సరైంది కాదని నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని ఏడుకొండలను పరామర్శించి విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నేతలు అధికారంలోకి కోల్పోయినప్పటికీ దుర్మార్గపు చర్యలు మానుకోవడం లేదన్నారు. గురజాల మాజీ శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలు శాంతి కావాలని కోరుకుంటున్నారన్నారు. శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు హత్యా రాజకీయాలు లేకుండా ప్రయత్నిస్తుంటే వైసీపీ నేతలు హత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పోటు నాగేశ్వరరావు, నేలవెల్లి బొల్లయ్య, నవులూరి శ్రీరామమూర్తి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు

యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ మరియు 9వ తరగతులకు చెందిన 40 మంది విద్యార్థులు



బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సమావే శాలను వీక్షించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశంతో విద్యార్థులు అమరావతిలోని వెలగపూడి శాసనసభ ప్రాంగ ణాన్ని సందర్శించి, అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అవకాశం కలిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనతో కలిసి ఫోటోలు దిగారు.అలాగే శాసనసభ కార్యక్రమాలు మరియు ప్రజాస్వామ్య విధానాలపై విద్యార్థులు అవగాహన పొందారు.

## విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేత

యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పిల్లలకు జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభను కనపర్చిన పిల్లలకు ప్రోత్సాహకరంగా బేస్ బాల్ మెటీరియల్ కిట్టును నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు పిల్లలకు బుధవారం



అందజేసారు. స్కూలు ప్రధానో పాధ్యాయులు మరియు పిఈటి ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తపరిచినారు. చెవి ముక్కు గొంతు మరియు దంత సంరక్షణ పై అవగాహన కార్యక్రమము నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణ కుమారి మండలంలోని ఎంపీ పీఎస్ లు 40, తిమ్మాపురం ఎంపీ పీఎస్ (ఎల్ ఈ )తో అవగాహనతో సంపూర్ణమైనది. ఈ యొక్క కార్యక్రమంలో నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు, ఉప అధ్యక్షుడు వై. ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ప్రతిక్షణం..దైవ చింతనం'

యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : పవిత్రరంజాన్ ఉపవాసాలు ప్రారంభమయ్యాయి. ఇస్లాంనాలుగో మూలస్తంభం ఉపవాసం. ఉపవాసాల్లో శుక్రవారం దీక్షలకు ప్రత్యేకత ఉంటుంది. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు రోజా(ఉపవాసదీక్ష) పాటిస్తారు. ప్రార్థనలతో గడుపుతారు. అధ్యాత్మికత, సేవాభావం, దయాగుణం పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల లక్ష్యమని ఖురాన్ చెబుతోంది.

..రంజాన్ అనేది ఒక మాసం పేరు. ఉర్దూలో రంజ్ అనగా దహించేదని, అన్ అంటే నెల అని అర్థం. మనుషులు పాపాలన్నీ ఉపవాసాలతో, దానాలతో దహిస్తాయి కనుక రంజాన్ అనే పేరు వచ్చింది. ఈ మాసంలోనే పవిత్ర గ్రంథం ఖురాన్ అవిర్భంచినట్టు నానుడి. రంజాన్‌లో ఖురాన్ పఠిస్తే మరింత పుణ్యం చేకూరుతుందని మత పెద్దలు చెబుతారు.

..రంజాన్ తనువు, మనసును అదుపులో ఉంచు కుంటూ ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. కోర్కెలన్నీ త్యజించి దైవచింతనకే ప్రాముఖ్యమిస్తారు.



ఈ నెలలో దాన కార్యాలు ఎక్కుగా చేస్తారు. ప్రత్యేక ప్రార్థనలు, అధ్యాత్మిక పుణ్య కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. ఈ నెలలో ప్రతి దైవకార్యానికి ప్రత్యేకత ఉంటుంది. రంజాన్ చేసే నమాజ్, దానం, ఇతర మంచి కార్యాలవల్ల సాధారణ రోజుల కంటే 70 రెట్లు అధిక పుణ్యం చేకూరుతుందని ఖురాన్‌లో పేర్కొన్నట్లు మతపెద్దలు చెబుతారు. మసీదుల్లోనే నమాజ్ చేస్తే ఎక్కువ పుణ్య ముంటుందని ప్రతీతి. ఈ మాసంలో మసీదులన్నీ కిటకిటలాడతాయి. పెద్దలతో పాటు పిల్లలు కూడా ఉపవాసదీక్షలు చేయడం విశేషం.

**ఉపవాసాలు మూడు భాగాలు :** రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు సూర్యోదయం(సహర్) నుంచి స్యూర్యాస్తమయం(ఇఫ్తార్)వరకూ ఉపవాసముంటారు. 30 రోజుల పాటు కొనసాగే ఈ ఉపవాసాలను మూడు భాగాలుగా విభజించారు. మొదటి పది రోజులను రెహమత్(దేవుడి వరం) అని, రెండో పది రోజులను ఫిరత్ (పాపవిమోచన) అని, మూడవ పది రోజుల్లో దీక్ష చేయడం వల్ల నరకం నుంచి విముక్తి లభిస్తుందని ఖురాన్ చెబుతోంది. నెలంతా ముస్లింలు రోజూ (ఉపవాస దీక్ష) చేపట్టిన అనంతరం రంజాన్ పండగ చేసుకుంటారు. ఇందులో భాగంగా నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉండేందుకు మిస్వాక్ (ఓ రకం చెట్టు బెరడు)తో పళ్లు శుభ్ర పరచుకుంటారు. రోజంతా అల్లాహ్ నామాన్ని జనించేందుకు తస్బీ (జపమాల) ఈ నెలలో మరింత ఎక్కువగా వినియోగిస్తారు.

**దీక్ష :** రోజా(ఉపవాసదీక్ష) అచరించేందుకు తెల్లవారుజామున 3 గంటలకు మేల్కొని స్నానమాచరించి " సహర్'కు సిద్ధమవుతారు. ఇందులో భాగంగా వంటలు చేసి, 4 గంటల్లోగా భోజనాలు పూర్తిచేస్తారు.

**ఫజర్ :** తెల్లవారుజామున 4.30 నుండి 5 గంటల లోపు(సూర్యోదయం) చేసే నమాజ్. అనంతరం ఖురాన్ పఠిస్తారు. కార్య క్రమాలు చేసుకుంటారు. వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్దులు ఇతరత్రా రంగాలకు చెందిన వారు తమ పనుల్లో నిమగ్నవుతారు.

**జొహర్ :** మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటన్నరలోపు చేపట్టే నమాజ్. నమాజ్ పూర్తయిన తర్వాత ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పఠనంతో సాయంత్రం వరకు గడుపుతారు. గృహిణులు నమాజ్ తరువాత ఖురాన్ పఠనం అనంతరం ఇఫ్తార్ వంకాలు, రాత్రి భోజనాల తయారీలో నిమగ్నమవుతారు.

**అసర్ :** సాయంత్రం 4నుంచి5 గంటల లోపు చేపట్టే నమాజ్. సంధ్యా సమయానికి ముందు చేపట్టే అసర్, తెల్లవారుజామున ఫజర్ నమాజ్‌లు చేపడితే మరింత పుణ్యం ఉంటుందని ప్రతీతి, ఇందుకోసం అయా వేళల్లో ఎక్కువ సేపు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. నమాజ్ ముగిసిన తర్వాత మసీదులు, ఇళ్లల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు చేస్తారు.

**సూర్యాస్తమయం..**

**ఇఫ్తార్ :** సాయంత్రం 6.50 గంటల తర్వాత(అయా ప్రాంతంలో సూర్యాస్తమయ సమయాన్ని బట్టి) ఇఫ్తార్ నిర్వహిస్తారు. రంజాన్‌లో ఉపవాసం చేపట్టిన వారు దీక్ష విరమణ చేసే సమయాన్ని ఇఫ్తార్ అంటారు. ఈ సమయంలో పలు రకాల ఫలాలు, పానీయాలు, సీ ్వట్లతో దీక్ష విరమిస్తారు. ఇందులో ఖరూజీరకానికి మొదటి ప్రాధన్యం, ఉమ్మడి కుటుంబాలున్న ఇళ్లల్లో చిన్నా, పెద్దల సందడితో ఇఫ్తార్ విందులు పండగను తలపిస్తాయి. మసీదుల్లో గోధమనూకతో చేసిన జావను అందజేస్తారు. శరీరానికి తక్షణ శక్తినిస్తుందని, జీర్ణక్రియకు ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతారు. సుమారు పావుగంలో ఇఫ్తార్ పూర్తి చేస్తారు.

**ఇషా :** రాత్రి 8.30 గంటల తర్వాత చేపట్టే నమాజ్. అనంతరం రంజాన్‌లో నిర్వహించే ప్రత్యేక "తరావీ" నమాజ్‌కు సిద్ధమవుతారు. ఖురాన్ గ్రంథంలో(30 అధ్యాయాలు) ఒక్కోరోజు ఒక్కో అధ్యాం తో చేపట్టే నమాజ్. ఇసా నమాజ్ తర్వాత చేసే ఈ నమాజ్‌తో చాలా పుణ్యం చేకూరుతుందని ఖురాన్‌లో పేర్కొన్నట్టు మత పెద్దలు చెబుతారు. సుమారు గంట నుంచి గంటన్నర పాటు నమాజ్ ఉంటుంది. ఇలా రంజాన్ మాసంలో రోజంతా ముస్లింలు దైవ చింతన కార్యక్రమాలతో నిమగ్నమైన ఉంటారు.

బాపట్ల జిల్లా వార్త



## జీవకోటికి తాగునీరు ఎంతో అవసరం

**నిజాంపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** భూమి మీద నివశిస్తున్న జీవకోటికి నీరు ప్రాణాధారమని తెలుగుయువత రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు కొలసానిరాము అన్నారు. బుధవారం మండలంలోని కూచినపూడిలో రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన నీటిని తాగితే ఎలాంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగునీరు అవసరమని తెలిపారు. పరిశుభ్రమైన తాగునీటి సరఫరా కోసం రక్షిత మంచినీటి సరఫరా పథకం ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో గుర్విందపల్లి రామారావు, కొలసాని శ్రీనివాసు, నల్లపాటి ఎల్లయ్య, కొలసాని ప్రభాకర్, పులగం దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలను బడిలో చేర్పించాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి చదువుకునేలా చూడాలని నక్షత్రనగర్ జడ్‌పి హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు సమ్మెట నాగబాబు కోరారు. స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలోభాగంగా బుధవారం పరిసర ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలను కలిసి కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , అంగన్‌వాడీ కార్యకర్త వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## సూర్య ఘర్ లక్ష్య సాధనలో జిల్లాను నెంబర్ వన్ చేయాలి

**బాపట్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిఎం సూర్య ఘర్‌ఖి యూనిట్ల స్థాపనలో బాపట్ల జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సౌర విద్యుత్ ద్వారా ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.జిల్లాకు కేటాయించిన 24,620 యూనిట్ల లక్ష్యాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు అలసత్వం వీడి క్షేత్రస్థాయిలో పురోగతి చూపాలని హెచ్చరించారు.జిల్లాలో రైతుల ప్రయోజనాల కోసం మంజూరైన 45 గోదాముల్లో ఇప్పటివరకు 20 మాత్రమే పూర్తయ్యాయన్నారు. మరో 15 నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా, మిగిలిన వాటికి స్థల సమస్య ఉండటంపై ఆయన ఆరా తీశారు.



స్థలాలు అందుబాటులో లేని చోట ప్రత్యామ్నాయంగా సమీప గ్రామాలను ఎంపిక చేయాలని సూచించారు. సహకార, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు మేలు చేకూర్చాలన్నారు. జిల్లా మినరల్ ఫండ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు.ముఖ్యంగా వేటపాలెం, చిన్నగంజాం మండలాల్లో జరుగుతున్న పైపులైన్ పనులను ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు. నిజాంపట్నం నిర్మల్ నగర్‌లో రూ.1.20 కోట్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి. చిన్నగంజాంలో రూ.2 కోట్ల రహదారి పనులు ఏప్రిల్ లోగా పూర్తి కావాలన్నారు. తాతావారిపాలెం రహదారి పనులను (రూ.3.22 కోట్లు) మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు.

**డీఈపై కలెక్టర్ ఆగ్రహం..**

మహిళా శిశు సంక్షేమ శాఖ పనులపై సమీక్ష సందర్భంగా కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రూ.29 లక్షలతో మంజూరైన సఖికేంద్రం పనులు ఆరు నెలలైనా ప్రారంభం కాకపోవడంపై సంబంధిత డీఈని మందలించారు. బాలసదన్ భవనాన్ని మార్చి 15 నాటికి, శిశు గృహ మరమ్మతులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 73 అంగన్‌వాడీ భవ నాలను త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో సీపీఓ షాలేము రాజు, విద్యుత్ శాఖ ఎస్‌ఈ ఆంజనేయులు, గనుల శాఖ అధికారి ఫణి కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈ అనంతరాజు, ఆర్ అండ్ బి డీఈ అరుణకుమారి, ఐసీడీఎస్ పీడీ రాధామాధవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సంక్షేమం పట్టని ప్రభుత్వం : సిహెచ్ మణిలాల్

**రేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మహిళా పక్షపాతి అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వంలో కూడా అంగన్‌వాడీ వర్కర్ల,హెల్పర్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదని బాపట్ల జిల్లా సిఐటియు కోశాధికారి సిహెచ్.మణిలాల్ ఆందోళన వ్యక్తం చేశారు .బుధవారం పట్టణంలోని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్‌వాడీ వర్కర్ల,హెల్పర్ల రిలే నిరాహార దీక్షలు రెండో రోజుతో ముగిశాయి.ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కిన అంగన్‌వాడీ మహిళలు నిరాహార దీక్షలు చేపట్టడం అనివార్యమైందన్నారు.శాసన సభా సమావేశాలలో రూ.3 లక్షల 32 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ అంగన్‌వాడీ వర్కర్ల,హెల్పర్ల వేతనాల పెంపుకు సంబంధించి ఎటువంటి ప్రకటన చేయనందునే ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన వెల్లడించారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున కొంతకాలం ఆగాలని ప్రభుత్వం చెబుతున్నదని అప్పటి వరకూ అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు ఏ విధంగా మనుగడ సాధిస్తారని మణిలాల్ ప్రశ్నించారు.డబ్బుతో అవసరంలేని డిమాండ్లను కూడా పరిష్కరించడం లేదని చెప్పారు.వేసవి కాలంలో నెల రోజులు సెలవులు,నాణ్యమైన ఆహారం అందజేయడం,అంగన్ వాడీ కేంద్రాలకు బడ్జెట్ కేటాయింపు వ్యవహారాలకు పరిష్కారం లేదన్నారు.హెల్పర్ల పదోన్నతి ఉత్తర్వు ఉన్నప్పటికీ అమలు చేయడంలేదని ఆయన తెలిపారు.కొన్ని ప్రాంతాలలో రాజకీయ పార్టీల నాయకుల వేధింపులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.60 సంవత్సరాలు దాటిన హెల్పర్లు అనారోగ్యంతో చనిపోతున్నారన్నారు.గత మార్చి 8వ తేదీ గ్రాట్యూటీ చెల్లింపులకు జీఓ విడుదల చేశామని చెప్పిన ప్రభుత్వం అంగన్‌వాడీ హెల్పర్లు,వర్కర్లు సర్వీసు మధ్యలో చనిపోతే డబ్బులు రావని చెప్పడం శోచనీయమన్నారు.మట్టి ఖర్చుల కోసం జీవో జారీ చేసినప్పటికీ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని మణిలాల్ చెప్పారు. అంగన్‌వాడీలకు పోరాటాలు కొత్తేమీ కాదని ఏ ప్రభుత్వమైనా గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించకుంటే మరో చారిత్రాత్మకమైన పోరాటానికి అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు సిద్ధమవుతారని ఆయన హెచ్చరించారు.యువగళం,ప్రశ్నిస్తానే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వైఎస్ఆర్ పార్టీ పోవాలని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు,నారా లోకేష్,పవన్ కళ్యాణ్‌లు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సంక్షేమాన్ని విస్మరించడం విచారకరమన్నారు.డబ్బుల సమస్య ఉందన్నప్పుడు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కార్యక్రమానికి ఒక్క రోజులోనే రూ.300 కోట్లు ప్రజల సొమ్ము ఏవిధంగా ఖర్చుచేశారని ఆయన ప్రశ్నించారు.ఈ నిధులను అంగన్‌వాడీల వేతనాలకు కేటాయించి ఉంటే సమస్యలకు పరిష్కారం లభించి ఉండేదన్నారు.మార్చి 2వ తేదీ విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమంలో అంగన్‌వాడీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అంగన్‌వాడీల ఆందోళనకు యుటిఎఫ్ జిల్లా నాయకులు కె.శాంతారావు, ఎం.వి.సుబ్రహ్మణ్యం మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ,ఎస్.నిర్మల జ్యోతి,ఎన్.కృష్ణకుమారి, డి.జ్యోతి పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**బాపట్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. తెలిపారు. బుధవారం బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష గదులను పరిశీలించిన కలెక్టర్, అభ్యర్థులకు కల్పించిన వసతులు, గదుల వెలుపల ఏర్పాటు చేసిన భద్రతా చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూజిల్లావ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. బాపట్ల కేంద్రంలో మొత్తం 295 మంది విద్యార్థులకు గాను ఐదుగురు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ బి. తిలక్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సాధారణ ఇంటర్ విద్యార్థులతో పాటు ఓపెన్ స్కూల్ అభ్యర్థులకు కూడా అదే కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులపై ప్రత్యేక నిఘా ఉంచామని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహశీల్దార్ షాలీమా తదితర అధికారులు ఉన్నారు.

## పోలాండ్ యువతితో రేపల్లె యువకుడి ప్రేమ వివాహం

**రేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కాట్రగడ్డ శ్రీపతి,పద్మ దంపతుల కుమారుడు జగదీష్ యూరప్ ఖండంలోని పోలాండ్ దేశంలో సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ఆ దేశానికి చెందిన సహ



ఉద్యోగి లీనా అనే యువతిని ప్రేమించాడు. ఇరువురి కుటుంబ సభ్యుల అంగీకారంతో బుధవారం రేపల్లె పట్టణంలోని వీరవల్లి కోటయ్య పంక్షన్ హాలులో హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. భారత్,పోలాండ్ దేశాలకు చెందిన జగదీష్,లీనా దంపతులను పలువురు ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, టి.ఏడుకొండలు, కె.రాము, ఎం.తేజ్‌కుమార్, డి.ధరణికుమార్, కిషోర్, ఎ.శివశంకర్, రేపల్లె సిటీ కేబుల్ ఎండి ఎం.సాంబశివరావు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

**రేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తీర్ణత సాధించాలని రేపల్లె మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని పురపాలక ఉన్నత పాఠశాలలో 75 మంది



10వ తరగతి విద్యార్థులకు రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో దాతలు సమకూర్చిన పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటికి రెండుసార్లు రివిజన్ చేసుకుని మంచి మార్కులు సాధించేందుకు విద్యార్థులు సిద్ధంకావాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, పట్టణానికి మంచిపేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి యడ్లపల్లి కిషోర్‌బాబు, అధ్యక్షుడు బి.వి.మోహనరావు, నటరాజ్, కె.వెంకటేశ్వరరావు, జి.నాంచారయ్య, కె.ఆనందరావు, ఎన్.సాయికృష్ణమాచార్యులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చి 15న అక్షరాంధ్ర మహా పరీక్ష

**బాపట్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా చేపట్టిన ఉల్లాస్‌అక్షరాంధ్ర కార్యక్రమం కీలక దశకు చేరుకుంది. అక్షరాంధ్ర కార్యక్రమంలో చదువు నేర్చుకున్న లబ్ధిదారుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు మార్చి 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. బుధవారం అమరావతి నుంచి విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ పి.రంజిత్ బాషా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన శశిధర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో గత నవంబర్ నుంచి అక్షరాంధ్ర కార్యక్రమం అమలవుతోందన్నారు. మార్చి 15న ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు పరీక్ష జరుగు తుంది. లబ్ధిదారులు తమకు వీలైన సమయంలో పరీక్షా కేంద్రానికి రావచ్చు. పరీక్షా సమయం 3 గంటలు. లబ్ధిదారుల సౌకర్యార్థం వారి సొంత గ్రామాల్లోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఈ



పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ జాతీయ సార్వత్రిక విద్యాసంస్థ సంయుక్తంగా అధికారిక ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాయి.

**ఈ నెల 28న ప్రీ ఫైనల్**

ప్రధాన పరీక్షకు ముందు లబ్ధిదారులను సన్నద్ధం చేసేందుకు ఈనెల 28వ తేదీన ఖిప్రీ ఫైనల్‌ఖి పరీక్ష నిర్వహిస్తున్నట్లు కోన శశిధర్ ప్రకటించారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళలందరూ ఈ పరీక్షకు హాజరై తమ పురోగతిని పరీక్షించుకోవాలని సూచించారు. మార్చి 15న జరిగే తుది పరీక్షలో జిల్లాలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి మధుసూదన్ రావు, డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, ఐసీడీఎస్ పీడీ రాధా మాధవి, బాపట్ల డీఎల్‌డీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మధ్యంతర భృతి ప్రకటనకు డిమాండ్

**రేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 12వ పిఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను తక్షణమే నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎపిటిఎఫ్ బాపట్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి.సోషలిజం డిమాండ్ చేశారు. బుధవారం ఎపిటిఎఫ్ రేపల్లె జోన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ నెల 26వ తేదీ రేపల్లె, బాపట్ల, చీరాల పాత తాలూకా కేంద్రాలలో, 27వ తేదీ అద్దంకి, మార్టూరు పాత తాలూకా కేంద్రాలలో జరిగే ధర్నా కార్యక్రమాలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులుకు యాప్స్ భారాన్ని, ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో 2వ పోస్టును మంజూరు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయుల పని భారం వారానికి 32 పిరియడ్లుగా గరిష్టంగా



ఉండేలా చూడాలని సూచించారు. మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులకు సర్వీస్ నిబంధనలను రూపొందించాలన్నారు. పెండింగ్‌లోని 4 డిఎలను, ఆర్థిక బకాయిలను, ఉద్యోగ విరమణ ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని సోషలిజం కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

**రేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం.సుచిత్ర బుధవారం తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉప్పూడి, తుమ్మల, నల్లూరివారిపాలెం, రాజులచెరువు, పెదమట్ల పూడి(ఓపెన్ కేటగిరి), బొందలగరువు(బిసి–బి), రేపల్లె 1వ వార్డు(బిసి–ఇ), ఉప్పూడి పల్లెపాలెం(బిసి–ఎ), నల్లూరు సౌత్, ఊలుపాలెం(ఎస్సీ) అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీలు ఉన్నట్లు ఆమె వివరించారు.



## బాపట్లలో గంజాయి రహిత జిల్లా కోసం ఈగల్ టీమ్ వినూత్న ప్రచారం

**బాపట్ల. ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ నడుం బిగించింది. జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్. ఈగల్ చీఫ్ శ్రీ ఆకె రవికృష్ణ, ఐపీఎస్ ఆదేశాల మేరకు



బుధవారం బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆటోలే ప్రచార రథాలుబాపట్ల ఇన్చార్జి డీఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు వినూత్నంగా స్పందించారు. ప్రజల్లోకి ఈ సందేశాన్ని బలంగా తీసుకెళ్లేందుకు "నషా ముక్త్ భారత్ అభియాన్" పోస్టర్లు, పాంప్లెట్లను పట్టణంలోని ఆటోలకు అంటించారు. ప్రయాణికులు, యువత గంజాయి అలవాటు వల్ల కలిగే అనర్థాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ఎస్హెచ్ఓ రాంబాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య పరమైన సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత తమ బంగారు భవిష్యత్తును మత్తుకు బలి చేయవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల టౌన్ ఎస్ఐ విజయకుమార్, ఈగల్ టీమ్ సభ్యులు, పట్టణ పోలీస్ సిబ్బంది మరియు ట్రాఫిక్ విభాగం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్యకర్తల, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని పల్లపట్ల సిడిపిఓ అనసూయ కోరారు. బుధవారం ఆమె మాట్లాడుతూ పల్లపట్లలోని సమగ్ర శిశు అభివృద్ధి సేవాపథకం పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్త 1(జనరల్, బలుసులపాలెం, చెరుకుపల్లి), ఆయలు పోస్టులు చెరుకుపల్లి మండలం పొన్నపల్లిలో 1 జనరల్, నిజాంపట్నం మండలంలో పిల్లలవారిపాలెం (జనరల్), హారిస్‌పేట బిసిబి, ప్రజుం ఎస్టి కాలనీ ఎస్టిలకు రిజర్వ్ చేశారన్నారు. మార్చి నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## 27న జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**పెదనందిపాడు, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త)** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ కల్పన మరియు వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ(సీడాప్) ఆధ్వర్యంలో 27 న. శుక్రవారం జాబ్ మేళా గుంటూరులోని డిఆర్డిఏ వెలుగు ఆఫీస్ నందు జరుగుతుందని పెదనందిపాడు ఏపీఎం ఎం సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గుంటూరు జిల్లాలోని యువతి యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనటానికి అర్హులని తెలిపారు. ఇంటర్మీడియట్ నుంచి గ్రాడ్యుయేషన్ చదువుకున్న విద్యార్థులు, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసు గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వేతనం 15 వేల నుండి 17వేల వరకు ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు జెసిఓ కే వీరాస్వామి ఫోన్ నెంబర్: 7286962778ను సంప్రదించాలని తెలియజేశారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్సు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో శుక్రవారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.



## కంపోస్ట్ యార్డ్ పరిశీలించిన ప్రాంతీయ సంచాలకులు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 25(ప్రభాతవార్త):** పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో ఉన్న పురపాలక సంఘ కంపోస్ట్ యార్డును బుధవారం పురపాలకశాఖ ప్రాంతీయ సంచాలకులు సూర్యదేవర హరికృష్ణ పరిశీలించారు. పట్టణ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం. ఏసుబాబు తో కలిసి కంపోస్ట్ యార్డ్ లో జరుగుతున్న వర్మి కంపోస్ట్, బయో కంపోస్ట్, కోకోనట్ ఫైబర్ మిషన్ పనితీరును అదేవిధంగా కుక్కల షెడ్డు నిర్వహణను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



అదేవిధంగా కంపోస్ట్ యార్డ్ లోని బయో ప్లాంట్ ను వాడుకలోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణను, ఎంహెచ్ఓ ఏసుబాబుని అడిగి తెలుసుకున్నారు. పట్టణ పారిశుద్ధ్య నిర్వహణలో మరియు చెత్త తరలింపు, కాలువల్లో పూడికలు తొలగింపు, పనితీరును తెలుసుకొని అభినందించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో రాష్ట్రంలో ప్రథమస్థానం సాధించాలని ఆయన సూచించారు.

## భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్‌గా ప్రసాద్‌బాబు

**భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఎట్టకేలకు గత 8 నెలల నుంచి ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ సేవలతో సతమతమవుతున్న భట్టి ప్రోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పూర్తి స్థాయి సబ్ రిజిస్ట్రార్‌ను నియమించారు. ఐజి కార్యాలయం నుంచి బదిలీపై భట్టి ప్రోలు సబ్ రిజిస్ట్రార్‌గా వై.ప్రసాద్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులకు మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. భట్టి ప్రోలు మండలంలోని కక్షిదారులే కాకుండా చెరుకుపల్లి, వేమూరు, నగరం మండలాల్లోని కక్షిదారులు తమ రిజిస్ట్రేషన్ పనులు పూర్తిచేసుకునేందుకు సహకరిస్తామని ఆయన తెలిపారు.



## విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

**భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** భట్టిప్రోలు తమ్మన మల్లిఖార్జునరావు ఉన్నతపాఠశాలలో బుధవారం వ్యవస్థాపకుల 82వ సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్య, క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులకు నగదు



ప్రోత్సా హక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, రిటైర్డ్ డిఎస్పీ మక్బూల్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చందులూరి రామకోటేశ్వరరావు, అధ్యాపకురాలు జైనుల్ అరబ్, భట్టిప్రోలు ఉప సర్పంచ్ బి.రామప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు వి.కోటేశ్వరమ్మ, అల్లా బక్షు, చెన్నా వెంకట ఉమావ ుహేశ్వరరావు, పునుగుపాటి శివనాగేశ్వరరావు, అందె వెంకట సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి బదిలీ

**రేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రేపల్లె ఆర్డీవో నేలపు రామలక్ష్మిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి పోస్టింగ్ కోసం ప్రభుత్వ కార్యదర్శికి నివేదించాలని ఉత్తర్వులో సూచించారు. 2018 సంవత్సరం గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలపై హైకోర్టు సిట్ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో 26 మంది ఆర్డీవోలను ప్రాధాన్యత లేని పోస్టులకు బదిలీ చేయాలనే హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



## పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళనకరం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** రాజమహేంద్రవరంలో కల్తీపాలు తాగి 5గురు మరణించడం బాధాకరమని ఇప్పటికే ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా 8మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రులల్లో కొట్టుమిట్టాడు తుండడం ఆందోళనకరమని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. ఒకప్పుడు పాలల్లో నీరు కలపడమే పెద్దనేరంగా భావించేవారని, ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీదందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## రేపల్లెకు జీవనోపాధి ప్రాజెక్టు

**రేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రేపల్లె నియోజకవర్గంలో జీవనోపాధి మెరుగుదలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యల గురించి బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రధానంగా తాటిబెల్లం, ఎండు చేపలు, పండ్లు తదితర ఎగుమతులను స్వయం సహాయక బృందాల ద్వారా పంపేందుకు ప్రణాళికలను రూపొందించేందుకు చర్చించారు. రేపల్లె నియోజకవర్గం నుంచి పైలెట్ ప్రాజెక్టు అమలు చేసేందుకు నిర్ణయించారు. సాధికార్ సంస్థ నేతృత్వంలో ప్రణాళికను అమలు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల ఎపిఎంలు, సిసిలు పాల్గొన్నారు.



9 GNT_26-2P_g5exHMNWJQEKTPR.qxd 26/Feb/26 12:11 AM Page 1



# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఏపి



ఎపిలో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర

● రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్‌గా ఎపి నిలవబోతోంది ● మైనింగ్ మాత్రమే కాకుండా వాల్యూ యాడెడ్ చైన్ అభివృద్ధి చేయాలి ● బీచ్ శాండ్ మినరల్స్ రంగంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం ● రేర్ ఎర్త్ మినరల్స్ వర్క్‌షాపులో మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ముందుకు సాగుతోందని గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాలు రాష్ట్రానికి సహజ వరమని, వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే భారీ పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ఖనిజాలను తవ్వి ఎగుమతి చేసే దశను దాటుకుని, రాష్ట్రంలోనే శుద్ధి, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి విలువ పెంపు గొలుసును నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ నోవోటెల్‌లో బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, శాశ్వత అయస్కాంతాలు, ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి కొల్లు మాట్లాడుతూ, టైటానియం, రేర్ ఎర్త్ పదార్థాలు రక్షణ, అంతరిక్ష, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు కీలకమని వివరించారు. భవిష్యత్ సాంకేతిక రంగాలన్నీ ఈ వ్యూహాత్మక ఖనిజాలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు స్పష్టమైన విధానం, వేగవంతమైన అనుమతులు, భూకేటాయింపులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారు డా.జి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ, దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ, పెట్టుబడి దారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణయాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. ఏపీఎండీసీ వైస్ ఛైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో నిపుణుల ప్యానల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేయనుంది.

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ



శ్రీకాకుళం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ భరోసా కల్పించారు. డయేరియా ప్రబలిన దమ్మలవీధి, కంద్రవీధిలోని బాధిత కుటుంబాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్‌లతో బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన మండల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు తమ సమస్యలను మంత్రికి వివరించారు. డయేరియాతో బాధపడుతున్న దమ్మలవీధి గోల్కొండ వీధికి చెందిన కెల్లి రమణమ్మను పరామర్శించి వాంతులు విరేచనాలు అవుతున్నాయా లేదా అని అడుగగా తగ్గినట్లు రమణమ్మ చెప్పారు. ఆరోగ్యం బాగుందా లేదా అని మంత్రి అడుగగా ప్రస్తుతం బాగానే ఉన్నట్లు రమణమ్మ మంత్రికి వివరించారు. వేడి చేసిన నీటిని మాత్రమే త్రాగాలని మంత్రి సూచించారు. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని, అధైర్యం పడకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కమిషనర్ సస్పెన్షన్:** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో డయేరియా ప్రబలడంతో ఒకరు మృతి చెందినట్లు అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం ఇందుకు కార్పొరేషన్ కమిషనర్ హనుమంతు కూర్మారావుపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు.

## కూతుర్ని చంపేసింది!

● తిరుపతిలో దారుణ ఘటన ● పోలీసుల విచారణలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు

తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తప్రతినిధి: వివాహేతర సంబంధం చివరకు నవమాసాలు మోసి కన్నపేగును కూడా దారుణంగా చిదిమేసింది. అల్లారుముద్దుగా ఓలలాడించి అన్నంతిని పించాల్సిన చేతులతోనే దారుణంగా హత్యచేసి ఆపై ఏమీతెలియనట్లు బుకాయించింది. అమ్మమ్మ ఫిర్యాదుతో ఈ విషాద ఘటనను తిరుపతి తూర్పుపోలీసులు తమదైన శైలిలో చేధించి వెలుగు లోకి తీసుకువచ్చారు. తూర్పు పోలీసుల వివరాల మేరకు ఆటోనగర్‌లో నివాసముంటున్న నాగ రత్నమ్మకు రంగాతో వివాహమైంది. వీరికి ఆశాలత(19) ఉంది. ఆమెకు రాజేశ్‌తో వివాహమైంది. దుర్గ రెండున్నరేళ్ళ పాప ఉంది. కొంత కాలం క్రిందట కుటుంబ కారణాలతో భర్తతో విడిపోయిన ఆశాలత తిరుపతి పోస్టల్ కాలనీలో నివసిస్తోంది. కొంతకాలం క్రిందట ఆమెకు ఏర్పేడు మండలం చెన్నంపల్లికి చెందిన రెడ్డికుమార్‌తో పరిచయం ఏర్పడింది. అది సహజీవనానికి దారితీసింది. అతనిని పెళ్లి చేసుకోవాలని ఆశాలత నిర్ణయించుకుంది. తమకు చిన్నారి అడ్డుగా ఉంటుందని, తన కొత్త జీవితానికి దుర్గ అడ్డంకిగా మారుతుందని భావించి అమానుష నిర్ణయం తీసుకుంది. ఆపై ఏమీ తెలియనట్లు ఎరిగింది. ఈ విషయం తెలుసుకున్న అమ్మమ్మ నాగరత్నమ్మ మనవరాలి గురించి ఆరా తీసింది. అయితే మనవరాలు కనబడుటలేదని నాగరత్నమ్మ ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన ఈస్ట్ పోలీసులు అనుమానంతో తల్లి ఆశాలతను అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. పోలీసుల విచారణలో కూతురిని హత్య చేసి, స్వర్ణముఖి నది సమీపంలో పాతిపెట్టినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడించింది. దీంతో ఆమెను తూర్పు పోలీసులు లోతుగా విచారణ చేశారు. కేవలం వివాహేతర సంబంధం అడ్డుకావడంతోనే కన్నకూతురిని హతమార్చిందని తేలింది. ఈ దారుణ ఘటన వెలుగుచూడటంతో సమాజంలో మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రియుడి వ్యామోహంలో పడి చిన్నారిని ప్రాణం తీసిన తల్లికి తగిన శాస్తిచేయాలని, కఠినంగా శిక్షించాలని మహిళలు డిమాండ్ చేశారు. తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, సిఐ శ్రీనివాసులు ఈ కేసును మరింతగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ విషాదఘటనకు కారణమైన రెడ్డికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## వైద్యులు మానవత దృక్పథాన్ని కలిగి ఉండాలి

### గవర్నర్ అబ్దుల్ నజీర్



వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: వైద్యులు తప్పనిసరిగా మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా, ప్రతిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడు మండలంలోని కోండ్రుపాడు గ్రామ పరిధిలో ఉన్న కాటూరి మెడికల్ కళాశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని అన్నారు. కాటూరి మెడికల్ కళాశాలను అద్భుతంగా నిర్మించారని, ఇక్కడ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మాదిరిగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. పేద, ధనిక అనే ఇద్దరు రోగులు ఉంటారని వైద్యం కోసం ధనవంతులు డబ్బు చెల్లిస్తే, పేదలు ప్రార్థనలు చేస్తారని పేర్కొన్నారు. ఏఐ అనేది వైద్య వృత్తిలోకి ప్రవేశించిందని, నైతిక విలువలు, బాధ్యతలతో ఏఐని వైద్య రంగంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. వారందరూ జీవితకాలం కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉండాలని పేర్కొన్నారు. కాటూరి మెడికల్ కళాశాలలో వేలాదిమంది వైద్యులను తయారు చేసి సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. ప్రాణం పోసేవాడు దేవుడైతే, ప్రాణాలను నిలబెట్టే వారు వైద్యులు అన్నారు. వైద్యులను దేవుళ్లతో సమానంగా పూజిస్తారని, అందుకే వైద్యో నారాయణో హరి అనే సామెత చిరస్థాయిగా నిలిచిందని తెలియజేశారు. అన్ని వృత్తుల్లో కెల్లా వైద్య వృత్తి పవిత్రమైనదని చెప్పారు. గుండె చికిత్స ఆపరేషన్ థియేటర్‌ను గవర్నర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇక్కడి క్యాథ్ ల్యాబ్ అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నందుకు మెడికల్ కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతి గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కాటూరి మెడికల్ కళాశాల యాజమాన్యం మెమొండో, శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంబీబీఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు గవర్నర్ తన చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మెడికల్ కళాశాల చైర్మన్ కాటూరి సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ స్వైర రావు, సూపరిండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్, మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ చల్లా మోహన్రావు హెచ్వోడీలు, అధ్యాపకులు, మెడిసిన్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## భక్తితో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయి

### శ్రీనందీశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ సిఎం వైఎస్ జగన్



వేంపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: భక్తి మార్గం ద్వారా శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని వైఎస్ఆర్సీపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ బుధవారం నందిపల్లిలో వెలసిన నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితుల నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. వైఎస్ జగన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని, దేవాలయాలు సంస్కృతి, సంప్రదాయల ప్రతికలని వెల్లడించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకే నిదర్శనమన్నారు. నందీశ్వరుడి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి, కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వేంపల్లె మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, నందిపల్లి సర్పంచ్ మారం సులోచనమ్మ, శ్రీనందీశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, ఇతరత్రా ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో చిక్కిన రూరల్ సిఐపై మరో కేసు

పులివెందుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రెండు లక్షలు డిమాండ్ చేసి ఎసిబి వలలో చిక్కిన పులివెందుల రూరల్ సిఐ ఎన్వీ రమణపై ఎక్సైజ్ శాఖ పోలీసు అధికారులు మరో కేసు నమోదు చేశారు. సింహాద్రిపురంలో మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ కేసుకు సంబంధించి మోటార్ బైక్ విక్రయదారుడైన అనంతపురం జిల్లా కదిరికి చెందిన వెంకట బాలాజీ కన్సల్టెన్సీ నిర్వహకుడు బ్రహ్మం వద్ద నుండి ఈనెల 23న సింహాద్రిపురం ఎస్.ఐ అనిల్ కుమార్ రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డి.ఎస్పీ సీతారామారావు ఆధ్వర్యంలో రెడ్ హ్యాండ్‌గా పట్టుకొని అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ కేసులో సి.ఐ ఎన్వీరమణ ఇంట్లో నిర్వహించిన సోదాల్లో 20 తులాల బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలు, విలువైన ఆస్తి పత్రాలు, 59 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నంద్యాలలో డూప్లెక్స్ ఇళ్లు వున్నట్లు గుర్తించారు. కీలక ఆధారాలను ఏ.సి.బి అధికారులు సేకరించారు. సిఐ ఇంట్లో నుంచి పత్రాలు తీసుకెళ్తున్న హోంగార్డును అదుపులో తీసుకున్నారు. అతని వద్ద పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సి.ఐ ఎన్వీ రమణ ఇంట్లో 59 మద్యం బాటిళ్లు లభించడంతో ఎక్సైజ్ శాఖ తరపున కేసు నమోదు చేసినట్లు పులివెందుల ఎక్సైజ్ సి.ఐ చెన్నారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామని సి.ఐ చెన్నారెడ్డి తెలిపారు.

## 'సేవ్ పునర్విక' సక్సెస్



● చికిత్సకు అవసరమైన డబ్బు వచ్చినట్లే... ఇక ఎవరూ విరాళాలు ఇవ్వొద్దు ● తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరించే చాన్స్ ● కర్నూలులో పోలీసులను కలిసిన పాప తండ్రి సురేష్

కర్నూలు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: పసిపాప ప్రాణం కాపాడే ఆపరేషన్ 'సేవ్ పునర్విక' కార్యక్రమం సక్సెస్ అయ్యింది. తెలుగు రాష్ట్రాల నుంచి విదేశాల వరకు దాతలు స్పందించారు. ఎందరో దాతలు వారికి తోచిన సహాయం అందించారు. పాప చికిత్సకు అవసరమైన డబ్బు సమకూరింది. ఆసుపత్రిలో ఉన్న చిన్నారి పునర్వికకు అవసరమైన రూ.16 కోట్ల విలువచేసే జోల్‌జెన్ స్మా ఇంజక్షన్ అందించనున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి సురేష్ కర్నూల్‌కి వచ్చారు. చికిత్సకు, విదేశాల నుంచి మందుల కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పనుల్లో అధికారులను కలిశారు. అదే క్రమంలో పోలీస్ అధికారులను కలిసి పాప చికిత్సకు సేకరించిన విరాళాలపై వివరణ ఇచ్చారు. అంతేగాక తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరిస్తుండడంతో విరాళాలు ఇవ్వడం ఆపేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రకటించినట్లు పోలీసులకు చెప్పారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమార్తె పేరు పునర్వికశ్రీ. 2025 మే 12న జన్మించింది. ఆ చిన్నారి ఆరు నెలలైనా తన శరీరాన్ని కదిలించలేకపోయేది. తల్లిదద్రులు వెంటనే కర్నూలులోని ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చిన్నారిని పరీక్షించిన డాక్టర్లు.. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని చెప్పారు. ఈ సమస్య ఉన్నవారి వెన్నెముకలోని కణాలు దెబ్బతిని కండరాల బలహీనత, క్షీణత ఉంటుంది. అందుకే ఆ పాప తన శరీరాన్ని కదిలించలేకపోయింది. ఈ వ్యాధికి సంబంధించి ఒకే ఒక్కసారి జోల్‌జెన్‌స్మా ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దాని విలువ అక్షరాలా రూ.16 కోట్లు. చిన్నారి పునర్వికశ్రీ తండ్రి సురేష్ వెల్దుర్తి కొత్తబస్టాండ్ సమీపంలో చిన్న షాపులో సెలూన్ నిర్వహించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఆ కుటుంబానికి కనీసం వైద్య ఖర్చులు కూడా పెట్టుకోలేని పరిస్థితి. ఏకంగా రూ.16 కోట్ల ఇంజక్షన్‌ను కొనుగోలు చేయడం కష్టమైన పని. పాపం ఆ చిన్నారిని ఎలా బతికించుకోవాలో తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు. సురేష్ దంపతులు పాపను బతికించుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరిని కలిసి సహాయం కోరారు. ఆమె పిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.50 లక్షలు సహాయం తెప్పించింది. మంత్రి టిజి భరత్‌ను కలిసి సాయం చేయమని కోరగా ఆయన సాయం కోసం ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. అమరావతికి వెళ్లి అధికారుల్ని కూడా కలిసి తమ బిడ్డను బతికించేందుకు సాయం చేయమని అడిగారు. అలాగే ఫండ్ రైజింగ్ కూడా చేశారు. అలా కొంత డబ్బు వచ్చింది. పునర్వికకు వచ్చిన కష్టం గురించి తెలిసి తెలుగు రాష్ట్రాలకు చెందిన సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్లు చలించిపోయారు. అందరూ కలిసి సేవ్ పునర్విక పేరుతో ఫండ్ కలెక్ట్ చేసేందుకు క్యాంపెయిన్ ప్రారంభించారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం సేవ్ పునర్విక పేరుతో హ్యాష్‌ట్యాగ్ వైరల్ అయ్యింది. పెద్ద వాళ్ల నుంచి స్కూల్ పిల్లల వరకు అందరూ తమకు తోచిన సాయం చేశారు. తన కూతురి ప్రాణాలు కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది చేస్తున్న ప్రయత్నాన్ని చూసి పునర్విక తండ్రి సురేష్ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం పాప వైద్యానికి అవసరమైన డబ్బు దాతల నుంచి వచ్చిందని సురేష్ ప్రకటించారు. కాగా సేవ్ పునర్విక పేరుతో తప్పుడు వ్యక్తులు ఫండ్ రైజింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కావున సేవ్ పునర్విక ఫండ్ రైజింగ్‌ను ఆపేయాలని తాను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశానని వివరించారు. ఏది ఏమైనా తన పాప చికిత్స కోసం సహకరించిన అందరికీ ఆయన పాదాభివందనాలు తెలియజేశారు.

## తిరుమల సమాచారం

### నకిలీ వెబ్‌సైట్లతో అప్రమత్తంగా ఉండాలి

- అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుకింగ్స్ చేయాలి



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మిక సంస్థ టిటిడి నిర్వహించే అధికారిక వెబ్‌సైట్ ద్వారానే తిరుమలలో వసతి, దర్శనం సౌకర్యం పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. తిరుమలలో గదులు ఇప్పిస్తామంటూ భక్తులను మోసం చేస్తున్న దళారులు, నకిలీ వెబ్‌సైట్లపై టిటిడి అప్రమత్తమైంది. కేరళకు చెందిన భక్తుడు సి.కె. సురేష్ బాబు తిరుమలలో "కర్ణాటక ప్రవాసి సౌధ" పేరుతో గదులు ఏర్పాటు చేస్తామని చెప్పిన వ్యక్తి చేత మోసపోయిన ఘటనపై ప్రభుత్వానికి ఫిర్యాదు అందింది. ఈ నేపథ్యంలో టిటిడి విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టింది. విచారణలో తిరుమల శ్రీవారి ఆలయ చిత్రాలు, టిటిడి పేరును అనధికారికంగా వినియోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి భక్తులను తప్పుదారి పట్టిస్తున్నట్టు గుర్తించారు. గూగుల్ సెర్చ్‌లలో ఈ నకిలీ వెబ్‌సైట్లు కనిపిస్తూ, భక్తుల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు తేలింది. దీంతో నకిలీ వెబ్‌సైట్లపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు టిటిడి ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. టిటిడి చిహ్నాలు, ఆలయ చిత్రాలను అనధికారికంగా ఉపయోగిస్తున్న వెబ్‌సైట్లపై కాపీరైట్ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరిగింది. దర్శనం, వసతి గదులు, సేవా టికెట్లను 'టిటిడి అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి.ఇన్' ద్వారానే బుకింగ్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

### 3న అన్నప్రసాద వితరణ కేంద్రాల మూసివేత



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం తిరుమల, తిరుపతి, తిరుచానూరులోని టిటిడి ఆధ్వర్యంలోని అన్నప్రసాద వితరణ కేంద్రాలను మూసివేయనున్నారు. తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్స్‌లో ఉన్న ఎస్వీ నిత్య అన్నప్రసాద భవనం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి విశ్రాంతి భవనంలోని క్యాంటీన్, అలాగే శ్రీనివాసం, విష్ణునివాసం వసతి సముదాయాల్లో భక్తులకు అందించే ఉచిత అన్నప్రసాద వితరణను తాత్కాలికంగా నిలిపివేస్తారు. అంతేగాక తిరుపతిలో ప్రభుత్వ వైద్యశాలలు, వివిధ ప్రథమ చికిత్స కేంద్రాల్లో రోగులు, వారి సంరక్షకులకు అందించే అన్నప్రసాదాలను ముందస్తుగా పంపిణీ చేయనున్నారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, ఇతర ప్రాంతాల్లో ఫుడ్‌కౌంటర్లను మూసివేసి భక్తులకు పులిహోర వితరణ చేస్తారు.

### 2నుండి ఆన్‌లైన్‌లో వస్త్రాల వేలం

తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన, పాక్షికంగా దెబ్బతిన్న (287) లాట్ల ఆర్ట్ సిల్క్ చీరలు, హాఫ్ సారీస్, సిల్క్ చీరలు ఆర్డినరీ చీరలు ఆన్‌లైన్‌లో టిటిడి వేలం వేయనుంది. మార్చి 2వ తేదీ నుండి 9 తేదీ వరకు టిటిడి ఆన్‌లైన్‌లో ఇఎ ఐడి ఎన్ఓఎస్ 25597 నుండి 25602, 25604 నుండి 25609 ద్వారా ఈ వేలం వేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ కొనుగోలు పోర్టల్‌లో రిజిస్టర్ అయిన ఆసక్తి కల్గిన బిడ్డర్లు స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు) ఎఇఇ (వేలములు), టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో 0877 2264429 / 9959988470 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

### 'వెంకటపతి విద్యా దీవెన'తో సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ



తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: పేద, వెనుకబడిన వర్గాల యువత రాష్ట్ర, కేంద్ర సివిల్ సర్వీసుల్లో ప్రవేశించేందుకు ఉచితంగా మూడు సంవత్సరాలపాటు కోచింగ్ అందించనున్న 'వెంకటపతి విద్యా దీవెన' అందరూ వినియోగించుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తూ బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిదులు భాగవతుల రవికుమార్, చెన్ను రమేష్, రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య గ్రూప్ సంస్థల గౌరవ ఛైర్మన్ డాక్టర్ పి.వి. లక్ష్మయ్య, ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మయ్య మార్గదర్శకత్వంలో సివిల్స్ పరీక్షలు రాసినట్లు సిఎండి శివశంకర్ తెలిపారు. వ్యక్తిత్వం, పేదల పట్ల ఉన్న మక్కువ, సమాజ సేవా దృక్పథాన్ని వివరించారు. కార్యక్రమంపై ఎటువంటి అపోహలు లేకుండా ఉండేందుకు అనేక ప్రశ్నలు అడిగి స్పష్టత పొందారు. డాక్టర్ లక్ష్మయ్య ప్రతీ ప్రశ్నకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం యువతీ యువకులకు కలిపి మొత్తం 200 మందికి అందించబడుతుందన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలోని పిపిఆర్ ఎడ్యుకేషన్ సిటీలో బాలురకు పరీక్ష కేంద్రంగా, బాలికలకు సిబిఆర్ ఎడ్యుకేషన్ సిటీ, కేతన కొండ విజయవాడలో పరీక్షాకేంద్రం ఉంటుందాన్నరు. బాలురు దరఖాస్తులకు మార్చి 31 తుది గడువుగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 5న జరుగుతుంది. బాలికలకు దరఖాస్తుల చివరి తేదీ మార్చి 10, ప్రవేశ పరీక్ష మార్చి 15న ఉంటుందన్నారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో చేరలేని పేద సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. నమోదుకోసం 78420 54669కు మెసేజ్ చేయాలన్నారు.

## జెఇఇ మెయిన్ బిలో ఎపి టాపర్‌గా తిరుమల విద్యార్థి హర్షాదిత్య

### తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి ఆర్క్, బి ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరులోని తిరుమల ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థి ఆంధ్రప్రదేశ్ టాపర్‌గా నిలిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. బి ప్లానింగ్ విభాగంలో పైలా హర్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఆంధ్రప్రదేశ్ టాపర్ గా నిలిచాడని, గొల్లా ప్రభవ్ తేజ 99.92 పర్సంటైల్, గన్నమనీడి వాత్సల్య 99.57 పర్సంటైల్, గెడ్డం రాజ నవీన్ తేజ 99.42 పర్సంటైల్, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ సాధించారని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
వేలము ప్రకటన
బాపట్ల జిల్లా ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని రేపల్లె, చీరాల రేంజిలలో జీడి మామిడి గింజలు మరియు తాటి ఆకు, ఈత సువ్వా 2026వ సంవత్సరానికి గాను కౌలుసకు (లీజు) నిబంధనల మేరకు 03.03.2026వ తేదీన ఉ.11.00 గం.లకు బాపట్ల అటవీశాఖ ముత్తాయపాలెం నర్సరీ నందు బహిరంగంగా వేలము వేయబడును. ఇతర వివరములకు జిల్లా అటవీశాఖాధికారి వారిని స్వయముగా గాని, తపాలా ద్వారా గాని సంప్రదించవలెను. సం/- జిల్లా అటవీశాఖాధికారి, బాపట్ల
DIPR.No.19188/CL/Advt/1/1/2022-23, తేది: 25.02.2026

# అసెంబ్లీ సమావేశాలకు బందోబస్తు పరిశీలన

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనంలో వరుసగా 11వ రోజు నిర్వహించబడుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బుధవారం క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు.అసెంబ్లీ భవనం పరిసర



ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నియంత్రణ విధానాలు, వాహనాల తనిఖీలు, సీసీటీవీ పర్యవేక్షణ బీడీ టీమ్ తనిఖీ లు తదితర అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించే వారికి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులు,అధికార అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరాదని ప్రవేశ ద్వారాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఐ.ఎస్. డబ్ల్యూ వారితో సమన్వయ తో డ్యూటీ లు నిర్వహించాలన్నారు.వీవీఐపీ, వీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకొని అసెంబ్లీ భవనం లోపలికి వెళ్లే ప్రతి ఒక్కరిని జిల్లా భద్రతా విభాగం సిబ్బంది ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అదేవిధంగా మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజీ స్కానర్లతో సమర్థవంతంగా తనిఖీ చేయాలన్నారు. వీవీఐపీ, వీఐపీల రాకపోకల మార్గాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులకు దిశానిర్దేశం చేశారు. రూట్ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, రూట్ మొబైల్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, బాంబ్ డిస్పోజల్,డాగ్ స్క్వాడ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అనుమతించిన వాహనాలను మాత్రమే నిర్ణీత సమయాల్లో ప్రవేశపెట్టాలని, పార్కింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు ముందస్తుగా తెలియజేసి, సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. సమావేశాల సమయంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా కొనసాగిస్తూ, ఎలాంటి అప్రమత్తత లోపం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా లోటస్ పాయింట్,ఉండవల్లి కేవ్స్ అప్పారావు చెక్ పోస్ట్ వెంకటపాలెం చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నార్త్ డిఎస్పీ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో గట్టిగా నిఘ ఏర్పాటు చేశారు. ప్రతి అనుమానస్పద వ్యక్తులను తనిఖీ చేసి అసెంబ్లీ వైపు శాంతి భద్రతుల సమస్య రాకుండా అప్రమత్తం ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ (ఎల్ వీ) ఏటివి రవికుమార్, తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ,ఎస్బి డీఎస్పీ ,శ్రీనివాసులు,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు 26నుంచి మార్చి 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26న అంకురారోపణ,27న శేషవాహన సేవ,28న ఉదయం హనుమత్ వాహన సేవ,సాయంత్రం గరుడ వాహనసేవ,మార్చి 1న ఉదయం గజవాహన సేవ,సాయంత్రం స్వామివారి శాంతి కళ్యాణం,2న ఉదయం సహసిన పూజ,సాయంత్రం రథోత్సవం,3న ఉదయం పూర్ణాహుతి,ధ్వజావరోహణం, అన్న సమారాధన జరుగుతాయన్నారు.ప్రతిరోజు సాయంత్రం జరిగే బ్రహ్మోత్సవాల ఉపన్యాస కార్యక్రమాల్లో పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు, సాహితీవేత్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు,హోమాలు,సామూహిక విష్ణు,లలిత, హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతాయన్నారు .సమావేశంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లేపల్లి



సత్యనారాయణ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,సూర్యదేవర వెంకటేశ్వరరావు,సహాయ కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు,పుట్టగుంట ప్రభాకరరావు,సభ్యులు యడ్లపాటి అశోకకుమార్,కన్నెగంటి బుచ్చయ్య చౌదరి,అడుసుమల్లి సుధాకర్,ఆలయ అర్చకస్వాములు,తదితరులు పాల్గొని ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షలు తప్పవు

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన,సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ డ్రైవింగ్ చేసిన చర్యలు,శిక్షలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్ పర్యవేక్షణలో,గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య తమ సిబ్బందితో కలిసి గుంటూరు నగర పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయ మూర్తులు తీర్పులు వెలువరించారు.గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంగ్ అండ్ డ్రైవ్ లో మొత్తం 10 మంది పట్టుబడ్డారు. ఒక్కొక్కరికి రూ. 7,000/ చొప్పున ముగ్గురుకి, ఒక్కొక్కరికి రూ. 5,000/ చొప్పున ఆరుగురుకి జరిమానా న్యాయస్థానం జరిమానా విధించింది.ఒక వ్యక్తికి 3 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.ప్రజలు తమ భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వాహనాలు నడిపిన వారికే కాకుండా, తోటి వాహనదారులకు కూడా ప్రమాదకరంగా ఉంటుందని, ఇటువంటి ఘటనలపై ఇకముందు కూడా కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

# అనంతవరం గ్రామ సమస్యలపై అధికారులకు వినతిపత్రం

**తుళ్ళూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలో ఉన్న జ్యోతిరావు పూలే బాలల పార్లమెంట్ గ్రూప్ సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశంలో



సభ్యులు గ్రామంలో ఉన్న ముఖ్యమైన మూడు సమస్యలను గుర్తించారు.ఆ సమస్యల గురించి పంచాయితీ సిబ్బందికి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్,మహిళా పోలీస్ శివకుమారిలకు వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా గ్రామంలో వీధి కుక్కలు,కోతులు మరియు దోమలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.ఇటీవల కాలంలో కుక్కలు,కోతుల సంఖ్య పెరిగి పిల్లలపై దాడి చేసే అవకాశం ఉన్నందున తగిన నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే గ్రామంలో దోమలు విపరీతంగా ఉన్నందున కనీసం వారానికి ఒకసారి అయినా ఫాగింగ్‌చేయాలని,మురుగు కాల్వల పూడికను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని వినతిపత్రంలో తెలిపారు.కార్యక్రమంలో గుడ్‌షెఫర్డ్ సిబ్బంది అనిల్‌కుమార్,జ్యోతిరావు పూలే బాలల పార్లమెంట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మేళతాళాలతో కనులపండువగా శ్రీధాన్యలక్ష్మీ కళ్యాణం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** స్థానిక అరుండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వారి 31వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్,వారి బృందం ఆధ్వర్యంలో శ్రీధాన్య లక్ష్మీ నారాయణుల కళ్యాణం వేదమంత్రార్థాలతో అర్చక బృందం విశేషంగా నిర్వహించారు.అనంతరం వివిధ రకాల పుష్పాలతో కళ్యాణమూర్తులకు పుష్పాభిషేకం కనుల పండువగా జరిగింది. ఉదయం నిత్య పూజలు, శ్రీచక్ర మేరకు విశేషాభిషేకాలు నిర్వహించారు. ప్రతిరోజు కార్యక్రమాల్లో తీర్థ ప్రసాదాల అనంతరం అన్నసంతర్పణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం కళ్యాణాలు,సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని తెలుపుతూ అందరూ ఆహ్వానితులేనని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళ్యాణాల్లో,కుంకుమ పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



# మక్కా మదీనా హజ్ ఉమ్రా యాత్రీకులకు అలహాజ్ ఎస్ఎం సల్మాన్ ఇఫ్తార్ ఏర్పాట్లు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఎపి స్టేట్ ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కాషానయె రహమత్ హజ్ ఉమ్రా అండ్ బాగ్దాద్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా హైదరాబాద్ వెళ్లి శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుండి ఎ కొండూరు మండలం చీమలపాడు మైలవరం విజయవాడ పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 40మంది హజ్ యాత్రీకులు ఇటీవల బయలుదేరి సౌదీ అరేబియాలో ఉమ్రా షరీఫ్‌కు వెళ్లి ప్రపంచ పవిత్ర పుణ్య క్షేత్రాలైన మక్కా మదీనాకు వెళ్లి అక్కడ జగత్ ప్రవక్త వారి దర్శనం ఇంకా ఇతర పవిత్ర ప్రాంతాలను సందర్శించి యాత్రలో ఉన్నారు. విజయవాడ మైలవరం చీమలపాడు నుండి వెళ్లిన హజ్ యాత్రీకులకు కాషానయె రహమత్ హజ్ ఉమ్రా అండ్ బాగ్దాద్ టూర్స్ అండ్ ట్రావెల్స్ బాధ్యుడు అల్‌హజ్ ఎస్ఎం సల్మాన్ యాత్రీకులకు పవిత్ర రంజాన్ నెల ఉపవాసం (రోజా) దీక్షాపరులకు ఇఫ్తార్ ఉపవాస విరమణకు సంబంధించి వారికి ఆహార పదార్థాలు ఇంకా ఇతర ఫ్రూట్స్ ఖర్జూరం లాంటి బలవర్ధకమైన ఆహారాన్ని ఏర్పాటు చేసి అల్‌హజ్ సల్మాన్ అందచేశారు. ఈ సందర్భంగా హజ్ ఉమ్రా షరీఫ్ యాత్రీకులు అల్‌హజ్ సల్మాన్ తల్లి సాదియాను, సల్మాన్ భార్య వారి అత్త మామలను అక్కడి పవిత్ర హాజ్ ఉమ్రా యాత్రీకులు మక్కా మదీనా పవిత్ర పుణ్యస్థలాల వద్ద వీరిని దీవించి ప్రత్యేక దువా (వేడుకోలు) ప్రార్థన చేశారు.

# విద్యార్థిని విద్యార్థులు సామాజిక మాధ్యమాలను విడనాడాలి

**నందిగామ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** సమాజంలో మంచి చెడులు తెలియని వయసులో డిజిటల్ స్నేహాలు, మరియు సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయాలు, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సాధనాల ద్వారా కౌమార దశలోని పిల్లల భవిష్యత్తు గమ్యం తెలియక జీవితాలను అంధకారమయం చేసుకుంటున్నారని నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.వందన పేర్కొన్నారు. నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ చందమామ పేటలో గల ప్రతిభ ఆంగ్ల మాధ్యమం స్కూలు నందు ఏర్పాటుచేసిన గుడ్ టచ్-బ్యాడ్ టచ్ విద్యార్థులు న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జిమాట్లాడుతూ, విద్యార్థులు ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చూపించే తల్లిదండ్రులను చదువు, విజ్ఞానాన్ని, నేర్పే గురువులను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని అసమానతలను సమర్థవంతంగా ఎదుర్కొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని చదివే ముఖ్యం, చదివే మనకు హోదాను కల్పిస్తుందని తల్లిదండ్రులు పిల్లలకు సరియైన సమయం కేటాయించలేక పోవడం వల్ల పిల్లల దయనందన జీవితం అలవాట్లు అభిరుచులు కనిపెట్టలేకపోతున్నారని, కొన్ని కుటుంబాలు తల్లిదండ్రుల మధ్య నిత్యం విభేదాలు వలన ఆ ప్రభావం పిల్లలపై తీవ్రంగా పడుతుందని, సోషల్ మీడియాకు ఆకర్షితులైన పిల్లలను సరియైన పర్యవేక్షణ లేకుండా మీకు స్వేచ్ఛ ఇవ్వటం వలన కూడా విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని, విద్యార్థులు కూడా సమాజంలో జరుగుచున్న ఆకృత్యాలను తెలుసుకొని జాగ్రత్తగా మసులుకోవాలని అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన తక్షణం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు పోలీసు వారికి తెలియరచాలని, తత్ ద్వారా జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ షేక్ షేర్ అలీ మహమ్మద్, మస్తాన్, బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణి బాబు, పెసరమిల్లి సురేష్, వేల్పుల స్వామి, ఎక్కిరాల హనుమంతురావు, కోటరాజు, కొమ్మినేని మౌలేశ్వరావు, మల్లెపాక శ్రీనివాసరావు, కే.స్వామి ఎం ఎల్ ఎస్ సిగంగా జ్యోతి, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గుణదల ప్రాంతంలోని భూములకు సంబంధించి ఇన్-ప్రిన్సిపల్ లే అవుట్ ప్యాటర్న్ సిద్ధం

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధి లోని 1వ వార్డు,గుణదల ప్రాంతంలో ఉన్న ఆర్ఎస్ నెం.141/2ఎ3,2ఎ4,2ఎ5 భూములకు సంబంధించి,ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గుణదల ప్రాంతంలో గుర్తించబడిన అనధికార లేఅవుట్‌లకు ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ ప్యాటర్స్‌ను సిద్ధం చేసామని అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు తెలిపారు. ఈ ఇన్-ప్రిన్సిపల్ లే అవుట్ ప్యాటర్న్ ప్లాన్‌లను ప్రజల పరిశీలనార్థం మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డు,సచివాలయ నోటీసు బోర్డు నందు ఇప్పటికే ప్రదర్శించామన్నారు. కావున,సంబంధిత ప్రజలు ఈ లే అవుట్ ప్లాట్లను పరిశీలించి, తమకు ఏమైనా అభ్యంతరాలుంటే,సూచనలు సలహాలు,ఈ నోటీసును ప్రకటించిన తేదీ నుండి 15 రోజులు గడువు లోగా కార్యాలయ పని వేళల యందు అనగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత కార్యాలయం నందు అధికారులను ప్రత్యక్షంగా కలిసి తమ వినతిపత్రాలను సమర్పించవచ్చని ఆయన తెలిపారు.

# సిద్దార్థలో మార్చి10న కొనుగోలు,అమ్మకందారుల సమ్మేళనం

**పెనమలూరు ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** మార్చినెల 10వ తేదీన కొనుగోలుదారులు - అమ్మకందారులు సమ్మేళనం నిర్వహణకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని జిల్లాకలెక్టర్ డీ.కె.బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం కలెక్టర్ పెనమలూరు మండలంలోని కానూరుగ్రామంలో గల వి.ఆర్.సిద్ధార్థ యూనివర్సిటీని



సందర్శించారు.ఆడిటోరియంలో మార్చి10న జరుగబోయే సమ్మేళనంను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 200మంది వ్యాపారవేత్తలు వివిధ రకాల ఆహార ఉత్పత్తులు,వస్త్రాల ప్రదర్శనశాలలు ఉంటాయని తెలిపారు.100దాకా కొనుగోలుదారులు వివిధ ప్రాంతాల నుండి వస్తారని వారంతా వివిధ రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.సమ్మేళనంలో పాల్గొనేవారికి అన్ని వసతులు సమకూర్చాలని సూచించారు.ఈ పర్యటనలో వాణిజ్య పన్నులశాఖ సంయుక్త కమీషనరు జి.కల్పన,డిఆర్‌డిఏపిడి హరిహరనాథ్,ఉయ్యూరు ఆర్‌డిఓ బిఎస్ హేలాషారోన్,డిఐసి జిఎం వెంకటరావు,ఏపిఐఐసి జెడ్.ఎం.బాబ్జి,జిల్లా ఉద్యాన అధికారి జే.జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జీ తెలుగులో మన శంకర వరప్రసాద్ గారు

**విజయవాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో మెగాస్టార్ చిరంజీవి మూవీ మన శంకర వరప్రసాద్ గారు ప్రసారమవుతుందని జీ తెలుగు ప్రతినిధులు తెలిపారు. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్‌బస్టర్గా నిలిచిన ఈమూవీ షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా నిర్మించగా మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారన్నారు.

# క్యాష్‌బ్యాక్‌ను పరిచయం చేస్తున్న కన్ఫర్మ్ టికెట్

**విజయవాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** భారతదేశంలో లీడింగ్ లో ఉన్న ట్రావెల్ యుటిలిటీ ప్లాట్‌ఫామ్ ఇక్సిగో గ్రూప్‌లో భాగం అయిన కన్ఫర్మ్ టికెట్ ఇప్పుడు రైలు ప్రయాణాలను మరింత ఉల్లాసంగా, ఉత్సాహంగా మార్చేసిందని ఇక్సిగో ట్రాన్స్ కన్ఫర్మ్ టికెట్ హెడ్ దినేష్ కుమార్ కొత్త తెలిపారు. ఈ వేసవిలో రైలు ప్రయాణాలపై పరిమిత కాల క్యాష్‌బ్యాక్ ఆఫర్ 31 మే 2026 వరకు వుంటుందన్నారు.

# వైభవోపేతంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కొల్లిపర,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగ ంగా బుధవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం



జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు.ఉదయం 7 గంటలకు స్వామి వార్లకు విష్వక్సేన,పుణ్యాహవచన వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు.అనంతరం స్వామి వారిని చంద్రప్రభ వాహనంపై గ్రామంలో ఊరేగింపు నిర్వహించటంవతో భక్తులు హారతులు ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి,ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది.భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు.ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది.నూతక్కి వారిచే శ్రీసీతారామాంజనేయ బాల మురళి కోలాటం భజన సమాజం పిడపర్తిపాలెం వారిచే కోలాటం నిర్వహించారు.కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు,పరాశరం దీపక్,చిలుకూరి వెంకటేశ్వరశర్మ,కలువకొల్లు వీరభద్రయ్య,భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు తనిఖీ

**తెనాలి టౌన్ ఫిబ్రవరి25(ప్రభాతవార్త):** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు తెనాలి పట్టణంలో ప్రశాంతంగా జరగటానికి అందరూ సహకరించాలని త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సాంబశివరావు సూచించారు. సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలకు తెనాలి పట్టణంలో 11



పరీక్షా కేంద్రాలను కేటాయించారు. ఉదయం9గం నుండి మధ్యాహ్నం12 గం వరకు పరీక్షలు నిర్వహించబడతాయి. కొన్నిచోట్ల ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించట్లేదు.పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలతో నిఘా పెట్టి,పోలీసులు 144 సెక్షన్ అమలుచేస్తున్నారు. బుధవారం 3 టౌన్ పరిధిలోని పరీక్షాకేంద్రాలను సీఐ ఎస్. సాంబశివరావు సందర్శించారు.కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులతో మాట్లాడి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో,పరీక్షలు జరిగేలా చూడాలని,పోలీస్ శాఖ తరుపున సహకారం అందిస్తామని తెలిపారు.

# నేడు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం

## -హాజరు కానున్న వంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు

**వేమూరు ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :** జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాపట్ల పార్లమెంటరీ స్థాయిలో వేమూరు నియోజకవర్గం వేమూరు మండలం చావలి గ్రామంలో గురువారం ప్రారంభిస్తున్నట్లు వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఉషా రాజేష్ తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని పార్టీ సభ్యత్వ నమోదు సమన్వయకర్త వంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మరి కొందరు పార్టీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార క్రమానికి బాపట్ల పార్లమెంటరీ స్థాయి పరిదిలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# రోడ్డు భద్రతాపై అవగాహన ర్యాలీ,మానవహారం

**తాడేపల్లి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** కెఎల్‌యు లోని సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటిస్,సీఎస్ఐటి విభాగం ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని గాలిగోపురం నుండి మార్కెట్ మీదుగా బస్టాండ్ వరకు రోడ్డు భద్రతా పట్ల ర్యాలీ నిర్వహించారు.యువత మరియు పెద్దలు వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగి హెల్మెట్,సీట్ బెల్టు ధరించాలని ర్యాలీలో తెలిపారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితోపాటు వెనకాల కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంగళగిరి డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.కార్యక్రమంలో సిఎస్ఐటి విభాగం అధిపతి డాక్టర్ ప్రవీణ్,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి,ప్రొఫెసర్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి,అసోసియేట్ డీన్ శ్రీధర్ ఇతర అధ్యాపకులు,పోలీసు




శాఖాధికారులు పాల్గొనగా,డాక్టర్ ప్రవీణ మరియు సిఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు,నంద్రియం పర్యవేక్షించారు.ఇలాంటి కార్యక్రమం నిర్వహించినందుకుగాను వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ,వైస్ ప్రొఫెసర్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు,విద్యార్థుల విభాగం ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్,విద్యార్థుల విభాగం అడ్వైజర్ డాక్టర్ హబీబుల్లాఖాన్,అసోసియేట్ డీన్ డాక్టర్ శాంతిశ్రీ తదితరులు అభినందించారు.

# నేటి నుండి జనసేన సభ్యత్వ నమోదు : బాడిత శంకర్

## -జనసేన సభ్యత్వంతో కుటుంబానికి ఆర్థిక భరోసా

**విజయవాడ తూర్పు, ఫిబ్రవరి 25(ప్రభాతవార్త ) :** జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ నుంచి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆ పార్టీ కోస్తా ఆంధ్రా కన్వీనర్ బాడిత శంకర్ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. పార్టీ పట్ల విధేయత ఉన్న వారందరూ పార్టీ కార్యకర్తలుగా సభ్యత్వం తీసుకుంటే పార్టీ తరపున ఆ కుటుంబానికి భరోసా లభిస్తుందన్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా కార్యకర్తల కుటుంబాల భరోసా కూడా పార్టీ చేపడుతుందని ఆయన తెలిపారు. రూ.400 చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యత్వంతో పాటుగా ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా కూడా లభిస్తుందని తెలిపారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొని మునుపటి కంటే రెట్టింపు సభ్యత్వాలు చేయించి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు బహుమతిగా అందివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రోజు కూలీలు, కార్మికులు, కర్షకులు అందరికీ జనసేన సభ్యత్వం యొక్క ఆవశ్యకతను తెలియజేసి దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.

# అంగన్వాడి కార్యకర్తల పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి : తహశీల్దార్

చెరుకుపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: చెరుకుపల్లి మండలంలో మూడు అంగనవాడి కార్యకర్తల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడినట్లు తాసిల్దార్ సిహెచ్ పద్మావతి బుధవారం తెలిపారు. బలుసులపాలెం, పొన్నపల్లి గ్రామాల్లో జనరల్ పోస్టులు మరియు ఒక ఆయా పోస్టుకు ప్రభుత్వం నుండి నోటిఫికేషన్ వెలువైనట్లు ఆమె తెలిపారు. అర్హులైన వారు మార్చి 5వ తేదీ సాయంత్రం 5 గంటలకు వారి యొక్క దరఖాస్తు పలపట్ల ప్రాజెక్టులో దాఖలు చేయాలని ఆమె తెలిపారు. పూర్తి వివరాలు కోసం తమ కార్యాలయంలో గాని, మండల పరిషత్ కార్యాలయంలో గాని స్వర్ణ గ్రామ కార్యాలయాలలో సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

# ఎస్టీ వర్గీకరణకై వినూత్న నిరసన

## -మోకాళ్లపై నిరసన తెలిపిన యానాదులు

**విజయవాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఎస్టీ వర్గీకరణకై వినూత్న నిరసన మోకాళ్లపై నిరసన చేస్తున్న యానాదుల రిలేదీక్షలు బుధవారం 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విజయవాడలోని



ధర్నాచౌక్ దీక్షా శిబిరంలో మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రకాశంజిల్లా యానాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య యానాది మాట్లాడుతూ వెంటనే ఎస్టీ వర్గీకరణ చేయకుంటే ఈ నెల 27 న చలో అమరావతి నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల బ్రాహ్మయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుత్తూరు శ్రీనివాసరావు, ఒంగోలు జిల్లా అధ్యక్షులు కొమరగిరి మాల్యాద్రి, మహిళా నాయకులు చెంబేటి ఉష, జున్ను కళ్యాణి, చిల్లకూరు శశిరేఖ,కృష్ణవేణి,మల్లవరపు సీత,రాపూరు రమణమ్మ, రావూరు రాజు,తుపాకుల ఉమామహేశ్వరరావు,యానాది సమాఖ్య నాయకులు బాపట్ల నాగేశ్వరావు,హెల్పింగ్ హాండ్స్ నాయకులు తలపల నాగేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు.

# రూ. 583 కోట్ల చెల్లింపుతో నమ్మకాన్ని నొక్కి చెప్పిన ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్

**విజయవాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** చండీగఢ్‌లోని తమ ఒక శాఖలో హర్యానా ప్రభుత్వ విభాగాలకు చెందిన కొన్ని ఖాతాలకు సంబంధించిన సంఘటనలకు సంబంధించి వెంటనే హర్యానా ప్రభుత్వ సంబంధిత విభాగాలు క్లెయిమ్ చేసిన రూ. 583 కోట్ల విలువైన అసలు, వడ్డీని బ్యాంక్ వెంటనే 100 శాతం చెల్లించినట్లు ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు. నకిలీ పత్రాలు, చెల్లింపు సూచనలను క్లియర్ చేయడంలో బ్రాంచ్‌లోని కొంతమంది ఉద్యోగులు మోసపూరితంగా వ్యవహరించారాని, దీనిపై అధికారుల దర్యాప్తులో ఉందని, దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, 100 శాతం చెల్లించామన్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

## -వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, అలాంటి దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన



ఆవశ్యకత ఎంతైనా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని గుండవరంలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి ఆలయ శంఖుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో ఏదో ఒక దేవాలయం ఉండాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. గుండవరం గ్రామంలోని పురాతనమైన ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేయడం శుభపరిణామమన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని నవ ధాన్యాలను భూమిలో వేసి మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీరాజ్ విభాగం కార్యదర్శి చుక్కా నాగబాబు, ఎంపిటీసి సభ్యుడు శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణదారులకు పోలీసుల హెచ్చరికలు

**తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త):** ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ,వ్యాపారపరంగా తమలోతాము గొడవలు పడుతూ,ప్రజలను



ఇబ్బందులకు గురిచేస్తున్న పలువురు వ్యాపారులకు హెచ్చరికలు జారీచేసిన,త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సాంబశివరావు.బుధవారం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఎం.బ్రహ్మయ్య సూచనల మేరకు,త్రీ టౌన్ సిఐ ఎస్. సాంబశివరావు తన సిబ్బందితో కొత్త వంతెన సమీపంలో ఫుట్ పాత్ లను ఆక్రమించి,వ్యాపారాలు చేయుటమే కాకుండా తమలో తాము, గొడవలు పడుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న వ్యాపారులని హెచ్చరించారు. గత కొద్ది రోజులుగా కొత్త వంతెన మరియు మార్కెట్ వంతెనల వద్ద ఫుట్ పాత్ లపై పుచ్చకాయల వ్యాపారస్తులు పెద్దఎత్తున పుచ్చకాయలు దింపి,ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ సాంబశివరావు వ్యాపారులతో మాట్లాడుతూ,ప్రధాన రోడ్లపై ప్రజలు నడవటానికి ఫుట్ పాత్ లను ఏర్పాటు చేశారని, వ్యాపారాలు నిర్వహించుకోవడానికి కాదని కానీ మానవతా దృక్పథంతో చూసి చూడకుండా వ్యవహరిస్తుంటే, మీలో మీరే గొడవలుపడుతూ,ప్రజలకు అసౌకర్యం కల్పించడం సమంజసం కాదని,ఒకరిని చూసి ఇంకొకరు ఫుట్ పాత్ ని ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహించట మనేది,ప్రజలకు ఇబ్బంది కలిగించడమే కాకుండా,ట్రాఫిక్‌కి కూడా ఇబ్బంది పలెత్తుతుందని, మీ చిరు వ్యాపారులని ఇబ్బందులు పెట్టాలనికాదని, అర్థంచేసుకొని సహకరించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా మీరంతా సఖ్యతతో వ్యాపారాలు నిర్వహించు కుంటే సరి, లేకుంటే ఊరికి దూరంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలని, సిఐ గట్టిగా హెచ్చరించారు. సాయంత్రం లోగా ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని లేకుంటే తమ సిబ్బందితో వచ్చి ఖాళీ చేయిస్తామని హెచ్చరించారు.

# ఎస్ఆర్ఎమ్ వర్సిటీలో టెక్నో కల్చరల్ ఫెస్ట్ ప్రారంభం

## -నాలుగు రోజులపాటు వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు

## -28న సినీ సంగీత గాయకుల మ్యూజికల్ షో

**మంగళగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ఆర్ ఎం యూనివర్సిటీలో బుధవారం ఇన్విటస్ 2026 పేరిట విద్యార్థుల టెక్నో కల్చరల్ ఫెస్ట్ ప్రారంభమైంది. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సతీష్ కుమార్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ మేజర్ జనరల్ గురుప్రీత్సింగ్ నారంగ్, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్ లతో పాటు ముఖ్యఅతిథిగా స్విస్ రే కంపెనీ వైస్ ప్రెసిడెంట్ విజయ్ తిరుమల వర్సిటీ కల్చరల్ ఫెస్ట్ కు హాజరయ్యారు.ఏడాదికి నాలుగు రోజులు పాటు జరిగే ఎస్ఆర్ఎం కల్చరల్ ఫెస్ట్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటారు. విద్యార్థుల కోసం టెక్నికల్ పోటీలు, హై ఎనర్జీ షోలు , సాంస్కృతిక ప్రదర్శనలు భారీగా ఏర్పాటు చేశారు. కల్చరల్ ఫెస్ట్ ప్రారంభ సందర్భంగా వైస్




ఛాన్స్ లర్ ఆచార్య సతీష్ కుమార్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల మానసిక వికాసానికి కల్చరల్ ఫెస్టు దోహద పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులంతా సోదరభావంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనాలని ముఖ్యఅతిథి విజయ్ తిరుమల కోరారు. వెస్ట్ లో భాగంగా రెండు రోజులు పాటు విద్యార్థులకు హ్యాక్ దాన్ కోడింగ్ ఫోటోగ్రఫీ ఫ్యాషన్ షో పోటీలు నిర్వహిస్తున్నామని స్టూడెంట్ అఫైర్స్ అసోసియేట్ డైరెక్టర్ రేవతి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈనెల 28న సాయంత్రం జరిగే సినీ సంగీత గాయకుల మ్యూజికల్ షోలో ప్రఖ్యాత నేపథ్య గాయకుడు కార్తీక్, డీజే గౌతమ్, జ్యోతి గాంధీ తదితరులు పాల్గొంటున్నారని వివరించారు.

# జనసేనానులు సభ్యత్వ నమోదులో పాల్గొనాలి

## -జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి దేశంశెట్టి సూర్య

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు




జనసేనానులు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని భారీగా సభ్యత్వాన్ని చేరి ్చంచాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దేశంశెట్టి సూర్య పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26వ తేదీ నుంచి పార్టీ సభ్యనమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర ్మాన్ని ప్రతి మండలం, గ్రామం, నియోజక వర్గంలో ఒక పండుగలా నిర్వహించాలన్నారు. పార్టీ సభ్యత్వమే మన బలం, గౌరమని చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వాలను అత్యధికంగా చేర్పించేలా కార్యకర్తలు పనిచేయాలన్నారు. జనసేన నాయకులు, ప్రజలు, వీర మహిళలు, జనసైనికులు ఉద్యమించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ప్రతి గ్రామాన్ని అనుసంధానం చేస్తూ 75నుండి వంద మంది సాధకులను(క్రియా వాలంటీర్లను) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షుడు మల్లిబోయిన గోపి, కార్యదర్శి ఆకుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -సభ్యత్వ నమోదు సమన్వయకర్త,ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్

**తెనాలి టౌన్, ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త):** జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ముందుకు రావాలని గుంటూరు జిల్లా సభ్యత్వ నమోదు సమన్వయకర్త, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ పిలుపునిచ్చారు.జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.తెనాలిలో ప్రతి మండలం, గ్రామం, వార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జనసేన పార్టీని బలోపేతం చేయడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణ, పారదర్శక పాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని



సభ్యత్వ నమోదు లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గుంటూరు జిల్లా లోనే తెనాలి నీ మొదట ,రాష్ట్రం లో ఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఆకాంక్షించారు.

# అరవింద మోడల్ స్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

**మంగళగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** అరవింద మోడల్ స్కూల్ మంగళగిరిలో బుధవారం స్పోర్ట్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేశారు. తదుపరి యోగ మండలం, సారీ డ్రిల్, ఫ్లవర్ ఎక్సర్సైజెస్, పిరమిడ్స్, డబుల్ ఎక్సర్సైజ్, చివరిగా అంబ్రెల్లా ఎక్సర్సైజ్ వంటి వినూత్న కార్యక్రమాలలో విద్యార్థులు ఎంతో




విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఏపీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అయిన బి. రామాంజనేయులు చేతుల మీదుగా, స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్రాణి నేతృత్వంలో బహుమతులు అందజేశారు.తొలుత బి. రామాంజనేయులు, ఇంద్రాణి మేడం చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ఈ వేడుకల్లో అరవింద మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, డాక్టరేట్ పొందిన మధురిమ ప్రత్యేక నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఇంద్రాణి మాట్లాడుతూ, నేటి రోజుల్లో వ్యాయామానికి సమయం కేటాయించకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి తన నిత్య జీవితంలో స్పోర్ట్స్‌కు తప్పనిసరిగా కొంత సమయం కేటాయించాలని సూచించారు. తమ స్కూల్‌లో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతను, విద్యార్థులను ఎలా ప్రోత్సహిస్తున్నారో వివరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో స్పోర్ట్స్ టీచర్లు సుజాత, సురేష్ విద్యార్థులను చక్కగా శిక్షణ ఇచ్చి, కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారని కొనియాడారు.

# జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

## -అర్బన్ సిఐ లావూరి వీరానాయక్

**పొన్నూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** జూదం నిర్వహించడం అనేది చట్టరీత్యా నేరమని, అర్బన్ పరిధిలో ఇలాంటి వాటి కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ అన్నారు. పట్టణంలో ఆన్‌లైన్ ద్వారా సింగిల్ నంబర్తో జూదం నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ చెప్పారు. ఐలాండ్ సెంటర్‌లోని అన్నా క్యాంటిన్ రోడ్డులో సింగిల్ నెంబర్ ఆడుతున్న వెంకటరామ సుబ్బారావు



అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఇతనితోపాటు జూదం ఆడుతున్న బాజి, శ్రీను లను పట్టుకోబోగా వారు పారిపోయినట్లు చెప్పారు. వీరు ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు. వెంకట సుబ్బారావు వద్ద నుండి ఒక సెల్‌ఫోన్, రూ.2,500నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు.

# రెడ్ క్రాస్"రక్తనిధి కేంద్రానికి ఫ్రిడ్జ్ బహుకరణ

**తెనాలి టౌన్, ఫిబ్రవరి25,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని "రెడ్ క్రాస్"రక్తనిధి కేంద్రానికి,ప్రముఖ వ్యాపార సంస్థ,సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తెనాలి,ఆధ్వర్యంలో, బుధవారం 216లీటర్ ఫ్రిడ్జ్ 1.5టన్ ఏసీ బహుకరించారు.ఈ సందర్భంగా "రెడ్ క్రాస్"సేవా సంస్థకు ఫ్రిడ్జ్,ఏసి బహుకరించి,తమ పూర్తి సహాయసహకారాలు అందజేసిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యానికి, శ్రీనివాస్ రావు(హైదరాబాద్ )కి,తెనాలి బ్రాంచ్ మేనేజర్ గెల్లి సతీష్ కి, ఆపరేషన్ మేనేజర్ పద్మనాభుని రవికుమార్ కి "రెడ్ క్రాస్" ఈసీ మెంబర్




కుర్రా శ్రీను,13వ వార్డ్ కౌన్సెలర్ శ్రీమతి కుర్రా సుజాత, కోశాధికారి నాళ్ళం శ్రీమన్నారాయణ మూర్తి, ధన్యవాదములు తెలిపారు.రెడ్ క్రాస్ అంటేనే సేవకు ప్రతిరూపమని,రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో,రెడ్ క్రాస్ తన సేవలను విస్తరించిందని, ప్రధానంగా పేదవారి వైద్యానికి అత్యవసర సమయాల్లో రక్తం అందించుటకు,రక్త నిల్వలు చేసుకోవడానికి,సామాన్యులకు రెడ్ క్రాస్,రక్తనిధి కేంద్రం వద్ద రక్తం అందుబాటులో ఉంటుందని అవసరమైన వారు ఉపయోగించుకోవచ్చునని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# కెఎల్‌యులో ఘనంగా ముగిసిన

# అంతర్జాతీయ మహిళా సమ్మిట్

**తాడేపల్లి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా సమ్మిట్ ఘనంగా ముగిసింది.కార్యక్రమానికి హాజరైన వక్తలు మహిళలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు.రెండు రోజుల సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా నేతలు,సామాజిక కార్యకర్తలు,మహిళా శివకాంచనలత,కోనేరు నిఖిల,వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ,ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకటరామ్, డాక్టర్ రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జీ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్,చైర్ పర్సన్లు డాక్టర్ రూత్



న్యాయవాదులు,విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని బాలికలనుద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హాజరై ప్రసంగించారు.మహిళల ఆరోగ్యం, విద్య, వ్యాపారం, సాంకేతికత, యువ నాయకత్వం,మహిళల్లో స్కిల్ ను అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శిక్షణ గురించి చర్చించారు.కార్యక్రమంలో వర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యన్నారాయణ,కార్యదర్శి కోనేరు రమ్య,డాక్టర్ కెసిహెచ్ శ్రీకావ్య,డాక్టర్ గోవర్ధిని,కన్వీనర్లు హరిత,ప్రియ,ప్రముఖ విద్యాసంస్థల అధినేత దీప్తి నందమూరి,కెపిఎస్పీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శైలజ ప్రియదర్శిని,డాక్టర్ నాన్సీ జునెజా,డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ,తెలంగాణా హైకోర్టు న్యాయవాది ఉషశ్రీ, జయశ్రీ,నివేదిత తివారి,ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కోకన్వీనర్ డాక్టర్ కె.సోని, డాక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల తరలింపులో అశ్రద్ధ వద్దు:ఎంహెచ్‌ఓ ఏసుబాబు

**తెనాలి మున్సిపాలిట, ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త):** మురుగుకాలువల్లో వ్యర్థాల తరలింపులో అశ్రద్ధలేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని,పట్టణ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు సూచించారు. బుధవారం మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు పట్టణంలోని పదవ వార్డులో జరిగిన కాలువల పూడిక తీత పనులను. పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.వార్డులోని జంధ్యాల వారి వీధి,అనుగోలు వారి వీధి,బొంతా రామయ్య కాలని,కామిశెట్టి వారి వీధి,తదితర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. మురుగునీటి కాలువల్లో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని, కాలువల్లో పూడికను ఎప్పటికప్పుడు తరలించాలని సిబ్బందికి తెలియజేశారు.కాలువల్లో తీసిన వ్యర్థాల పోగులను ఎప్పటికప్పుడు తరలించాలని,సిబ్బందిని ఆదేశించారు.చెత్త సేకరణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఆయన చెప్పారు.ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,శానిటరీ సెక్రటరీ శాంతి ప్రియదర్శిని, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# 12ఏళ్ళ బాలుడి అద్భుత విలువిద్య ప్రదర్శన

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** అవగాహన యోగాకేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాలనీలోని శ్రీకాంత్ నగర్ కూడలిలో నరసరావుపేటకు చెందిన 12సంవత్సరాల అరుష్‌రెడ్డి విలువిద్య ప్రదర్శన ప్రత్యేకంగా



ఏర్పాటు చేయబడింది.ఈ విలువిద్య నైపుణ్య ప్రదర్శన కార్యక్రమాన్ని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ప్రారంభిస్తూ ఈ చిరంజీవి ఎం.ఎం.అరుష్‌రెడ్డి విలువిద్యలో అద్భుతంగా రాణించడం,జాతీయ అంతర్జాతీయ ంగా కూడా గుర్తింపు పొందటాన్ని పత్రికల ద్వారా తెలుసుకొని ఆ బాలుడ్ని గుంటూరుకు ఆహ్వానించామన్నారు.నరసరావుపేట చెందిన సీనియర్ డాక్టర్లు అయిన తాతనాయనమ్మ, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అద్భుతమైన ప్రతిభ,విశేష ఏకాగ్రతలతో బాణాలు వేస్తూ విలువిద్యలో మంచి పేరుతెచ్చుకోవడం అభినందనీయమన్నారు.రామాయణ,భారతాల్లో ఈ విలువిద్య పోటీలు,ప్రదర్శనలు జరిగినట్లుగా టివీల్లో చూసే వారమని ఇప్పుడు ప్రత్యక్షంగా చాలాదూరం నుంచి గురి తప్పకుండా బాణాలు వేయటాన్ని చూస్తున్నామన్నారు.విశ్రాంత అడిషనల్ ఎస్పీ తుపాకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబ ప్రోత్సాహంతో అరుష్‌రెడ్డి ఒక అర్చరీ టోర్నమెంట్‌లో పాల్గొన్నాడని అన్ని చోట్లా గుర్తింపు పొందాడని భవిష్యత్తులో నరసరావుపేటకు ఆంధ్రప్రదేశ్‌కి మంచి పేరు తీసుకొస్తాడని అభినందించారు.ఈ సందర్భంగా అరుష్‌రెడ్డి అవగాహన సంస్థ సభ్యులు మరియు ప్రభాకర్‌రెడ్డి, గుండె జబ్బు నిపుణులు వాసుబాబు,వైద్యురాలు డాక్టర్ చింతా వాసవి,ప్రభాకర్‌రావులు అరుష్‌రెడ్డి ని ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమ ఆసాంతం అవగాహన యోగా కేంద్రం అధ్యక్షులు అచ్యుత ఇందుశేఖర్ సమన్వయం చేశారు.షుమారు గంటకు పైగా అరుష్‌రెడ్డి తన విలువిద్య ప్రదర్శన నిర్వహించి అందర్నీ ఆశ్చర్యపరిచారు.

# పంచాయతీ భవన నిర్మాణం పరిశీలన

**కొల్లిపర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా కొల్లిపర మండలంలోని కుంచవరం గ్రామ పంచాయతీకి రూ.32 లక్షలు నిధులను కేటాయించారు.భవన నిర్మాణానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్‌కుమార్‌హాని,కమిషనర్ మైలవరపు కృష్ణ చైతన్యలు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు.రికార్డులను తనిఖీ చేశారు.నాణ్యతా నిబంధనల ప్రకారం పంచాయతీ భవన నిర్మాణ



నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ తరుణంలో పంచాయతీ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బుధవారం పర్యటించిన కేంద్రబృందం పంచాయతీ భవన నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.కుంచవరం పంచాయతీలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ శాఖ అధికారి సాయికుమార్,డివిజనల్ పంచాయతీ అధికారి కుసుమశ్రీదేవి,డిఎల్పివో స్వరూపరాణి, పంచాయతీ రాజ్ ఎఇ అవుతు సాంబిరెడ్డి,డిప్యూటీ ఎంపిడివోలు భార్గవ్,దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర సామాజిక కేంద్రం పురోగతి

**కొల్లిపర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కొల్లిపర సామాజిక ఆరోగ్య కేం ద్రం ప్రగతి పథంలో ఉందని ఉమ్మడి గుంటూరు జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వి.రంగారావు సంతృప్తి వ్యక్తం చేశారు.బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే సామాజిక కేంద్రం పురోగతి సాధించింద ్నారు .డెలివరీ, ఆరోగ్యశ్రీ కేసులను మెరుగుపర్చాలని ఆయన సూచించారు .వైద్యశాలలోని రోగులతో మాట్లాడి ఎదురవుతున్న



సమస్యల గురించి డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వి.రంగారావు ఆరా తీశారు.తమకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని రోగులు బదులిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భాజపా జిల్లా ఉపాధ్యక్షులుగా రావూరు లక్ష్మీ నారాయణ శాస్త్రీ

**గుంటూరు విద్య ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా కార్యాలయం నందు రావూరి లక్ష్మీనారాయణ శాస్త్రీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పార్టీలో ఎంతో కష్టపడి పని చేస్తే ఉన్నత పదవులు వస్తాయని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ అభివృద్ధికి మీవంతు పనిచేయాలని కోరారు. లక్ష్మీనారాయణ




శాస్త్రీ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈపదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు గారికి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి నావంతు సిద్ధ స్తుతితో అంకితభావంతో పనిచేస్తానని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు

# పాఠశాల విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలపైన

# అవగాహన కల్పించిన కెఎల్‌యు విద్యార్థినులు

**తాడేపల్లి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** విజయవాడలోని బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల మహిళల భద్రత,రుతుక్రమం సమస్యలపైన అవగాహన కార్యక్రమాన్ని కెఎల్‌యు లోని ఎంసిఏ విభాగం వారు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మహిళల భద్రతకు సంబంధించిన చట్టపరమైన హక్కులు,అత్యవసర సహాయ నంబర్లు,సైబర్ నేరాల నుండి రక్షణ చర్యలు మరియు స్వీయ రక్షణ పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు.సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచుకోవడం వంటి ముఖ్యమైన విషయాలను తెలియజేశారు.అలాగే రుతుక్రమం ఆరోగ్య సమస్యలపై ఉన్న అపోహలను తొలగిస్తూ,పీరియడ్స్ సహజమైన శరీరప్రక్రియ అని అవగాహన కల్పించారు. శుభ్రత, శానిటరీ ప్యాడ్స్ వినియోగం,సరైన ఆరోగ్య అలవాట్లు,ఈ సమయంలో



తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.కార్యక్రమం ద్వారా విద్యార్థినులు ధైర్యంగా తమ సమస్యలను పంచుకోవాలని,అవసరమైతే సహాయం కోరాలని ప్రోత్సహించారు.పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించి,ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

26-02pg 12 GNT_26-02pg10.qxd 25/Feb/26 10:28 PM Page 1






## ప్రో లీగ్ హోబర్ట్ లెగ్‌లో..
# భారత్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల ప్రో లీగ్ 2025-26 హోబర్ట్ లెగ్ నుండి భారత్ ఆస్ట్రేలియాపై 3-1 షూటౌట్ విజయం సాధించింది. చివరి క్వార్టర్‌లో కెప్టెన్ జెరెమీ హేవార్డ్ 49వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. భారత్‌కు చెందిన శిలానంద్ లక్రా రెండు నిమిషాల తర్వాత సమం చేశాడు. బుధవారం జరిగిన ఈ పోటీలో భారత్ యువ గోల్ కీపర్ మోహిత్ హున్నెనహళ్లి శశికుమార్ ఆరంభంలో గోల్స్ సేవ్ చేసి ఆతిథ్య జట్టును ఆదుకున్నాడు. పెనాల్టీ కార్నర్లు మరియు సర్కిల్ ఎంట్రీల ద్వారా భారత్ అవకాశాలను సృష్టించింది. కానీ అమన్‌దీప్ లక్రా, అభిషేక్ చేసిన ప్రయత్నాలు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. షూటౌట్ విజయంలో శశికుమార్ యాంకర్. రెండవ, మూడవ క్వార్టర్లలో రెండు జట్లు అవకాశాలను మార్పిడి చేసుకున్నాయి. మన్మీత్ సింగ్, అరైజీత్ సింగ్ హుండాల్ ద్వారా భారత్ ఆస్ట్రేలియాను ఎదుర్కొంది. ఈ దశలో శశికుమార్ ప్రత్యేకంగా నిలిచి గోల్‌లైన్ స్టాప్, మూడవ క్వార్టర్ చివరిలో వరుస సేవ్‌లు వంటి కీలక జోక్యాలను చేశాడు. 51వ నిమిషంలో లక్రా గోల్ చేసిన తర్వాత, భారత్ చివరి దశలో అనేక పెనాల్టీ కార్నర్‌లను సంపాదించింది. అయితే, ఇరు జట్లు ప్రతిష్టంభనను ఛేదించలేకపోయాయి. దీంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. వన్‌ఆన్‌వన్ డిసైడర్‌లో, శీలానంద్ లక్రా, మణీందర్ సింగ్ మరియు విష్ణుకాంత్ సింగ్ భారత్ తరపున తమ ప్రయత్నాలను గోల్‌గా మార్చారు. ఆ తర్వాత శశికుమార్ మూడు సందర్భాలలో ఆస్ట్రేలియాను దెబ్బతీసి గోల్‌గా మార్చి 3-1తో షూటౌట్ విజయాన్ని సాధించాడు.



# రంజీ ట్రోఫీ ఫైనల్ ముగిసిన రెండో రోజు ఆట
## జమ్మూ 527తో భారీ స్కోర్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ ఫైనల్‌లో భాగంగా కర్ణాటకజమ్ము కశ్మీర్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తోన్న జమ్ము జట్టు అదరగొడుతుంది. రెండో రోజు బుధవారం ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 527 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 117 పరుగులతో అజేయంగా ఉన్న శుభమ్ పుందిర్, రెండో రోజు మరో నాలుగు పరుగులు జోడించి 121 పరుగులకు ఔటయ్యాడు. కాగా ఇప్పటికి వరకు ఓ సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు కావడం విశేషం. కర్ణాటక బౌలర్లు ఎంత శ్రమించినా జమ్ము బ్యాటర్లను ఆలౌట్ చేయలేకపోతున్నారు. ప్రస్తుతం క్రీజులో సాహిల్ లోత్రా(57), అబిద్ ముస్తాక్(20) ఉన్నారు. ఓవర్‌నైట్ 284/2 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన జమ్ముకశ్మీర్ స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను కోల్పోయింది. తొలి రోజు రిటైర్డ్ హర్ట్‌గా డకౌట్‌కు వెళ్లిన కెప్టెన్ పరాస్ డోగ్రా(70) తిరిగి క్రీజులోకి వచ్చాడు. అతడు కన్హియా వాదవాన్(70)తో కలిసి ఏకంగా 110 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇప్పటి వరకు కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3, విద్యాధర్ పాటిల్, శ్రేయాస్ గోపాల్, శిఖర్ శెట్టి తలోక వికెట్ పడగొట్టారు.

**న్యూఢిల్లీ:** ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా సత్తా చాటింది. ఓపెనర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకోగా, వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టాప్ ఐదు స్థానాల్లోకి ప్రవేశించాడు. టీ20 ప్రపంచ కప్ ఆరంభం ఉన్నప్పటికీ, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అభిషేక్ దాన్ని తిరిగి నిలుపుకున్నాడు. బుధవారం విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ కంటే అతను 62 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 2 స్థానాలు ఎగబాకి 3 స్థానానికి చేరుకుని కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించాడు. బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో కిషన్ 3 స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకున్నాడు. కాగా ఆల్ రౌండర్ల జాబితాలో, జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా తన జట్టును సూపర్ ఎయిట్స్‌లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన తర్వాత నంబర్ 1 స్థానాన్ని తిరిగి పొందాడు. టీమిండియాకు చెందిన శివమ్ దుబే కూడా సత్తా చూపి 7వ స్థానానికి చేరుకోగా, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మొహమ్మద్ నబీ 8వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అదే సమయంలో, యుఎఇపై మూడు వికెట్లు పడగొట్టడం మరియు భారత్‌పై 2/12 గణాంకాలు వంటి అద్భుతమైన ప్రదర్శనలతో ప్రోటీస్ పేసర్ కార్బిన్ బాష్ 21 స్థానాలు ఎగబాకి మూడవ స్థానానికి చేరుకోగా, భారత బౌలర్ జస్ప్రీత్ బుమ్రా (ఎనిమిదవ) చెప్పుకోదగ్గ పురోగతి సాధించారు.

## సింగపూర్ స్మాష్ క్వార్టర్ ఫైనల్స్‌కు
# మానవ్-మనుష్, దియా-షా జోడీ

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి సింగపూర్ స్మాష్-2026లో ఆరో సీడ్ భారత పురుషుల డబుల్స్ జోడీ మానవ్ ఠక్కర్-మనుష్ షా జోడీ, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-షా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుని తమ స్థానాలను బుక్ చేసుకున్నారు. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మానవ్-మనుష్ ద్వయం 16వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన గిల్హెర్మ్ థియోడోరో-లియోనార్డో ఇజుకా జంటను 11-7, 11-5, 11-9 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఈ



భారత జంటకు పోటీలో మొదటి రౌండ్ బై లభించింది. సెమీఫైనల్స్ లో స్థానం కోసం వారు ఇప్పుడు బెల్జియంకు చెందిన మార్టిన్ అల్లెగ్రో-అడ్రియన్ రాసెన్‌ఫోస్సే జోడీతో తలపడనుంది. కాగా మరో మ్యాచ్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-మనుష్ షా కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. టోర్నమెంట్‌లో మొదటి రౌండ్ బై పొందిన తర్వాత, ఆరో సీడ్ అయిన చిటాలే మరియు షా, సింగపూర్ వైల్డ్‌కార్డ్ ఎంట్రీలు పాంగ్ కోయెన్ మరియు జెంగ్ జియాన్‌లను 11-8, 11-4, 11-5 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఇంతలో, ఆకాష్ పాల్ మరియు అతని ఆస్ట్రేలియా భాగస్వామి మిన్యూంగ్ జీ మిక్స్‌డ్ డబుల్స్ ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో 0-3 తేడాతో ఓడిపోయారు. మహిళల డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో చిటాలే-యశస్విని ఘోర్పడే కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. నాల్గవ సీడ్ జోడీ మియు నాగసాకి-షిన్ యుబిన్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయారు. కాగా, మానికా బాత్రా మరియు శ్రీజ అకుల ముగ్గురూ తమ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో ఓడిపోయారు.

# దక్షిణాఫ్రికా దెబ్బకు ఆత్మరక్షణలో భారత్
## తుది జట్టులో భారీ మార్పులు



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్8 దశలో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన భారీ ఓటమి టీమిండియాను ఆత్మరక్షణలో పడేసింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో ఓడిపోవడం వల్ల భారత్ సెమీఫైనల్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో జట్టు ప్రదర్శనపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగంలో టాపార్డర్ వైఫల్యం, లెఫ్టార్మ్ బ్యాటర్లు ఆఫ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో తడబడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యల పరిష్కారానికి తుది జట్టులో భారీ మార్పులు చేయాలని బిసిసిఐ ఆలోచన చేస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న కొన్ని ఎంపికలపై ఇప్పటికే విమర్శలు వస్తున్న తరుణంలో, జింబాబ్వేపై గెలవడమే కాకుండా సెమీస్ రేసులో నిలవాలంటే టీమిండియా వ్యూహాత్మకంగా అడుగులు వేయాల్సి ఉంది. ప్రస్తుత టోర్నీలో యువ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. తిలక్ వర్మ స్థానంలో అనుభవజ్ఞుడైన సంజూ శాంసన్‌ను తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ సంజూను జట్టులోకి తీసుకుంటే, అతడిని నేరుగా నంబర్ 3 స్థానంలో ఆడించాలని, అది కుదరని పక్షంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకుని మూడో స్థానంలో రావాలనే దిశగా చర్చలు జరుగుతున్నాయి. రైట్ హ్యాండ్ బ్యాటర్ అయిన సంజూ రాకతో జట్టులో వైవిధ్యం పెరుగుతుందని అంచనా వేస్తోంది. అలాగే భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను జింబాబ్వేతో చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆడనుంది. చెన్నై పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం ప్రత్యర్థి ఆఫ్ స్పిన్నర్లకు వరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగల సంజూ శాంసన్ జట్టులోకి రావడం భారత్‌కు ఎంతో మేలు చేసే అవకాశం ఉన్నాయి. పైగా చెన్నైలో శాంసన్‌కు ఉన్న రికార్డు కూడా అతనికి మద్దతుగా నిలుస్తోంది. ఇక బౌలింగ్ విభాగంలోనూ మార్పుల అవసరం బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ విభాగంలోనూ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తిరిగి జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అక్షర్ గతంలో క్లిష్ట సమయాల్లో అటు బంతితో, ఇటు బ్యాట్‌తో జట్టును ఆదుకున్నాడు.



# డాలర్ వర్సెస్ రూపాయి 90.96

**ముంబయి, ఫిబ్రవరి 25:** డాలరుతోరూపాయి మారకం విలువలు మరికొంత క్షీణించాయి. బుధవారం ఇంటర్‌బ్యాంకింగ్ ఫోరెక్స్ ట్రేడింగ్ కౌంటర్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు 90.96గా చెలామణి అయింది. విదేశీ ఫండ్స్ ఎక్కువ విత్‌డ్రా కావడం, ముడిచమురుధరల పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయడం వల్లనే రూపాయి మరింత క్షీణించి డాలర్ డిమాండ్‌పెరిగిందని ఫోరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. అయితే దేశీయ ఈక్విటీ మార్కెట్లు కొంతమేర సానుకూలంగా మారడంతోరూపాయి క్షీణతను స్వల్పస్థాయిలోనే కట్టడిచేసారు. తొలుత రూపాయి 90.94 వద్దట్రేడింగ్‌ప్రారంభించింది. చివరకు ట్రేడింగ్‌ముగిసే సమయానికి 90.96గా స్థిరపడింది. ముందురోజుకంటే ఒక పైసా క్షీణించింది. మంగళవారం రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించి డాలరుకు 90.95గా కొనసాగాయి. ఇక అమెరికా ఇరాన్‌లమధ్య నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలుకూడా కొంత కరెన్సీ చెలామణిలో ప్రభావితం అవుతాయి. అలాగే ప్రస్తుత ట్రేడ్ సుంకాల అనిశ్చితి కూడా కొంత తోడయింది. డాలర్‌సూచీలో ఆరుకరెన్సీలపరంగా పటిష్టపడింది. 97.79గా కొనసాగింది. రూపాయి క్షీణత కట్టడికి ఆర్బీఐ జోక్యంతో కొంతమేర నిలిచింది. ఆర్బీఐ డాలర్లకొనుగోళ్ల కౌంటర్‌ను ప్రారంభించడంతో రూపాయి 90.70 వరకూ వెళుతుందని కరెన్సీ నిపుణులు చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్లు తక్కువ మొత్తం అంటే 102.53 కోట్లు మాత్రమే పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారు.

## వాణిజ్యం

# అనిల్ అంబానీ ఇల్లు ఇడి జప్తు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అడాగ్ పారిశ్రామికవేత్త అనిల్ అంబాని ముంబయి నివాసం అబోడ్‌ను జప్తుచేసినట్లు ప్రకటించారు. ఈ ఇంటి విలువలు రూ.3716 కోట్లుగా ఉంటాయని ఈడీ అంచనావేసింది. రూ.15వేల కోట్ల విలువైన ఆస్తులు ఇప్పటివరకూ అనిల్ అంబాని గ్రూప్ కంపెనీలనుంచి అటాచ్‌చేసినట్లు ఈడీ తేల్చింది. సుప్రీంకోర్టు ఈనెలలోనే ఈడీని దర్యాప్తుచేయాలని ఆదేశించింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్, మాతృసంస్థలు రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబాని కంపెనీలపై సమగ్ర దర్యాప్తుచేయాలని ఆదేశించింది. అంబాని కౌన్సెల్‌ముకుల్ రోహత్గి ఇచ్చిన హామీని పరిగణనలోనికి తీసుకుని ఈ దర్యాప్తునకు ఆదేశించింది. అనిల్ అంబాని దేశం వీడి వెళ్లరని, తన క్లయింట్ దర్యాప్తును ప్రభావితంచేసే విధంగా ఎలాంటి ఒత్తిళ్లు తీసుకురారని రోహత్గి సుప్రీం బెంచ్‌కు హామీ ఇచ్చినసంగతి తెలిసిందే. అలాగే దర్యాప్తులో భాగంగా బ్యాంకు అధికారుల ప్రమేయం ఎంతమేర ఉందనే అంశంపైనా దర్యాప్తుచేయాలని సిబిఐని అదేశించింది. ఈ కేంద్ర ఏజెన్సీల దర్యాప్తులు ఇప్పటివరకూ మందగమనంతోనే నడిచాయని పూర్తిస్థాయి సమగ్ర విచారణ వేగవంతంచేయాలని ఆదేశించింది. సిబిఐ, ఈడీలు ఎప్పటికప్పుడు తమ దర్యాప్తు ప్రగతిని కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు విచారణ ప్రారంభించింది. ఆర్‌కామ్, అనిల్ అంబానిలపై ఈ దర్యాప్తుజరిగింది. మోసం, కుట్ర, అవినీతి అంశాలపై విచారణజరుగుతోంది. మొత్తం రూ.40వేలకోట్ల రూపాయలమేరకు భారతీయ, విదేశీ బ్యాంకులనుంచి 2010నుంచి 2012మధ్యకాలంలో రుణాలు తీసుకున్నారని వీటిలో ఐదు ఖాతాలు ఇప్పటికే మోసపూరితమైనవని ఆ బ్యాంకులు వెల్లడించినట్లు నివేదికల్లో ఉన్నాయి. మొదట ఎస్‌బిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఫిర్యాదుచేసింది. ఇదేతరహా ఫిర్యాదులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా చేసాయి.





# అస్థిరత ఉన్నప్పటికీ లాభాల్లోనే మార్కెట్లు

**ముంబయి, ఫిబ్రవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో మూడోరోజు స్వల్ప లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ఆరంభంలో మంచి లాభాలు కనిపించినప్పటికీ ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు రోజంతా ఒడిదొడుకులకు లోనయ్యాయి. చివరికి ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 50.15 పాయింట్ల స్వల్ప లాభంతో 82,276.07 వద్ద, నిఫ్టీ 57.85 పాయింట్ల లాభంతో 25,482.50 వద్ద స్థిరపడ్డాయి. మార్కెట్లలోని అస్థిరతకు అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడమే ప్రధాన కారణమని అంచనా. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర భారం మోపింది. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ లాంటి ఐటీ షేర్లతోపాటు టాటా స్టీల్ లాంటి మెటల్ కంపెనీల షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్‌లు నష్టాల్లోకి జారుకోకుండా నిలిచాయి. సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ అత్యధికంగా 2.23 శాతం నష్టపోయింది. ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్‌లు కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్ 2.8 శాతం లాభంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. టాటా స్టీల్, టీసీఎస్, ఇండిగో, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు కూడా లాభాలను నమోదుచేశాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్‌లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.58 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.96 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ మెటల్ ఇండెక్స్ అత్యధికంగా రాణించగా నిఫ్టీ ఐటీ, ఫార్మా సూచీలు కూడా లాభాల్లో ముగిశాయి. అయితే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఈ సెషన్‌లో అత్యధికంగా నష్టపోయింది. బీఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.67శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.48 శాతంచొప్పున పెరిగాయి. ఎంసిఎక్స్‌లో పసిడిఫ్యూచర్స్ రూ.1,61,110గా కొనసాగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 90.88గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లపరంగా చూస్తే బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్‌సెటిల్‌మెంట్లకు 23 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 71 డాలర్లుగా కొనసాగింది. బీఎస్ఇలోమొత్తం 4370 స్టాక్స్ ట్రేడ్ అయితే 2012 స్టాక్స్ లాభాల్లో ముగిసాయి. 2191 క్షీణించగా 167 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. 52 వారాల గరిష్టంలో 114 కంపెనీలషేర్లు ఉంటే 52 వారాల కనిష్టంలో 323 కంపెనీలు నమోదయ్యాయి. బీఎస్ఇలోమొత్తం లిస్ట్ అయిన కంపెనీల టర్నోవర్ రూ.4,67,38,126.81 కోట్లుగా నమోదయింది.

# 30 గ్లోబల్ మార్కెట్లకు భారతీయ ఇన్వెస్టర్లు!
## ఎన్ఎస్ఇ-ఐఎక్స్ కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజి పరిధిలోని ఎన్ఎస్ఇ అంతర్జాతీయ ఎక్స్ఛేంజి (ఎన్ఎస్ఇ ఐఎక్స్)ద్వారా భారతీయ ఇన్వెస్టర్లకు అంతర్జాతీయ మార్కెట్లలో పెట్టుబడులుపెట్టేందుకు ప్రోత్సహిస్తోంది. సుమారు 30 గ్లోబల్‌మార్కెట్లలో భారతీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులుపెట్టుకునేందుకు అనుమతులు ఇస్తోంది. వాటి వివరాలను కూడా వచ్చే మూడునుంచి ఆరునెలలలోపు వెల్లడిస్తామని ఎ న్ఎస్ఇ ఐక్స్ ఎండి సిఇఒ వి బాలసుబ్రహ్మణియన్ తెలిపారు. ఎన్ఎస్ఇ ఐక్స్ గ్లోబల్‌యాక్సెస్ ప్లాట్‌ఫామ్‌ను ఇటీవలే ప్రారంభించారు. మరిన్ని గ్లోబల్‌మార్కెట్లను అనుసంధానంచేసేందుకు చర్చలు జరుగుతున్నాయని, ప్రత్యేకించి జి7 దేశాల మార్కెట్లు చేర్చాలని భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే యూరోప్, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్ మార్కెట్లలో కూడా భారత్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేవిధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా డిజిటల్‌మోడ్‌లోనే ఈ ప్రక్రియలు ఉంటాయి. ఎలాంటి డీమాట్ ఖాతాలు అవసరం లేదు. ఎక్స్ఛేంజి టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ సైకిల్‌ను అనుసరిస్తుందని సిఇఒ తెలిపారు. జీరో స్టాంప్ డ్యూటీ, జీరో ఎస్‌టిటి, జీరోసిజిటి వంటి రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు. డాలర్‌లోనే ట్రేడింగ్ జరుగుతుందని, దీనివల్ల చెలామణి, మార్పిడిలలో రిస్క్‌లు ఉండవని తెలిపారు. ఈ విండో 21 గంటలపాటు రెండు సెషన్లలో ఉంటుందని, ఆసియా, యూరోప్, యుఎస్ఎ మార్కెట్లలో కూడా సేవలుంటాయని తెలిపారు. ఈ లావాదేవీలన్నింటినీ అంతర్జాతీయ ఆర్థికసేవల కేంద్రాల అధారిటీ పర్యవేక్షిస్తుందని ఎన్ఎస్ఇ ఐఎక్స్ సిఇఒ వెల్లడించారు.



# జియో బ్లాక్‌రాక్ నుంచి కొత్త ఎన్ఎఫ్ఓ

**ముంబయి, ఫిబ్రవరి 25:** మూచువల్‌ఫండ్‌లలో జియోబ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒక భారీక్యాప్ ఫండ్ సిద్ధం అవుతోంది. ఈ జియోబ్లాక్‌రాక్ లార్జ్ క్యాప్ ఫండ్ ఎన్ఎఫ్ఓకు తాజాగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అనుమతించింది. ఈ పథకం పనితీరుకు కొలమానంగా బీఎస్ఈ 100 ఇండెక్స్ ఉంటుంది. ఈ ఫండ్ మేనేజర్లుగా తన్వి కచేరియా, సాహిల్ చౌదరీ వ్యవహరించనున్నారు. ఎన్ఎఫ్ఓ కోసం అప్లై చేసేందుకు కనీసం రూ. 500 లంప్ సమ్ పెట్టుబడి కావాల్సి ఉంటుంది. ఆపైన ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. ఇక సిప్ విషయంలో కూడా కనీసం రూ. 500 సిప్‌తో చేరొచ్చు. గరిష్ఠ పెట్టుబడి పరిమితి లేదు. సిప్ అయితే కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. 80 నుంచి 100 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో పెట్టుబడులు పెడుతుంది. 20 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీలు కాని ఈక్విటీ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. 20 శాతం వరకు డెట్, ఇతర మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్లలో ఇన్వెస్ట్ చేస్తుంది. 10 శాతం వరకు ఇన్విట్స్‌కు కేటాయిస్తుంది. తమ ఇన్వెస్టర్ల సంఖ్య 10 లక్షల మార్కును దాటిందనిగత జనవరిలోనే జియోబ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్మెంట్ ప్రకటించింది. ఇందులో 18 శాతం వరకు ఫస్ట్ టైమ్ ఇన్వెస్టర్లే కావడం గమనార్హం. ఈ ఏఎంసీ తొలి ఎన్ఎఫ్ఓను గతేడాది జులైలో తీసుకురాగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది.

# సోలార్ దిగుమతులపై అమెరికా 125.87 % సుంకాలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత్‌నుంచి దిగుమతి అయ్యే సౌర ఉత్పత్తులు ప్యానెల్స్‌పై అమెరికా 125.87శాంసుంకాలు విధించాలని నిర్ణయించింది. ఈ ఉత్పత్తులను సహేతుకంకానీ సబ్సిడీలపై అందిస్తోందని అమెరికా వాదిస్తోంది. క్రిస్టలైన్ సిలికాన్ ఫోటోవాల్టాయిక్ సెల్స్‌పైనా విభిన్న సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇండోనేసియా, లావోస్‌నుంచి తెచ్చి అసెంబ్లింగ్ చేసినవాటిపైనా ఈ సుంకాలు వర్తిస్తాయని వెల్లడించింది. అమెరికా వాణిజ్యశాఖ ఇందుకు సంబంధించి సోలార్ ఫోటోవోల్టాయిక్‌సెల్స్‌పై సుంకాలు వేస్తామని ఇండియా, ఇండోనేసియా, లావోస్ దేశాలనుంచి వచ్చేవాటిపై ఈసుంకాలు తప్పవని ప్రకటించింది. ప్రస్తుతం విధించిన 10శాతం సుంకాలుకు సంబంధం లేదని, ఈ సుంకాలు వేరుగా ఉంటాయని ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. సోలార్ ప్యానెళ్ల దిగుమతులు అమెరికాకు 2024లో 792.6 మిలియన్ డాలర్ల విలువైనవి ఉన్నాయి. అదే 2022లో 83.86 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించింది. కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ విచారణలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, జులై 6వ తేదీనుంచి ఈ సుంకాలు అమలుకువసానతయని ప్రకటించింది. ఈమూడుదేశాలనుంచి వచ్చే ఉత్పత్తులపై యాంటి డంపింగ్ డ్యూటి విధింపుపైనా అమెరికా వాణిజ్యశాఖ పరిశీలనచేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14